ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఉగాది ప్రత్యేక సంచిక

14-4-67 * 40 పైసలు





తప్పక చూడండి!
శృంగార - హాస్యరస
జానపద చిత్రం!
శ్రీదేవి ప్రొడక్షన్స్ వారి
భువనసుందరి కథ
స్క్రీన్‌ప్లే - మాటలు: బి.ఎస్.ఎన్ ఆచార్య కళ: వాలి
ఛాయ: సి నాగేశ్వరరావు కూర్పు: బి.గోపాలరావు
దర్శకత్వం: సి.పుల్లయ్య
సంగీతం: ఘంటసాల
నిర్మాత: తోట సుబ్బారావు
పూర్ణా రిలీజ్
NAVRANG
STUDIO


భరణీ పిక్చర్స్
గృహలక్ష్మి
హాస్యరసప్రధాన సాంఘిక చిత్రం
నిర్మాత-దర్శకుడు: రామకృష్ణ

పాఠకులకి మనవి


ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకులందరికీ ఉగాది శుభాకాంక్షలు!

ఈ సంచికలో రు. 3,500/-పొందిన మొదటి బహుమతి నవల ప్రారంభిస్తున్నాము. "మట్టి బొమ్మలు" రచయిత శ్రీ తాడిగిరి పోతరాజుగారు పంపిన తమ ఫోటో, జీవిత వివరాలు ఈ కింద వేస్తున్నాము.

—సం॥

"జననం—1937. గుంటూరు నా జన్మస్థలం. తాడికొండ యస్. వి. వి. హైస్కూలులో ఎస్. ఎస్. యల్. సి. వరకూ చదివాను. ఆ తరువాత ఏ. సి. కాలేజి, గుంటూరులో ఇంగ్లీషు లిటరేచర్‌లో డిగ్రీ పుచ్చుకొన్నాను. కళాశాల ప్రతినిధిగా ఆకాశవాణి 'క్విజ్' కార్యక్రమాలలో పాల్గొనేవాణ్ణి.

మొదటిసారిగా నన్ను తెలుగు పాఠకులకు పరిచయం చేసిన మాసపత్రిక 'భారతి'—గృహోన్ముఖులు నా ప్రథమ రచన. ఆ తరువాత 'భారతి'లో ప్రచురించబడిన నా కథలలో "పావురాలు" నన్ను



శ్రీ తాడిగిరి పోతరాజు

విమర్శకుల దృష్టికి తీసికెళ్ళింది. వారు 'ఎక్సిస్టెన్షియలిస్ట్' ముద్ర వేశారు. ఆంధ్రప్రభ దీపావళి కథానికల పోటీలో 1964 నా 'గాజు కిటికీ' రెండవ బహుమానం తెచ్చుకొంది. 1965 లో కూడ ఆంధ్రప్రభ నా 'చివరి అంచు'కు తిరిగి రెండవ బహుమతి ఇచ్చింది. అప్పుడు విమర్శకుల్ని 'యాంగ్రీ యంగ్‌మన్—మువ్‌మెంట్ ఆంధ్రదేశంలో ఎప్పుడు మొదలు పెడతారు' అని ఉత్తరాలు వ్రాశారు. అందులో పూజ్యులు శ్రీ బొమ్మకంటి శ్రీనివాసాచారిగారు ముఖ్యులు. మిత్రులు నన్ను 'పెసిమిస్ట్' అంటారు. ఆంధ్రపత్రికలో 'సెలవు' 'అమ్మ' ప్రచురించబడ్డాయి.

వాన, మయసభ, జిల్లేళ్ళ—లోయలు, ఐదు నిముషాలు, పాడెబట్ట, రాజు రాణి, శిక్ష, ముష్టి వాళ్ళు మొదలైన కథలు భారతి, ఆంధ్రప్రభ, జ్యోతి, విశాలాంధ్ర (ఆదివారం) విశ్వసందేశం మొదలైన తెలుగు పత్రికలలో ప్రచురించబడ్డాయి.

ఈ విద్యా సంవత్సరం 'రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్'—విద్యార్థిగా మార్చి 23 వ తారీఖు వరకు బెంగుళూరులో ఉన్నాను. అప్పుడు ఆంగ్ల సాహిత్యరీతులు నేర్చుకొన్నాను.

ప్రస్తుతం హుజూరాబాద్ బేసిక్ ట్రెయినింగ్ స్కూలులో ఆంగ్ల భాషా ఉపాధ్యాయునిగా ఉన్నాను. నేను వివాహితుడను—నాకు ఒకపాప.

ఇంతకన్న వేరే విశేషాలు వ్యక్తిగతంగాలేవు."

* * *

రెండవ, మూడవ బహుమతి వివరాలు వరుసగా 21—4—67, 28—4—67 తేదీల ఆంధ్ర సచిత్ర వారపత్రిక సంచికలలో ప్రచురిస్తాము.....

బాలట్‌లో పాల్గొని దానిని విజయవంతంచేసిన పాఠకులందరికీ మా కృతజ్ఞతలు, బాలట్‌లో గెలిచిన పేనివా వారందరికీ మా అభినందనలు.

ఇంతకిముందు కొందరు రచయితలు కలిపి రాసిన కథలు వేశాము. ఈవారం ముగ్గురు కార్టూనిస్టులు కలిసివేసిన బొమ్మలు ప్రచురిస్తున్నాము...

ఉత్తరాలు

క థ లు

మీరు 17—3—67 వ పత్రికలో ప్రచురించిన "మిగిలిందేమిటి" కథ చాల రసవత్తరముగ యున్నది. రచయిత అత్తిలి వెంకటరత్నం గార్కి మా సైనికులందరి తరఫున (తెలుగు సైనికులు) మా ధన్యవాదాలు తెల్పండి.

కె. రంగయ్య బి. టి. ఏ. ఎమ్.సి.
సి. డి 56 ఎ. పి. ఓ.
54 ఎం. ఎస్. యు.

* * *

24—3—67 సంచికలో చింతలాంపల్లి పాఠకుడు "వల" కథానికను గురించి తమ అభిప్రాయాన్ని వ్రాస్తూ "అతనికి కూతురిని చూపించి వలలో వేసుకుందామనుకొన్నావు"— "అబ్బాయిని వలలో వేసుకుని దమ్మిడి కట్నం లేకుండా పెళ్ళి చేసేద్దాం అనుకున్నాను" లాంటి వాక్యాలు అసభ్యంగా వున్నాయి. అసలు పెళ్ళి చేసుకొనేది (వలలో వేసుకొనేది) తల్లియా? లేక కూతురా? అని ప్రశ్నించారు. పాఠకుని సందేహము "రామాయణమంతా విని..........అన్నట్లుగా"వుంది.

పై వాక్యాలలో అటువంటి అర్థానికి, అసభ్యతకు యెంతమాత్రము తావులేదు సరికదా కథలోని జానకమ్మ రఘుగార్ల సంభాషణ మొదటి నుంచీ చివరి వరకు చాల సహజముగ హాస్యమిళితమై ఉన్నది.

ఇక్కడ కూతురిని చూపించి వలలో వేసుకోవటమంటే గోపాల రావును నిర్మల ఆకర్షణకు లొంగిపోయేటట్లు చేసి తద్వారా దమ్మిడి ఖర్చు లేకుండా పెళ్ళి చేసేద్దామనుకోవటం. అంతేకాని కాబోయే అల్లుడికి కూతురుని చూపించి తనే పెళ్ళిచేసుకొందామని తల్లి భావించినదని అనుకొనివుంటే అది పాఠకుని పొరపాటు అవుతుంది.

కె. సత్యనారాయణ రాజు (భీమవరం)

* * *

జి. విజయలక్ష్మిగారు వ్రాసిన "ఒట్టు నేను తాగను" కథ నాకు చాలా బాగానచ్చింది. "తాగితే మంచి రోడ్డుమీద నోటికి వచ్చినట్లు ప్రేలుతూ, తూలుతూ నడవడం లేదని తెలుసుకోవాలి మన్నా—' నిజమే మరి. తాగినంత మాత్రాన రోడ్డుమీద అల్లరిగా తూలుతూ ఎందుకు నడవాలి? కొందరు తాగినాక, నిషా దాకున్నా అలా తూలుతూ, ప్రేలుతూ నడుస్తుంటారు.

ఎ. వి. రంగయ్య. (గుంతకల్లు)

సీరియల్

31—3—67 ముఖచిత్రం చాలా బాగుంది.

సీరియల్ "జాహ్నవి హైమవతులు" చాలా బాగుంది, మనోరమ పాత్ర చాల బాగుంది. సీరియల్‌ని సుఖాంతము చేసినందుకు నా కృతజ్ఞతలు మరియు అభినందనలు రచయిత్రికి అందజేయ వలయును. కథలలో "ఒట్టు నేను తాగను" అద్భుతంగా ఉంది. విజయగారి పాత్ర చాలా చక్కగవుంది. రచయిత్రి జి. విజయలక్ష్మి గారికి నా అభినందనలు. రచయిత్రి అడ్రస్సు తెలుపగలరని ప్రార్థన.

పద్మనాభం గారి 'ఎందుకు' నాకు చాల నచ్చింది. నళినీ మోహన్ గారి "మెదడుకి మేత"నిజంగా అందరిమెదళ్ళకీ మేత పెడుతోంది. వారలందరికీ నా అభినందనలు.

ఎ. నాగేశ్వరరావు. (విజయనగర్ కాలనీ)

* * *

మీ పత్రికలో ఇన్నాళ్ళుగ ప్రచురితమై ఈవారం (31—3—67) ముగిసిన సీరియల్ "జాహ్నవి హైమవతులు" చదివినాక ఈ ఉత్తరం వ్రాయకుండా ఉండలేక పోతున్నాను.

నవల చిన్నదిగనూ, చక్కగాను వున్నది. ఈ నవల ముగింపు మొత్తం నవలకే మకుటాయమానమై వన్నెతెచ్చింది. నవల ఆఖరి భాగములో రచయిత్రి రచనా చాతుర్యం బాగా విదితమవుతుంది. పదేపదే చదవాలనిపించే టటువంటి నవల ఇది. అందులో 31—3—67 సంచికలోని 26వ పేజీ మూడవ కాలంలోని పేరా "అయ్యో మకరందాల మూరిమూ......చెయ్యగలదా?" అన్న మాటలు ఎంతో విలువైనవి. రచయిత్రి శ్రీమతి సి. ఆనందారామంగారికి నా హృత్పూర్వక అభినందనలు తెలుపు కొంటాను. ఆమె కలంనుండి ఇంకా మంచి రచనలు రావాలని కోరుతూ—

ఎ. శకుంతలా మిత్రా (కలకత్తా)

* * *

సి. ఆనందారామంగారి సీరియల్ జాహ్నవి హైమవతులు అద్భుతంగా ముగిసినందుకు రచయిత్రికీ, ప్రచురించిన మీకు మా ధన్యవాదములు. ముఖ్యంగా నీరజ పాత్రను రచయిత్రి చాలా ఉదాత్తంగా, ఉత్తమంగా నడిపించి పాఠకుల మనస్సులలో చలా కాలం నిల్చిపోయేవిధంగ చిత్రించారు.

తరచు చక్కటి ఉదాత్తమైన, ఉత్తమమైన సీరియల్సు మాకందిస్తారని ఆశిస్తాము.

కుమారి నిర్మలా కవిలిగ
శ్రీమతి శ్యామలా కవిలిగ (కాకినాడ)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 14—4—'67

ప్లవంగనామసం॥ చైత్రమాసం శుద్ధ చవితి॥

సంపుటము : 59 సంచిక : 31

స్థాపితము :
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

చందా వివరాలు : 10-2-1967 మొదలు
భారతదేశం

పోస్టుద్వారా

సంవత్సర చందా	22.40
6 మాసముల చందా	11.20
3 మాసముల చందా	5.60
విడిప్రతి	0.40

ఇతరదేశాలకు
ఓడమీద (Sea Mail)

సంవత్సర చందా	42.00
అర్ధసంవత్సర చందా	21.00

విషయానుక్రమణిక

ముఖచిత్ర రచన శ్రీ కె. శేషగిరిరావు



దేశ రాజకీయాల మీద, ఆర్థిక పరిస్థితి మీద దెబ్బ తీస్తున్న

మదామ్ గాంధి అధికార దాహం!

మదామ్ గాంధి అభిప్రాయం ప్రకారం, మదామ్ గాంధి ప్రభుత్వానికి నిలకడ కుదిరింది. క్రమక్రమంగా క్షీణించి పోతున్న పరువు మర్యాదలకు మెరుగు పెట్టడం జరిగింది. రాజకీయాల్లో కేంద్రీకృత సమస్యలన్నీ అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికేనని మదామ్ గాంధి నమ్మకం. ప్రజలు తన ఆజ్ఞను శిరసా వహిస్తూ జవదాటకుండా వుండడమే అతి ముఖ్యమైన విషయమని ఆమె విశ్వాసం. ఆమె దానిని సాధించుకున్నారు. విభజితమైన ప్రతిపక్షాన్ని విడదీసినట్లైతే లోక్‌సభలో ఇంతకంటె ఎక్కువ పరువు లేదు. 'స్పీకర్' ఎన్నిక ఉద్వేగ మదామ్ గాంధి దురహంకారం అనుభవించింది. అల్పస్వభావము, గర్వము ఆమెలో ద్విగుణీకృతమైనాయి.

ఇక డిప్యూటీ స్పీకర్ ఎన్నిక చెప్పుకోదగిన ఎన్నిక. స్పీకర్ ఎన్నిక వలెనే డిప్యూటీ స్పీకర్ ఎన్నిక గురించి కూడా మదామ్ గాంధి ప్రతిపక్షంతో ముచ్చటించారు. ఏకగ్రీవమైన ఆమోదాన్ని పొందాలనేది శ్రీమతిగా ప్రయత్నం. మంచిదే. అందరూ ఒక తాటి మీద నిలబడ్డారు. బాగానే వుంది. ఇక్కడ కొంత లోగుట్టుంది. అది పెరుమాళ్ళకీ ప్రధానమంత్రి గారికీ మాత్రమే తెలుసు! మదామ్ గాంధి నాటకం మంత్రివర్గంలోనే కాదు, ప్రజలందరిలోను గౌరవ ముప్పిరి, అన్నది ప్రచారం కావాలని ఇక్కడ ముఖ్యోద్దేశం అయివుంది. ఏకగ్రీవమైన ఆమోదం అంటే, తాను నిర్దేశించిన వ్యక్తిని అందరూ బలపరచడమని మదామ్ గాంధి నిర్వచనం. చీలికలు పేలికలుగా వున్న ప్రతిపక్షం ఒక మాట మీద నిలబడడం అసంభవం. అది కనిపెట్టిన మదామ్ గాంధి, ప్రతిపక్షంలో గనక సంఘీభావం కుదిరి, ఒక వ్యక్తిని నిలబెట్టినట్లయితే తాము దానిని బలపరుస్తామని అన్నారు. కొంత గడువిచ్చి, అలాగే తమకు తెలియపరచాలన్నారు. ప్రతిపక్షం తొందరగా ఒక్క నిర్ణయానికి రాలేకపోవడానికి కారణం, నాయకత్వ సమస్యలున్నా శ్రీయుత కుంటే గారిని అంగీకరించకపోవడమే. మదామ్ గాంధికి ఉన్న ప్రతిపక్షం మీది అభిప్రాయానికి వ్యతిరేకంగా వారిలో సంఘీభావం కుదరనూ కుదిరింది. ఒక నిర్ణయానికి రానూ వచ్చారు. అలా వచ్చినట్లు మదామ్ గాంధికి తెలియనూ పరిచారు. అప్పటికీ, సమయం మించిపోయింది. గడువు దాటి పోయిందిట! అంతే, శ్రీయుత 'ఆర్. కె. ఖాదిల్కర్ డిప్యూటీ స్పీకర్‌గా ఉంటారు' అని మదామ్ గాంధి శాసించారు; మదామ్ గాంధి దయాదాక్షిణ్యాల మీద, వారి ఖరమైనంది ఛ జంత్రీల స్వామిభక్తివల్ల ఆయన డిప్యూటీ స్పీకర్ అయిపోయారు! ఇదంతా రంగస్థలం మీద నాటకం. తెర వెనుక మరికొంత విశృంఖలమైన చరిత్ర ఉంది. శ్రీ ఫ్రాంక్ ఆంథోని వూహించినట్లు ఈ చరిత్ర కారణంగా లోక్‌సభలో ప్రజాస్వామ్య విధానం మీద ప్రతిఘాతం ఏర్పడుతుంటన్న విషయం నిజం. ప్రతిపక్షం, మదామ్ గాంధిని 'మీ మాట మీద ఎందుకు నిలబడలేకపోతున్నారు? మా తీర్మానాన్ని ఎందుకు ఆమోదించలేకపోతున్నారు?' అని నిగ్గదీసినప్పుడు మదామ్ గాంధి వ్యాఖ్యానం ఎంతో అసంబద్ధంగా ఉంది. అందుకు ప్రతిపక్షం వాళ్ళు సభాస్థానాన్ని విడిచి పెట్టి బయటికి నడిచి పోయారు. మిగిలింది కాంగ్రెసు పక్షం ఒక్కటే! ఒకరు ప్రతిపాదించారు. మరొకరు ఉపపాదించారు. డిప్యూటీ స్పీకర్ ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఖాళీగా వున్న కొంచెం వైపు చూసి కాంగ్రెసు వారు పళ్ళికిలించారు. విజయ గర్వంతో మీసాలు మెలివేసుకున్నారు. మదామ్ గాంధి నిర్వాకాన్ని, చాకచక్యాన్ని అభినందించారు. డిప్యూటీ స్పీకర్ ఎన్నికను దృష్టిలో ఉంచుకున్నప్పుడు, ఇది పిదప కాలానికి మొదలా? లేకపోతే, మొదటి దశకు అంతిమమా? అనిపిస్తుంది. లోక్‌సభలో దినదినానికి కాంగ్రెస్ పోకడలు కనిపిస్తున్నాయి. హేయమైన దృశ్యాలు ప్రబలుతున్నాయి. అందుకు బాధ్యురాలు మదామ్ గాంధి; స్పీకర్ ఎన్నిక సమయంలో గాని, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక సందర్భంలో గాని రెండుసార్లూ ప్రతిపక్షం వారి దగ్గరకు వెళ్ళింది మదామ్ గాంధియే. ఆమె పెట్టిన గడువు తీరిపోయాక ప్రతిపక్షం వారు నిర్ణయానికి వచ్చారనే మదామ్ గాంధి సంజాయిషీ తర్కానికి నిలిచేదే కావచ్చు. కాని, రాజకీయాలు పంథా పంథీవాల మధ్య క్రీడారంగం! ఏమయితే నేం? మదామ్ గాంధి ఒక పద్ధతిని ప్రవేశపెట్టారు. అది ఇంతలింతలుగా వర్ధిల్లుతుంది. ఎప్పుడో ఉప్పెనలా వచ్చి మీదపడుతుంది. అప్పుడు మదామ్ గాంధిని రక్షించేందుకు ఎవరూ వుండరు! వారి అనుయాయుడు, ఆశ్రితుడు అయిన శ్రీ విద్యచరణ్ శుక్లా, వంశానికి చెందిన వారసుడు. ఈ వారం ఆయన చేత ప్రతిపక్షంవారు గడ్డి కరపించారు!



హోం, వాణిజ్య పన్నుల శాఖామాత్యులుగా నియమితులైన శ్రీ ఎం. పి. సుబ్బారెడ్డి

శ్రీ ఎ. కె. గోపాలన్‌తో పోటీ వేసుకున్నారు శ్రీయుత విద్యచరణ్ గారు. ఈ వారసుడు ఒక నివేదికను సమర్పించారు. దాని కాపీలను స్పీకర్ గారికి, ఎ. కె. గోపాలన్ గారికి పంపవలసి వుంది. ప్రకటన చివరిలో అలా చేయలేక పోయినందుకు వారి విచారాన్ని వ్యక్తం చేశారనుకోండి! ప్రకటన అంతా చదివారు గాని, చివరలో తమ విచారం వ్యక్తం చేసిన రెండువాక్యాలు మాత్రం ఆయన చదవలేదు. అభిజాత్యం

అడ్డొచ్చింది. చదవడానికి తిరస్కరించి కూచున్నారు. ప్రధానమంత్రిగారు వారిని పైకి తీసుకువచ్చిన విధం కూడా అందులో వుండే వుండాలి!

విదేశీ మంత్రిగారు ఇప్పుడు ప్రస్తుతింప దగిన ప్రముఖులు. ఎంతో విపరీతమైన అపజయాన్ని పొందినందుకుగాను ఆయనకు భారతదేశ చరిత్రలో ఒక పాఠాంతరం విగుల్తుంది. శ్రీవారు వాషింగ్టన్‌కు రాయబారిగా వున్నప్పటి నుంచి వారి కార్యక్రమం ఒకేవిధంగా వుంది. లండన్‌లో భారత హైకమీషనర్‌గా ఉన్నారు. తరువాత విద్యామంత్రి పదవి నలంకరించారు. ఆ తరువాత విదేశీ మంత్రిగా రయ్యారు. ఆయన పదవీ కాలాల్లో చేసిన ఘనకార్యాలు, అన్నీ ఇన్నీ కాదు. లెక్కలేనన్ని ఉన్నాయి.

కుమారి రీటా ఫరియా ప్రపంచ సుందరిగా ఎన్నుకోబడిన తర్వాత మన విదేశీ వ్యవహారాలు పట్టుతప్పాయి. పరువూ పోగొట్టుకున్నాయి. అదంతా ఒక పెద్ద తతంగం. చాగ్లా గారినిగాని, ఆయన హోదను గాని, ఆ హోదాను ప్రసాదించిన భారతదేశాన్ని గాని రీటా ఫరియా సౌంద ర్యానికి అసలు కనిపించనేలేదు. పెడచెవిని పెట్టి వియత్నాంకు వెళ్లింది. ఇది ఒక కథ. ఇటీవలి కథ రెండవది. స్టాలిన్ కుమార్తె స్వెత్లానా ఉంది. ఆమె వ్యవహారం గురించి సభలో కావలసినంత గొడవ లేచింది. శ్రీ చాగ్లాగారి నోటి నుంచి ఒక్క సమాధానం వెలువడితే ఒట్టు. తలను మాత్రం వూపుతూ కూర్చున్నారు. ఆ సంజ్ఞలు ఏమని అర్థం చెబుతాయో భాష్యకారులే నిర్ణయించాలి! కాని ఒక విషయం మాత్రం రూఢిపరచారు. 'ఛోటా రాజా' దినేష్‌సింగ్ 'అంకుల్' ఒకరున్నారు. ఆయనకు ఒక హిందువ భార్య ఉంది. కానయితే విడిపోయారు. ఇమె ఇప్పుడు ఉత్తరప్రదేశ్‌లోని కలకాంకర్‌లో ఉంటోంది. ఆయన స్వెత్లానాను పెళ్లి చేసుకోలేదని గట్టిగా నొక్కి చెప్పారు శ్రీ చాగ్లా. ఇరవైనాలుగ్గంటల్లో ఆయన మాటలు, ఎంత వొత్తిపెట్టిగా గాలిలో ఎగిరిపోయాయి! 'అంకుల్' గారు స్వెట్లానాను పెళ్లి చేసుకోడానికి మార్గాన్ని సుగమం చేసుకుంటున్నారని మాస్కో నుంచి వచ్చిన వార్తలవల్ల స్పష్టమయింది.

ఉన్నత స్థితిలో ఉన్నట్టయితే లోపాల్ని కప్పిపుచ్చుకోవడం చాలా తేలిక! అందుకు మనవారు ఎగ్రబాకుతున్నారు. రష్యాలో అంకాదు. సోవియట్ ప్రభుత్వం, స్వెత్లానా వ్యవహారాల్ని పరిశీలించడానికి, వారి తరఫున భారతదేశంలో వున్న రాయబారికి కబురంపించారు. వారు ఇక్కడ నుంచి చక్కని సౌహార్దమైన వార్తను మోసుకు వెళ్లారు! ఒక అభిప్రాయం వుంది, అది ఎంతవరకు నిజమో అభిజ్ఞులకు తెలిసే వుంటుంది. 'చైనా' గురించి మాత్రమే రష్యా భారతదేశంతో, స్నేహాన్ని పెంపొందించుకుంటూ ఉన్నదట!!

*   *   *

మదామ్ గాంధీ షేళము- మొరార్జీదేశాయ్ పథకము

డిప్యూటీ ప్రధానమంత్రి పదవి ఒకటి సృష్టించారు. దాని మీద ముసుగు నెమ్మది నెమ్మదిగా తొలగిపోతూ వుంది. విచ్ఛిన్నమైన భారతదేశ ఆర్థిక పరిస్థితికీ యథాస్థితి స్థానానికి మధ్య శ్రీమొరార్జీదేశాయ్ తూగుతున్నారు! ఇదొక విషమ పరీక్ష. కర్తవ్యాన్ని నిర్వహించగల స్థోమత ఆయనకు ఉన్నా, తక్కిన వాళ్లకు నిగ్రహం కూడా అవసరం!

భారత ఆర్థిక పరిస్థితి ఒకదారిలో పడాలంటే అది మదామ్ గాంధి సేళం పట్టుదల మీద ఆధారపడి ఉంటుంది. కొందరు ఆర్థికవేత్తలతో సంప్రతించి, తన కార్యాలయం సహాయంతో ఒక సమగ్రమైన పథకాన్ని తయారు చేసి, దానిని శ్రీ మొరార్జీదేశాయ్ కేంద్ర ప్రభుత్వానికి సమర్పించగలరు అది మంచి కార్యాచరణ పథకమై వుంటుందనడంతో అనుమానం ఏమీ లేదు అంతే ఆ పథకాన్ని ప్రధానమంత్రి గాని, వారి సహచరులుగాని ఆమోదిస్తారా అనేదే ప్రశ్న. తన పథకమే గనక తిరస్కరించబడి నట్టయితే ఏమవుతుంది? శ్రీ మొరార్జీదేశాయ్ ఏం చేస్తారు? ఇవి మనకు వూహాతీతాలు!

కేంద్రానికి, రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య, వుండే సహకార సంపత్తి మరో పరిశీలనా విషయం. రాష్ట్ర ప్రభుత్వము తమతమ ఉద్యోగస్థులకు కరువుభత్యం పెంచడానికి కేంద్రం బాధ్యత స్వీకరించదు, అని మన ఆర్థికమంత్రి ప్రకటన ద్వారా వెల్లడవుతూ వుంది. కాని, కేంద్రప్రభుత్వందే బాధ్యత అంటూ కేరళ ముఖ్యమంత్రిగారు అంటున్నారు! అలావే రాష్ట్రాల 'ఓవర్

(54 వ పేజీ చూడండి)

లోకం పోకడ

—ఈశాన్య బొంబాయి గుణా, భావన గర్భవంటిదికాదు. ఇది రాజకీయ సమస్యలని తేల్చే పేరు ప్రతిష్ఠలుకల నియోజకవర్గం.

బ్లిట్జ్, (1—4—6/

*   *   *

—ఈశాన్యబొంబాయి లోక్‌సభ ఎన్నికలలో వోటర్లు తమని 'రాజకీయంగా' నిరాకరించలేదు కాబట్టి తిరిగి నుంచుటున్నానని శ్రీ కృష్ణమీనన్ అన్నారు.

—వార్త.

*   *   *


'దేశాయి కోరలు చూపిస్తున్నాడు—'

'పేట్రియాట్' లో పతాక శీర్షిక.

*   *   *

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ మంగళవారం, మార్చి 28 నాడు ఢాకాలో మాట్లాడుతూ తమ దేశంలో ప్రజాస్వామ్యం తిరిగి నెలకొల్పటానికి 'ఇస్లామ్ సిద్ధాంతాలు' అడ్డు వస్తున్నాయన్నారు.

—యు. ఎన్. ఐ. వార్త.



బాండ్ శ్రద్ధగా విన్నాడు. గోల్డ్‌ఫింగర్ మొహంలో తానతనికి పరిచయమైనప్పటినుంచి కన్పించని భావం మొదటిసారిగా చూశాడు......


'నేనుమొదట్నుంచీ ప్రేమలోపడిన వాడిని మిస్టర్ బాండ్. నేను ప్రేమిస్తున్నది బంగారాన్ని.

'దాన్నిపోగు చేయటానికే నా జీవితాన్ని అంకితం చేశాను. అంతలాభాన్ని తెచ్చేయితర పదార్థం యింకేదైనా ఈ ప్రపంచంలో ఉందా?'

'మీరుచెప్పింది నిజమే. ఇంతకీ ఎంత పోగుచేశారేమిటి? దాంతో మీరేంచేస్తారు?'

'సుమారు 2 కోట్లవవున్నై. దాంతో ఎన్నోవ్యాపారాలు చేస్తాను. పెట్టుబడిపెడ్తాను. దొంగరవాణా చేయిస్తాను, దోపిడీకూడా చేస్తాను.'

'దీంతో నాకేమిసంబంధం?'



గోల్డ్‌ఫింగర్‌దగ్గర్నుంచి ఏదో ప్రతిపాదన వస్తున్నదని బాండ్ పసికట్టాడు. ఆదుర్దా ఎక్కువైంది అతనికి.....

'మీవ్యాపారాలలో సరికొత్తది ఏమిటి? దాంతో నాకేమిటి సంబంధం?'

'ఈసరి కొత్తదే చివరిదికూడా. అంతేకాకుండా చాలా బ్రహ్మాండమైనది కూడా మిస్టర్ బాండ్. వో బ్రహ్మాండమైన బహుమతి. రంగస్థలం తయారైంది. నటీనటుల ఎన్నికపూర్తి అయింది. నిర్మాత యిక్కడే ఉన్నాడు.'

'మిస్టర్‌బాండ్! అదొకపెద్ద దోపిడీ. కార్యక్రమం అంతా విజయవంతంగా పూర్తికాగానే నీకు 10లక్షల పౌనులు విలువగల బంగారం ముడుతుంది.'

'అలాఅనండి బావుంది!'



బాండ్‌కి యిదేమీ అర్థంకాలేదు. గోల్డ్‌ఫింగర్ పిచ్చివాడుకాదు. అయినా దోపిడీలో బాండ్ చేసే సహాయానికి 10 లక్షలవిలువగల బంగారాన్ని యిస్తానంటున్నాడు.....

'సరే,చెప్పండి, మనం ఏంచేద్దాం? ఇంద్రధనుస్సు చివరుండే నిధిని దోచేద్దామా?!'

'అవును. సరిగ్గాచెప్పావు. ప్రపంచంలో గనుల్లోంచి తీయబడినబంగారంలో సగంఉండే పదిహేను బిలియన్ డాలర్లబంగారాన్ని మనం దోపిడీ చేయబోతున్నాము.'

'మిస్టర్‌బాండ్ మనం ఫోర్ట్‌నాక్స్‌ని దోచెయ్య

'మీరుచెయ్యబొయ్యేదేమిటి.....!'




గోల్డ్‌ఫింగర్ ప్రతిపాదన బాండ్‌ని ఎంతగా కదిలించివేసిందంటే ఓ క్షణకాలం అతనలాగే కళ్లప్పగించి చూస్తూ ఉండిపోయాడు.....

'ఫోర్ట్‌నాక్స్‌ని దోచేయడమా? చాలా పెద్దపని కాదూ? నీకయినాసరే!'

"మిస్టర్‌బాండ్! దాన్నిచక్కబెట్టడానికి పకడ్బందీగా పనిచేయాలి. మిస్‌మాస్టర్‌టన్‌ని సెక్రటరీగా పెట్టుకుని పథకాన్ని పరీక్షించాలి నువ్వు.'

'నీసేవని బాడుగకి తీసుకుంటున్నామనుకో. దాన్ని పూర్తిగా ఉపయోగించుకుంటాము. సరేనా, బేరం కుదిరినట్లేనా?'

'నేనెప్పుడూ లక్షాధికారిని కావాలనుకునేవాడ్ని'



గోల్డ్‌ఫింగర్ ప్రతిపాదన బాండ్‌ని కదిల్చివేసింది. కానీ మనిషి బాగా సీరియస్‌గానే కన్పించాడు.....'

'ఫోర్ట్‌నాక్స్‌ని దోస్తారా? కేవలం మిస్‌మాస్టర్‌టన్ సహాయంతోనా?'

'నేను తమాషాకి చెప్పటంలేదు మిస్టర్‌బాండ్. ఇక్కడ నాదగ్గర ఆరుపెద్ద దొంగలముఠాలలోంచి ఎన్నుకున్న నూరుమంది మెరికల్లాంటివాళ్లున్నారు.'

'ఈరోజు రెండున్నరకు నువ్వు 'మిస్‌మాస్టర్ ఈముఠానాయకులనుకలుసుకుంటారు. అప్పుడు, మీకు అన్నీ వివరిస్తారు.....'



టిల్లీ మాస్టర్‌టన్ బాండ్‌ఉన్నరూంపక్కనే రూంలోఉంది. అమెరికాప్రయాణానికి తగినట్లే ఉంది.

'చూడు— గోల్డ్‌ఫింగర్ మనల్ని ఎందుకు ప్రాణాలతో వదిలాడంటే దొంగతనంలో దింపటానికి'

'మనదంతా కాగితంమీద పని చాలావరకు నీకు షార్ట్‌హాండ్, టైప్‌రైటింగ్ వచ్చా?'

'వచ్చు. కానీ నేను నీతోకలిసి ఎందుకు పనిచేయాలి? ఆదొంగతనం ఏమిటి అసలు?'

'చేస్తేచెయ్యటం, లేదా ప్రాణాలు వదులుకోవటం —ఇకనీయిష్టం.... మధ్యాహ్నంరెండున్నరకి వివరాలు తెలుస్తాయి ......!'

(ఇంకా వుంది)

సీరియల్

రామశాస్త్రి

వి. ఎస్. సుక్తాంకర్

[జరిగిన కథ: మరాఠా సామ్రాజ్య పేష్వా నారాయణరావుని రఘోబా హత్య చేయిస్తాడు. నారాయణరావుని కాపాడటానికి ప్రయత్నించి ప్రాణాలు కోల్పోయిన సంఘటనమరణానికి ముందు భార్య శ్యామాతో హత్యానేరాన్ని రుజువుచేసే సాక్ష్యాన్ని ఎలా సంపాదించవచ్చునో చెప్తాడు. శ్యామా అతిసాహసంతో హంతకుల రహస్య నివాసాన్ని కనుక్కుని రామశాస్త్రికి తెలుపుతుంది. రఘోబ సింహాసనం ఎక్కబోతూ వుండగా రామశాస్త్రి సాక్ష్యం బయటపెడ్తాడు. కాని రఘోబని ఏమీ చెయ్యలేకపోతాడు. అందుచేత మరాఠా సామ్రాజ్యం ప్రధానన్యాయమూర్తి పదవిని వదులుకుని ఒకమారుమూల గ్రామానికి వెళ్ళిపోతాడు. ఇంతలో నానా ఫడ్నవీస్ సఖారామ్ బాపూలు ఇతర ప్రముఖుల సహాయంతో రఘోబని పదవీచ్యుతుని చేసి నారాయణరావు చిన్న కొడుకుని సింహాసనం మీద కూర్చోపెడ్తారు. తర్వాత రామశాస్త్రి కోసం వెతికితేను ఉన్నవూరికి వెళ్ళి తిరిగి ప్రధాన న్యాయమూర్తి పదవిని అంగీకరించి మరాఠా సామ్రాజ్య సేవ చెయ్యమని ప్రార్థిస్తారు. భార్య సీతాబాయి కూడా సలహానటంతో రామశాస్త్రి వారి కోరికని మన్నిస్తాడు. బొంబాయిలో బ్రిటిషు ఈస్టిండియా కంపెనీ శరణుజొచ్చిన రఘోబ వారి సాయంతో మళ్ళీ రాజ్యం కైవసం చేసుకోవాలని ప్రయత్నించి విఫలుడవుతాడు. అతని ఆజ్ఞ ప్రకారం నారాయణరావు హత్యలో పాల్గొని నైజామ్, గోవా రాజ్యాలలో దాక్కున్న వారిని నానాఫడ్నవీస్ పట్టించి మరణశిక్ష విధిస్తాడు. ఈ వార్త, రామశాస్త్రి తిరిగి ప్రధానన్యాయమూర్తి కాబోతున్నాడన్న వార్త రఘోబని పూర్తిగా కుంగదీసేస్తాయి. ప్రజలకు రామశాస్త్రి పట్ల ఉన్నగౌరవభావం రఘోబాకిబాగా తెలుసు.]

వినండయ్యో [illegible] విని సంతోషించండి!! వినండయ్ వినండి! మన ప్రియతమ ప్రధానన్యాయమూర్తి రామశాస్త్రిగారు ఈనాడే మన నగరానికి తిరిగి వచ్చేస్తున్నారు! వినండహో...

ఆ ఉదయం పూనా నగరం పై దండోరాతో మారుమోగింది. ఆ ప్రజల ఆనందానికి అంతులేదు. దండోరా వేసేవారికి ఇది ఒక సమస్య అయిపోయింది! ప్రతి వీధిలో గుంపులు గుంపులు గావున్న జనం వివరాల కోసం అడగటం మొదలుపెట్టారు. ఈ తొక్కిడిలో వారికి ఒక చోటు నుంచి మరో చోటికి కదలటమే కష్టం అయిపోయింది. ప్రశ్నల వర్షానికి తట్టుకోలేక ఉక్కిరి బిక్కిరి అయిపోయారు.

"నిజమేనయ్యా! నిజమే! మేము చెప్పేది నిజమే, నమ్మండి! ఇంకో గంటలో రామశాస్త్రులవారే ఈ పూళ్ళో ప్రవేశిస్తారు. వారి రాకతో మళ్ళీ మార్గోదయం అయినట్లే!.. మీరే చూస్తారు...!" అన్నాడు దండోరా వేసేవారిలో ఒకడు.

అంతా దైవకృప! నానా ఫడ్నవీస్, సఖారామ్ బాపూ మరాఠా సామ్రాజ్యానికి గురువరేణ్యులన తగిన రామశాస్త్రిని తిరిగి తీసుకురాగలిగారంటే మన అదృష్టమే. పూనా నగరవాసులకి మళ్ళీ ప్రాణం పోసి వచ్చినట్లేగదా!" అన్నాడు తని సహచరుడు మరొకడు.

ఈ మాటలు విన్న వారి సంతోషం ద్విగుణీకృతమయింది. "బాబూ! ఎప్పుడొస్తున్నారో, ఎలా వస్తున్నారో చెప్తే మాకు మరింత ఆనందంగా ఉంటుంది!'

"రామశాస్త్రిగారు వస్తున్నారా? ఎప్పుడు?"

"ఏ వీధి వెంబడి వస్తారు? అక్కడికి వెళ్ళాలిసిందే!"

"అయ్యా, ఇలా సగం విషయం మాత్రం చెప్పి మమ్మల్ని ఉడికించకండి!"

దండోరా వేసేవారు ప్రశ్నల వర్షం విని కోపం వస్తున్నట్టు నటించారు.

"ఏమిటీ సోది! మమ్మల్ని మా పని చేసుకోనిచ్చేట్లు లేదే! పైవాళ్ళు చెప్పినట్లు అరవగలం గాని హరికథలు చెప్పేవాళ్ళమా లేదా భట్రాజులమా ఆశుకవిత్వం చెప్పటానికి! కొత్వాల్ సాహెబ్ వారి ఆజ్ఞ శిరసావహిస్తున్నామంతే! అంత ఆత్రంగా ఉంటే మరికొన్ని రోజులాగండి. ఏకంగా రామశాస్త్రుల వారి పుర ప్రవేశ మహోత్సవాన్ని పీనుల పండుగగా వర్ణిస్తారు, మీరు వింటారు గాని' అని పూరించాడు ఒకడు.

"అంతే! అంతే! పోదాం పద ఇంకా తిరగవలసిన వీధులు చాలా వున్నాయి!" అని వంత పాడాడు రెండవవాడు మరొకడు.

అప్పుడే తనకు తెలిసిన విషయాన్ని అక్కడి జనానికి చెప్పకుండా ఉండలేకపోయాడు

పై మాటలు విని సంతృప్తి పడని వారిని "గండి బాబా చెప్తేగాని మమ్మల్ని వదిలేట్లు లేరు" అని పూరుకోబెట్టలేక చెప్పకపోయాడు ఒకడు. ఒకవారం రోజుల ముందు నానాఫడ్నవీస్ సఖారామ్ పంత్‌బాపూని వెంట పెట్టుకుని ఎక్కడో మారుమూల ఉన్న గ్రామానికి వెళ్ళారు. రామశాస్త్రిగారు అక్కడే ఉన్నట్టని ఎలాగో కనిపెట్టారు! సరే, వారిని ఎలాగో నచ్చజెప్పారు, మళ్ళీ ప్రధానన్యాయమూర్తి పదవిని అంగీకరించటానికి.. రామశాస్త్రిగారు ఆ రోజునే పల్లకి ఎక్కి భార్యా కుమారులతో పూనానగరం బయల్దేరారు!.

"ఇక అపు! కథంతా చెప్తే ఈ చోటు కదిలి వెళ్ళలేము! పద, పద!!" అని ఆపి వెళ్ళాడు అతని తోటివాడు.

"వినండహో! వినండి!! ప్రజలారా వినండి..." జనం సందడిని తట్టుకోలేనట్లు దండోరా వేసేవారంతా ముందుకి సాగిపోయారు.

అయితే ఆ గుంపు వారిని వదలలేదు. వెంటనే నడవటం ప్రారంభించారు దండోరా వినిపించకుండా ప్రశ్నలు వేశారు. ఇక లాభం లేదనుకుని దండోరా ఆపి వారు తమ కథనాన్ని మొదలుపెట్టారు.

"మమ్మల్ని వదిలేట్లు లేరే! సరే, వినండి ఇంత ఆలస్యంగా వస్తున్నారేమిటి, అంటారా? పూనానగరం రావటానికి వారం రోజు లేమిటని అడుగుతున్నారా?

"ఏం, రామశాస్త్రిగారంటే గౌరవ మర్యాదలు మన కొక్కరికేనా?! దారిలో ఒక్కొక్క గ్రామంలో వారి దర్శనం

తీసుకుని వందన లర్పించే ప్రజలని తామెలా పలకరించాలా? వారి మన్ననలందుకోవాలా వద్దంటారా!"

"ఎలా వద్దంటాము?"

"ఆహా! రామశాస్త్రిగారి కీర్తి ఆచంద్ర తారార్కంగా నిలుస్తుంది!"

"వారి దర్శనభాగ్యం మనకెప్పుడు కలుగుతుందో కదా!" అనుకున్నారు ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా.

"అంతటితో వదిలారా ఈ జనంవారిని! లళిత్ (వీధి నాటకం), తోలుబొమ్మలాట, కథా కాలక్షేపం, కీర్తన సభలతో వారిని ముంచెత్తేశారు! తమ బిడ్డలని రామశాస్త్రుల వారి పాదాల వద్ద ఉంచి దీర్ఘాయుష్షు కలిగేట్లు ఆశీర్వదించమని వేడుకున్న ఆడవాళ్ళెందరంటారు! ఆహా, వారి కీర్తిప్రతిష్ఠలు అటువంటివి..."

దండోరా వేసే మనిషి కథనానికి అంతరాయం కలిగింది. పెద్ద డెక్కల చప్పుడుతో అశ్వదళం ఒకటి వారిని సమీపించింది. ఆ దళం ముందట కొత్వాల్ ఉన్నాడు. పని ఆపి కబుర్లు చెప్తున్నారని అతను ఎక్కడ చివాట్లు వేస్తాడో అని అతను తన సహచరులతో బాటు దండోరా తిరిగి ప్రారంభించి అక్కడినుంచి కదిలి వెళ్ళిపోయాడు.

కొత్వాల్, అతని దళం బంగారు నగిషీలు చెక్కిన దుస్తులు వేసుకుని ఉన్నారు. వారి చేతిలోని ఈటెల చివర పట్టుకుచ్చులు వేళ్ళాడుతున్నాయి. నెమ్మదిగా సవారీ చెయ్యటం వల్ల గుర్రాల మీద పైకీ, కిందికీ ఎగిరి ఎగిరి పడుతున్న వారి కదలికలకి ఈ పట్టుకుచ్చులు విచిత్రంగా ఆడుతున్నాయి. అశ్వికుల ముఖాల మీద ఏదో ఉత్సాహం కనిపిస్తోంది. అక్కడ పోగయిన వారిని, "పక్కగా నిలవండి! వూరేగింపుని చెడగొట్టకండి!" అని హెచ్చరిస్తూ వచ్చారు కొత్వాల్. అతని హెచ్చరిక విన్నదే తడవుగా చాలామంది, తమ ఇళ్ళ వైపుగా పరిగెత్తారు. అతిత్వరలో ఇళ్ళ ద్వారాల మీద మామిడి తోరణాలు వెలిశాయి, పూలమాలలు కిటికీల మీద వేళ్ళాడాయి, ఇళ్ళ ముందు స్త్రీలు, బాలికలు ఉత్సాహంగా రంగురంగుల ముగ్గులు వెయ్యటం మొదలుపెట్టారు.

శన్వర్వాడలో పేష్వా కోట వైపు నుంచి వినిపించిన ఫిరంగుల ఉరుము రామశాస్త్రి పురప్రవేశం చేశాడని తెలిపింది. ప్రజలలో ఆనంద కోలాహలం ప్రారంభం అయింది. త్వరలో ఈ కోలాహలానికి వూరేగింపు కోలాహలం తోడుఅయింది.

ముందుగా వందమంది అశ్వికులు, వారి వెనుక రాజశిబికంలో నానాఫడ్నవీస్, సఖారాంబాపూ ప్రభృతులు, పల్లకీ వెనుక మరాఠా సామ్రాజ్య కాషాయ ధ్వజాన్ని తొండంతో ఎత్తి పట్టుకుని నెమ్మదిగా నడిచి వస్తున్న తెల్లటి అంబారీ ఏనుగు, వెండి అంబారీలో గంభీర ముఖకవళికతో కూర్చుని ఉన్న రామశాస్త్రి, ఏనుగు వెనుక మరొక శతాశ్వదళం, దాని వెనుక శంఖారావం చేస్తూ, దుందుభులు మోగించే మేళం ఇవన్నీ చూడగానే వీరిని చూడగానే.

"రామశాస్త్రి కి సుస్వాగతం!—"

"రామశాస్త్రుల వారు నిజంగా దేవుడి వంటివారు!"

(54 వ పేజీ చూడండి)



భారతదేశంలో విధవిధాల సంవత్సర పరిగణన

భారతదేశం అతివిస్తారం కావడంవల్ల మాత్రమే కాక, శీతోష్ణస్థితుల వైవిధ్యాన్ని బట్టి, జాతులు, భాషలు, ఆచార వ్యవహారాలు మొదలయిన వాటి అసంఖ్యాకతను బట్టి ఉపఖండం వంటిది. అందువల్ల పూర్వం సంవత్సరాది నిర్ణయం మాత్రమే కాక, మాసపరిగణన, వార సంఖ్యాపరిగణన గూడ విధ విధాలుగా వుండేది. వాటిలో కొన్ని నేడూ మిగిలి వున్నాయి, పెక్కు పండుగల రూపంలో.

ఒకప్పుడు దక్షిణభారతంలో భూమధ్యరేఖ సమీప ప్రాంతంలో వసంతఋతువు నవంబరు—డిసెంబరు నెలలలో వచ్చేది. అందువల్ల అప్పటి నుంచే—కార్తీకమాసం నుంచే—నూతన వర్షారంభం. ఈ నూతన వర్షారంభ దినం సూర్యాస్తమయం తర్వాత తొలిసారిగా కృత్తికానక్షత్రం కనిపించిన దినం. అది దాదాపు నవంబరు 1వ తేదీ ప్రాంతం అయ్యేది. దీనికి కారణం వుంది. కృత్తికానక్షత్రం మే నెల 1వ తేదినుంచి అక్టోబరు చివర వరకు సూర్యునికి ముందే అస్తమిస్తుంది. నవంబరు 1వ తేదీ నుంచి సూర్యుని తర్వాత అస్తమిస్తుంది.

ఈ కృత్తికా సంవత్సరం ఉగాది, ఉదయం కాక రాత్రి నుంచి ప్రారంభమయ్యేది. అప్పటికింకా మాసపరిగణన లేదు. అందువల్ల, వారాల లెక్క. ఐదురోజుల కొకవారం. 72 వారాలయితే సంవత్సరం—నవంబరు నుంచి ఏప్రిల్ వరకు 36 వారాలు, మే నుంచి అక్టోబరు వరకు 36 వారాలు. రెండే ఋతువులు. ఇది భారతదేశంలోని ప్రాచీనతమమైన సంవత్సర పరిగణన. ఇదే ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలోను అవాటులో వుంది.

ఈ సంవత్సర పరిగణన నేటికీ దక్షిణార్ధగోళంలో చాల జాతులలో అలవాటులో వుంది. భారతదేశంలో గుజరాతీలు కార్తీక పౌర్ణమిను నూతనసంవత్సర దినాలను వ్యాపార సంవత్సరాదిగా పరిగణిస్తారు. ఇది ఒకప్పుడు సైర్బలి అసియా అంతటా, యూరోపులోను ఆచరణలో వుండేది.

ఈ కృత్తికరాణి రోహిణి. అన్నయ్యడు కృత్తికకు మార్గదర్శకుడు. అన్నయ్య నక్షత్రం దక్షిణధ్రువంలో అత్యుజ్జ్వలమైన నక్షత్రం. కృత్తికకు ప్రాధాన్యం వల్లనే కార్తికేయుడు, అన్నయ్యడు దక్షిణాది వారికి ఆరాధ్యులయారు.

సంవత్సరాన్ని రెండు భాగాలుగా విభజించడం కూడా సులభంగా వచ్చిందేమీ కాదు. ఆరునెలలు పంటలు పండడం, మరి ఆరునెలలు పండకపోవడం ఎంతోకాలం పరిశీలించిన మీదట ఈ పరిగణన ఏర్పడింది.

తర్వాత మృగశిర నక్షత్రానికి ప్రాధాన్యం వచ్చింది. దీనికి కారణం ప్రజల జీవితంలో మార్పు. బాణవిల్లు తయారు చేసుకోవడం, వేటాడడం తెలిశాయి. దానికే సూర్యుడు జింక అని, ఆ జింక ధ్రువనక్షత్రం మెప్పునట్లు తిరుగుతుందని, దానిని మృగశిర వేటాడుతుందని కథలు కల్పించారు. ఈ మృగశిర కొంత కాలానికి రుద్రుడుగా మారింది. ఈ సంవత్సరం ఫాల్గుణ పౌర్ణమి నుంచి ప్రారంభమయ్యేది.

అప్పటి ఋతువుల సంఖ్య కూడ మారింది. ఋతువులు మూడయ్యాయి—వసంత, గ్రీష్మ, శిశిరాలు. అవే రుద్రుని మూడు కళ్ళు.

సంఘంలో మరికొన్ని మార్పులు వచ్చాయి. వేట, వ్యవసాయంతోపాటు పశుపోషణ ప్రధానమయినప్పుడు, పశువుల గర్భధారణ పదినెలలు కావడం, ముఖ్యంగా ఆవులు పదినెలలు చూలుతో వుండడం మొదలయినవి సంవత్సర గణనకు పునాదిగా, పదినెలల సంవత్సరం ప్రారంభమయి, తర్వాత సౌరమానంతో సంపదించడానికి ప్రయత్నించడం సంభవించింది. ఈ సమయంలో తొమ్మిది రోజులు వారం. అలాటి మూడువారాలు నెల. ఈ వార పరిగణన మనకు నేటికీ నవరాత్రాలలో నిలచి వుంది. సంవత్సరాది శరద్విషువత్తుతో ఆరంభమయ్యేది.

సంఘంలో గుర్రానికి ప్రాధాన్యం వచ్చిన తర్వాత సంవత్సర భావన, గ్రహనక్షత్ర స్వరూపకల్పన మారిపోయాయి. సూర్యుని రథాన్ని పదకొండు గుర్రాలు లాగుతున్నాయని, కొన్ని క్రతువులు పదకొండు రోజులు, పదకొండు నెలలు చేయాలని మొదలయిన కథలు, పద్ధతులు పుట్టి పదకొండు నెలల సంవత్సరం ఏర్పడింది.

రాజకీయ సాంఘికాద్యనేక కారణాల వల్ల ఎనిమిది రోజులున్న మూడువారాలు గల నెలలు, అలాటి నెలలు 15 తో సంవత్సరం లేకపోలేదు ఆచారముండింది. ఆర్ద్రపునర్వసు నక్షత్రాలకు ప్రాధాన్యం వచ్చి, సూర్యుడు మిథునరాశిని ప్రవేశించినప్పుడు ఈ సంవత్సరం ప్రారంభమయ్యేది.

సంవత్సరానికి 15 నెలలకు మారు 17 నెలల సంవత్సరమూ అలవాటయింది. ఈ నెలలకు ఏడు రోజులున్న మూడువారాలు వుండేవి. మొత్తం సంవత్సరానికి 357 రోజులయ్యేవి. దీనితోపాటు 13 నెలల చంద్రమాన సంవత్సరమూ వుండేది. 357 రోజుల సంవత్సరానికి ఒకవారం చేర్చి 364 రోజులు చేశారు. ఋతువులు ఐదు. ఈ 17 నెలల సంవత్సరం జ్యేష్ఠపూర్ణిమతో ప్రారంభమయ్యేది.

తుదకు సౌరమాన చాంద్రమానాల సమన్వయంతో 30 రోజుల, 12 నెలల సంవత్సర పరిగణన ప్రచారానికి స్థిరపడింది.


నేటికీ కొన్నిదేశాలలో ఆరురోజులున్న ఐదు వారాల నెలలు అమలులో వున్నాయి. అందువల్ల మరికొన్ని రోజులకు ఈ పద్ధతి ఇంకా ఎంతగా మారుతుందో చెప్పలేము.

—వి. రా.

ఇది మీకు తెలియదా? ఎవరూ చెప్పలేదా?

చదివే అలవాటువల్ల అనేక కొత్త విషయాలు తెలుస్తాయి. అనుభవం, విజ్ఞానం ఎక్కువయి జీవితం ప్రతిభ ప్రజ్ఞలతో అనేకవిధాల అభివృద్ధి అవుతుంది. అయితే నిత్యజీవిత అవసరతయాలతో వందలకొలది ఖర్చుపెట్టి, ప్రతిదీ కొనిచదివే తీరికఉండదు. దానితో తెలుసుకోవలసిన అనేక మంచి విషయాలు తెలియకుండా పోతాయి. మీకే శ్రమలేకుండా యీలోటును భర్తీ చేయటానికి ప్రతిసంవత్సరం అన్నిమంచి పత్రికలు, పుస్తకాలు, సంవత్సరమంతా అదేవృత్తిగా చదివి, వాటిలో అనుభవాన్ని ఆనందాన్ని, విజ్ఞానాన్ని, ఆశ్చర్యాన్ని ఎక్కువచేసే అనేక గొప్పవిషయాలు ఏరికూర్చి, "తెలుసుకో దగ్గవి" అనే పుస్తకరూపంలో సంవత్సరానికోభాగంగా తెలుగులో ప్రచురింపబడుచున్నది. ఏ రకం మిగిలేది, మనసులో నిచ్చేది, మనంచదివి తెలుసుకొనే విజ్ఞానం మాత్రమే. మొదటి భాగం తయారుగా ఉన్నది. ఇందులో మీరు వెంటనే తెలుసుకోదగ్గ అనేక రకాల అద్భుత విషయాలున్నాయి. ఏది సామాన్య జన్మలలోరాని అనుభవ ఆనందాలను, దీనొక్కసారి కాలక్షేపంగా, చదివినంతలో పొందగలరు. కుటుంబంలో అందరికి ఉపయోగిస్తుంది. మీ యింట్లో విద్యార్థులకుకూడా ఎంతో లోకజ్ఞానం తెస్తుంది. చదవటం మొదలిడితే పూర్తి అయ్యేవరకూ మానరు. చదువులో యిదివరకు మీరుచదివిచూడని ఎన్నో గొప్పరుచులు చూపిస్తుంది దానొత్తు బంగారం అయినావరే యిచ్చి కొని చదవదగ్గ విషయాలందున్నాయి. ఒకసంవత్సర శ్రమఫలితం. రచన ఎ. యస్. మూర్తి, యం.ఏ. 320 పేజీలు. ధర పోస్టు ఖర్చుతోసహా రూ. 5. ఇది మీరు చదివేక, మీమనసాక్షిగా మీరనుకొన్నట్లు లేదనుకొంటే, మీకు పుస్తకం అందిన మూడు రోజుల్లో తిరిగిపంపిస్తే, ధరలో పోస్టుఖర్చు రూ. 1 పోను, మిగతా రూ.4 యధార్థంగా మీకువెంటనే తిరిగి పంపబడును. ప్రతిపేజీలోను రత్నాలలాంటి అనేక అమూల్య విషయాలున్నాయి. ఇవే మీరు స్వంతంగా తెలుసుకోవాలంటే అనేకవందలరెట్లు ఖర్చు శ్రమ అగును. అలాంటి శ్రమలేకుండా యిది మీకు అమర్చిపెట్టినట్లు అందుబాట్లో ఉంది. ముందుగా డబ్బు పంపే పనిలేదు. దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రకు ఉత్తరం వ్రాస్తే పోస్టుఖర్చులతో సహా రూ. 5 లకు వి. పి. పోస్టులో పంపబడును. ఇదిమీరు త్వరపడవలసిన చక్కటి అవకాశం.

Swastik



Criterion-KCP-964 Te



ఇవ్వాళైనా చచ్చిపోదామనుకున్నాడు ధర్మరాజు. —

ఈ ఆలోచన మొదటులో కలిగింది. గోడమీది గడియారం పాసెర్లు మూలిగి వళ్ళు విరుచుకొని మేలుకొంటుంది _ నిత్యం జరిగింది. రోజూ ధర్మరాజుకు ఆ ఆలోచన రాగానే గడియారం పాపెర్లు మూల్గడం జరుగుతుంది.

అంతే కాదు, కిటికీ తలుపులోంచి శూన్యంలోకి _ చూడాలను కుంటున్న ధర్మరాజు చెవులకు ఆకాశంలోంచి వినిపిస్తున్న ఓ గీతం వినబడుతుంది. ఆగీతం అంటే ధర్మరాజుకు పిచ్చి కోపం.

జీవితం మీద విరక్తి ఏర్పడుతున్నప్పుడు ఆసక్తి కల్గించే గీతం అది. కిటికీ తలుపులోనుంచి చలిగాలితోపాటు దివ్యగానంలా వినవస్తున్నంది ఆగీతం. దానికి అర్థం బోలెడు వుంది. బ్రతికినంతకాలం ఎంతో ఆనందం పొందాలట. ఆనందంతో ఏదో వెతుక్కోవాలట. దాని అర్థాన్ని తెలుసుకొని ధర్మరాజు పెదవి కొరుకున్నాడు. బ్రతుకుతూ ఆనందం అక్కర్లేదని నన్నుగొణుక్కున్నాడు.

అతను ఆలోచిస్తున్నాడు. గడియారం ఆలోచనతో పోటీ పడి మొగుతూ ముందుకు సాగుతోంది. ఆమోత తనని వెక్కిరించుతున్నట్లుగా వుంది ధర్మరాజుకు.

ఎందుకంటే ఆమోతనువినగలడు గాని ఆగడియారాన్ని చూడలేడు. అతనికి కళ్ళు వున్నాయి. కాని చూపులేవు. అతను పుట్టు గ్రుడ్డివాడు.

చూడాలనే ఆశ ఎక్కువయినప్పుడు చూసేశక్తిలేక నిరాశనికవుగలించుకోటం ధర్మరాజుకి అలవాటు. ఆనిరాశా కవుగిలిలో ఎంతో సుఖాన్ని పొంది యీ ప్రపంచాన్నుంచి శాశ్వతంగా తప్పుకుందామనుకుంటాడు. అయినా అతనికి సాధ్యంకావటం లేదు.

తనకు చూపులేనితనం ఒక పరిష్కారం, చావు ఒక సమస్య అనుకుంటాడు ధర్మరాజు. చావును సమస్యగా భావించి దానిని పరిష్కరించలేక పోయానని అప్పుడప్పుడు ఏడుస్తాడు కూడా. ఏడుపుకన్నా ఎక్కువగా ఆలోచించుతాడు.

చావుద్రుక్కు గమ్యం అనేది తనలాంటి వాళ్ళకేనేమో. అంతపాడుగుజీవితం సాగిన తర్వాత ఆగమ్యం అవసరం లేదుతనకి. ఆ గమ్యం తనకి మధ్యలోనే రావాలి.

బ్రతకటం ఒక అలవాటు. అయితేచావటం అలవాటు కాదు. చావుకూడా అలవాటయితే తను ప్రత్యేకంగా కోరుకోనేవాడు కాదు. కోరుకోటంలో అనేక బాధలు యిమిడి వున్నాయి. అయితే బాధలుపడి చచ్చిపోవాలో, బాధలు పడలేక చచ్చిపోవాలో తనికి అర్థం కావటం లేదు.

తనకు యిప్పుడు పాతికేళ్ళు. యింతవరకు జీవితంలో తను గ్రుడ్డివాడినన్న బాధ తప్ప మరేమీ మిగలలేదు. మరేదీ వెంటాడలేదు. అన్నిపనులు రాజయ్యచేసి పెట్టడం, అమ్మ అన్నం తినిపించటం,

వేవో, పాతలు, ఆరవులుపోవటం తిప్పవారో గా తెలియదు.

పై విధంగా ఆలోచించుకొని బరువు తీర్చుకొనే సరికి చూపులేని కళ్లలో నుంచి నీటి బిందువులు బలబల రాలాయి. ఆకన్నీటి బిందువులను తుడుచుకున్న తర్వాత అతనికి ప్రపంచంలో అర్థంకానివి ఆ బిందువులే అనిపించింది.

తనకు అన్నం తినిపించుతున్న అమ్మను గురించి ధర్మరాజు ఎక్కువగా ఆలోచించుతాడు.

అమ్మ పాపం ముసలిది. తనను పాతికేళ్లవాడు కని యిప్పుడుకూడా సేవలా కాస్తోంది. అలా కావలా కాస్తూవుంటే అమ్మ అంత పిచ్చిది ప్రపంచంలోమరొకటి లేదనిపించుతుంది ధర్మరాజుకి. అయితే అమ్మమీద అతనికి కోపం కూడావస్తోంది. ఆ ముసలి తల్లి అప్పుడప్పుడు ఏడుస్తూ వుంటుంది. ఆ ఏడ్పు విన్న ధర్మరాజు తనను గ్రుడ్డివాడిగా కని, ఎందుకు కన్నావా అని పశ్చాత్తాపం పడుతోంది కాబోలనను కుంటాడు.

కొడుకును గ్రుడ్డివాడిగా కని యిప్పుడు ఏడిస్తే ఏమిలాభం?

ఎందుకు ఏడుస్తున్నావనిగాని, ఏడ్పు మానమని గాని ధర్మరాజు ఎప్పుడూ ఆమెను అడగలేదు. అదంతా నటన అని అనుకుంటాడు. ప్రపంచంలో అమ్మతోసహా అంతా తనని మోసగించుతున్నారనుకుంటాడు ధర్మరాజు.

తలుపు తెరచిన చప్పుడయింది లైటు వేసిన చప్పుడుకూడా కన్పించింది ధర్మరాజుకి రాజయ్యవచ్చి పాలగ్లాసు మంచానికిప్రక్కవున్న టీపాయ్‌మీద పెట్టాడు. వాడు రోజూ ఒకే టైముకి పాలు తెస్తాడు. ధర్మరాజు త్రాగిన తర్వాత గ్లాసుతీసుకు వెళ్లిపోతాడు.

రాజయ్య ఆపెద్దమేడలో పెద్ద నమ్మకమున్న నౌకరు. ధర్మరాజు పనులన్నీ రాజయ్యే చేసిపెడుతూవుంటాడు. ధర్మరాజు రాజయ్యను చూడలేదుగాని, రాజయ్యచేసేపనులు మాట్లాడే తీరు విని చాలా మంచివాడను కుంటారు. అప్పుడప్పుడు ధర్మరాజు రాజయ్యమీద విసుగుకల్గుతూవుంటుంది. బాల్కనీలో తనుతిరుగుతున్నపుడు రాజయ్య ప్రక్కనేవుంటాడు రాజయ్య ప్రక్కనలేక పోతే ధర్మరాజు బాల్కనీనుంచి దూకి చచ్చిపోవటానికి ప్రయత్నించేవాడే.

"ఏమిటి బాబూ ఆలోచిస్తున్నారు" పాలు త్రాగండి

రాజయ్యఅన్నమాటలు ధర్మరాజు చెవిలో పడ్డాయి. చచ్చిపోదామని గట్టిగా నిర్ణయించుకున్న తరువాత రాజయ్య మాటలు వినటం యిదేమొదటిసారి ధర్మరాజుకి. అందువలన ధర్మరాజుకి మరలకోపం వచ్చింది. విషం త్రాగమని రాజయ్య అనివుంటే ధర్మరాజు ఎంతో సంతోషించివుండేవాడు. సంతోషించలేదు. కోపాన్ని బయటకు చూపలేదు. పాలు తాగి గ్లాసునుచేతులు అలవాటుగా టేబుల్‌మీద పెట్టాయి.

"యికపడుకోండి బాబుగారూ పొద్దుపోయింది అని రాజయ్య లైటుతీసి బెడ్ లైటువేసి, వెళ్లుతున్నాడు. వెళ్తున్నవాడ్ని వెనక్కి పిలిచాడు ధర్మరాజు. రాజయ్య దగ్గరవచ్చి నిలబడ్డాడు. ధర్మరాజు పడుకున్న మంచం పట్టెను పట్టుకుని అడిగాడు. "అమ్మ ఏంచేస్తోందిరా?"

"క్రిందిగదిలో పడుకున్నారండి..యీమధ్య అమ్మగారు చిక్కిపోతున్నారండి.

"ఎందుకని" కొంచెం ఉత్కంఠను కోపాన్ని మిళితంచేసి ప్రశ్నవేశాడు ధర్మరాజు.

"తమమీద బెంగతోనే బాబూ."

"నేను బ్రతికేవున్నానుకదరా! యీసారి ఆ పనికంఠంలో కసి కనబడింది. ఆ కసిని ధర్మరాజు పెదవులమీద విరిసిన నీరసపు నవ్వును పరిశీలనగా చూశాడు రాజయ్య.

"మీరు బ్రతికివుండాలనే అందరికోరిక బాబూ. మీరువుంటే యిక్కడ చాలామంది బ్రతుకుతారు. బ్రతకటంలో ఆనందంవుంది బాబూ."

"ఇలాంటి గ్రుడ్డివాడికి బ్రతకటంలో ఏమి ఆనందం వుంటుంది?"

"ఆనందం, సంతోషం, మరోచోటు నుంచి వెతుక్కుంటూ రావు. మనగుండెలోనే వుంటాయిబాబూ!"అని లైటుతీసి తలుపులు చేరగిలవేసి వెళ్లిపోయాడు. పడుకొని రాజయ్య ఆలోచిస్తున్నాడు. రాజయ మాటలలో నిజము ఎంత అని.

రాజయ్య ముసలివాడని అమ్మచెబుతూ వుంటుంది. తను రాజయ్యను ఎప్పుడూ చూడలేదు. అసలు యీప్రపంచంలోఎవరినీ చూడలేదు. తనుగ్రుడ్డివాడవటం ప్రపంచం తనవంకచూస్తూ వుండవచ్చుజాలితో. రాజయ్యతనదగ్గరే పనిచేస్తున్నాడు కొద్దిజీతానికి. అప్పుడప్పుడు వాడు చెప్పేమాటలు ప్రకారం

వెలుగుర్తైదుగురుబ్రతకాలి వాడిమీద. అయినా వాడు ఓర్పుతో జీవితాన్ని ఈదుకుంటూ వస్తున్నాడని వాడేచెప్తాడు తనకి. కొద్దిడబ్బుతో కొంతమంది బ్రతుకుతూ ఎన్ని బాధలు ఎదుర్కొంటూవున్నా రాజయ్యకు జీవితం అంటే ఎందుకని ప్రేమ?

జీవితమంటే అర్థంకానిది యింకా ఏదో వుందనిపించింది అపుడు ధర్మరాజుకి.

అయినా తనుచచ్చిపోవాలనుకున్నాడు అమ్మ ఏడ్పువినకూడదు— తను ఏడ్వకూడదు. జీవితంలోవున్న నిరాశ, నిస్పృహ, అసంతృప్తుల నుంచి తప్పుకోవాలంటే తప్పక చావాలి.

మంచంమీద నుంచి లేచి కిటికీవరకు తడుముకుంటూ వెళ్లి కిటికీతలుపులు తెరిచాడు. బయట వస్తూవున్న చలిగాలి ఒక్కసారిగా లోపలకు దూకింది కిటికీగుండా ఆచలిగాలి ద్వారానే వినబడుతూనేవుంది ఓ గీతం—

వాకు బ్రతకాలని వుంది
యింకా ఎక్కడికోవెళ్లాలనివుంది.తె

వులిక్కిపడ్డాడు ధర్మరాజు. ఆతర్వాత.. ఏడ్పువచ్చిందికూడా. తను చచ్చిపోదామనితలనుకున్నప్పుడల్లా ఆగీతిక వినబడుతూనేవుంది. తనమీద పగసట్టినట్లుగా వుంది ఆ గీతం, హఠాత్తుగా ఆపాడుతున్న గొంతుక పగిలిపోతే.... గుండెఆగిపోతే......ఆగీతంలో ఎంత బలమున్నదో తెలుస్తుంది. అనుకున్నాడు ధర్మరాజు. అంతేకాదు, యింకాచాలా కోరుకున్నాడు అతను తను ఆగీతిక వినకూడదని ఆచలిగాలి సుడులు మారిరిగా తిరిగి ప్రళయాన్ని సృష్టించాలని, తన చెవులు పగిలిపోవాలనిన్నూ. కాని అందులో ఏఒక్కటీ జరగలేదు. ఆగీతం మాత్రం వినబడుతూనేవుంది.

యీసారి ధర్మరాజుకుబాగా కోపంవచ్చింది. విసురుగా కిటకీ తలుపుమూసి మంచంమీద కూర్చున్నాడు. ఆగీతం యింకా తనకి వినిపించుతున్నట్లుగానే వుంది. గదిలోఅటుయిటు కొంతసేపు పచార్లు చేశాడు. అతనికి పిచ్చి పట్టినట్లుగావుంది. వెంటనే బిగ్గరగా రాజయ్యను కేకవేశాడు. కొంచెం సేపటకి రాజయ్య వచ్చి లైటువేశాడు. రాజయ్య వచ్చిన చప్పుడు వినగానే "రాజయ్య...ఆ పాటలుపాడేది ఎవరు?"

"నాకు తెలియదు బాబూ"

"వెళ్లిచూచిరా"

రాజయ్య చిన్నగా నవ్వుకున్నాడు. వెందు

(49 వ పేజీ చూడుడు)



నేనూ శారదా ఒకరినొకరు మొట్ట మొదట చూసుకున్నపుడు గండు కోయిలలు కూసి వుంటాయి. వసంతం ప్రవేశించి వుంటుంది. మన్మథుడు తన చెరుకు విల్లు ఎక్కుపెట్టి పువ్వుల బాణాల్ని మా మీద ప్రయోగించి వుంటాడు. చంద్రుడు పట్ట పగలే ఉదయించి వుంటాడు. చెట్లను పువ్వులు విరగ బూసి వుంటాయి. కాని అదంతా మాకు తెలియదు. తెలిసిందల్లా బతాసీలూ, వేరుశనగ కాయగాలు మరమరాలూ నిండుగా వుండి వాటి మీదకు ఈగలు ముసురుతున్న బంగిడీ, దాని మీద ఎగబడి కానీతో అన్నీ కొనేద్దామనే అత్యాశా ఎదురుగా పళ్ళు రాలిపోయి తలనెరిసిపోయి మాసిపోయిన కంప్ప చీర కట్టుకున్న ముసలి అవ్వా మాత్రమే. అయితే ఇద్దరం ఒక్కసారి బంగిడీ మీదకు వంగడం వల్ల తలలు ఢీ కొట్టుకున్నాయి. తలెత్తి చూద్దును కదా, గులాబీరంగు పట్టు పరికిణీ, ఎర్రటి సిల్కు జాకెట్టూ, పచ్చని బుగ్గలూ, కాటుక కళ్ళూ కన్పించాయి. అప్పుడేమనిపించిందో జ్ఞాపకం లేదుగాని, ఇప్పుడు తల్చుకుంటే మాత్రం అదోకలా అయిపోతుంది.''

''అప్పుడు నీ కెన్నేళ్ళు?'' అని అడిగాడు కేశవరావు, ఏదో ఆలోచిస్తున్న వాడిలా.

''ఆ, ఎంత పదేళ్ళు. శారదకి తొమ్మిదేళ్ళుంటాయి.''

''ఆ వయస్సులోనే మీ యిద్దరి మధ్యా ప్రేమ ప్రారంభమైందన్న మాట'' అన్నాడు సిగరెట్టు ముట్టిస్తూ. అతని సవాలుని అంగీకరించే ముందు, కిటికీలోంచి బయటికి ఒకసారి చూసేను. బయట చీకటి ముద్దని వేగంగా వెళ్తున్న రైలు మధ్యకి ముక్కలుగా కోస్తున్నట్లనిపించింది. స్లీపరు కోచిలో నాకూ కేశవరావుకీ ఎదురెదురు సీట్లు లభించాయి. ప్రొద్దున్న విజయనగరంలో పదిగంటలకెక్కాం. బండి చాలా లేటుగా నడుస్తోంది. రాజమండ్రీ దాటే సరికి చీకటిపడిపోయింది. అంతవరకూ లోకాభిరామాయణంలో గడిపిన మేము అప్పటికి ప్రేమాయణంలో పడ్డాం. నేను నా ప్రేమగాథ ముందర మొదలెట్టాను.

నా కెదురుగా వున్న కేశవరావు బెర్తుకి పై బెర్తులో, విశాఖపట్నంలో ఒక ముప్ఫై ఏళ్ళ వ్యక్తి ఎక్కాడు. అసలతన్ని చూసిన దగ్గర్నుంచీ, శారదా కామాక్షమ్మ గారూ, వాళ్ళ కుటుంబం జ్ఞాపకమొచ్చింది. మనసలోని మూగ వీణ తంత్రులెవరో మ్రోయించినట్లుంది.

కేశవరావు వైపు చూసి, ''అంతే అయి వుండాలి.'' అన్నాను. నా మనసులో శారద, ఆ రోజుల్లో పరికిణీ కట్టుకుని ఉండేదల్లా కొద్ది సెకన్లలో పమిటలు వేసుకునే వయస్సులో మెదిలింది. కేశవరావు హోల్డాలు మెల్లిగా పరుచుకొని, పక్క సర్దుకుంటున్నాడు. మాకు అవతలి సీట్లలో ఇద్దరమ్మాయిలు వున్నారు. పగలంతా, వాళ్ళు, కంపార్టుమెంటంతా తిరుగుతూ తెగ అల్లరి చేసారు. ఇద్దరికీ పదిహేను, పదహారేళ్ళ వయస్సుంటుంది. అక్కచెల్లెళ్ళలా వున్నారు. అప్పుడు ఇద్దరూ

ప్త్రబ్ధంగా ఏవో పుస్తకాలు చదువుతున్నారు. నా మనసులో శారద గురించి ఆలోచనలు వస్తే అవి నన్ను ఎక్కడికో ఊహాలోకంలోకి తీసుకుపోతాయి. చుట్టూ పరిసరాల్ని ఇట్టే మర్చిపోతాను. అందులోనూ కేశవరావు లాంటి స్నేహితుడుంటే మరీ తొందరగా ముందుకు దూకుతాయి. నాలోని భావ తరంగాలు.

"ప్రేమ ప్రభావం నాపై ప్రసరించిన దగ్గర్నుండి నేనొక నూతన వ్యక్తినై పోయాను. అంతకుముందు నట్టి జడుడిలా వుండేవాణ్ణి. విద్యుద్దీపంలోకి విద్యుత్ ప్రవహించినప్పుడు, అందులోంచి కాంతి ఎలా ప్రసారితమౌతుందో, నాలోంచి చైతన్యం వుత్సాహం అలా ప్రసరించసాగాయి. నాకు నవహారో ఏడనుకుంటాను, ఒకరోజు శారదను కొత్త రూపంలో చూసాను. అప్పటి నుండి, వికసించిన గులాబీలాంటి ఆమె, రూపం, నా మనసులో మెదులుతూ..."

కేశవరావు విరగబడి నవ్వాడు. "అంటే ప్రేమలో బోర్లా పడ్డానంటావు" అన్నాడు, నా భావవిహంగం యొక్క రెక్కలు నరికేస్తూ. మళ్ళీ వెంటనే "అది కాదోయ్, ప్రేమలో పడగానే ఏదో కొంత మునిగినట్లు అలా వర్ణిస్తా వేమిటి?" అన్నాడు, సర్దుకుంటూ.

నాకూ నవ్వొచ్చింది. "నువ్వన్నది నిజమేననుకో, కాని చివరికి పగిలింది మూతి కాదు. హృదయం! కొన్ని సంవత్సరాలు ఏదో గాలిలో తేలిపోతున్నట్లు గడిపాక, ఠంగున గుమ్మం నెత్తికి కొట్టుకున్నట్లు, నాకూ శారదకూ సంబంధం తెగిపోయింది అప్పుడు నేను చాలా విచారించాను."

"కారణం ఏమిటి?"

"కారణం చాలా సూక్ష్మమైంది. నేను బి. ఎస్‌సి. తప్పాను." అన్నాను. నా బి.ఎస్‌సి. తప్పడానికీ, శారద నాది కాకపోడానికీ గల కారణానికీ, సంబంధం ఏమిటో అతనికి బోధపర్చడం కష్టం.

"చాలా ఘోరమైన తప్పే. అయితే, ఇంతకీ శారదతో తలిదండ్రు లిద్దరిలో ఎవరు నిన్ను శారదతో పెళ్ళికి అనర్హుడవని నిర్ణయించారు?" అని కేశవరావు అడిగాడు. విషయాన్ని కొంతవరకూ గ్రహించిన వాడిలా.

"వాళ్ళమ్మగారు. ఆమెకు నేను చాలా ఆశాభంగం కలిగించాను. అంతవరకూ నేను బి. ఎస్‌సి. పాసయ్యాక మెడిసన్ చదువు తానని అంతా అనుకునేవారు. అందువల్ల శారదతో నా చనువు ఆ యింట్లో అందరూ అంగీకరించారు. ఎప్పుడైతే బి. ఎస్‌సి. ఫేలయి నేను చదువు మానేసానో నాకు వాళ్ళ దృష్టిలో విలువ తగ్గిపోయింది."

రైలు ఏదో స్టేషనులో ఆగింది. కొందరు ప్రయాణీకులు మా కంపార్టుమెంటులోకి ఎక్కాలని ప్రయత్నించి విఫలులయ్యారు. జీవితంలో ప్రతి విఫల ప్రయత్నం ఎంతో జాలికరంగా వుంటుంది. ఎంతో ఆశతో వచ్చిన వాళ్ళు నిరాశతో వెళ్ళిపోవడం కొందరికి వినోదం కల్గించినా కొందరి మనసును కరిగిస్తుంది.

"ఆవిడ చాలా పట్టుదల గల మనిషా?" అని కేశవరావడిగాడు.

"నేనే అనుకోవాలి. బహుశా ధనవంతులలో చాలామంది అలాగే వుంటారనుకుంటాను. విచిత్ర మేమిటంటే నాకూ శారదకూ ఏడెనిమిదేళ్ళ నుండీ వున్న అనుబంధాన్ని క్షణంలో ఆమె తెంపివెయ్య కలిగింది. అంతవరకూ నన్ను వదిలి వుండలేనే శారద క్రమంగా నన్ను తప్పించుకు తిరగసాగింది. నేను ఎంతో ప్రయత్నించాను, ఆమెను ఒంటరిగా కలుసుకొని మాట్లాడి నా హృదయంలోని ఆవేదన వెళ్ళబుచ్చుకుందామని. కాని అవకాశం చిక్కలేదు. మా ప్రేమని అంత త్వరలో కరిగించే శక్తి కామాక్షమ్మగారి మాటలలో వుంది కాబోలు."

"ప్రేమ!" అని పళ్ళు పటపట కొరికాడు. "ప్రేమ అనేది కేవలం భ్రమ మాత్రమే. మనం అనుకునే నిజమైన ప్రేమ అసలు లేనే లేదనుకో" అన్నాడు. అతని జీవితంలో ఏ నిగూఢ ప్రేమ రహస్యాలు దాగి వున్నాయో! ప్రేమవలన ఎంత బాధకు లోనుకాకపోతే అసలు ప్రేమే లేదనే నిర్ణయానికి వస్తాడు? అతని మనసులోని బాధను కూడా వెలిగ్రక్కించా అనుకున్నాను. నేను మాట్లాడే ముందు అతనే అడిగాడు. "ఆవిడ గురించి చెప్పవినాలని వుంది." అన్నాడు. పడుకున్న వాడల్లా లేచి కూచుని.

"ఆమెకూ మా అమ్మకూ, నాకూ శారదకూ పరిచయం అయిన కొద్ది మాసాలకే పరిచయం అయింది. వాళ్ళిద్దరి పరిచయం నాకూ శారదకూ గల స్నేహాన్ని వృద్ధి పొందించటానికి తోడ్పడింది. ఆమెకు మాఅమ్మతో అయినంత స్నేహం అవ్వూరిలో మరెవరితోనూ కాలేదు. నిజానికి ఆమె స్నేహం ఎవరూ కోరేవారు కాదు. మాఅమ్మ మాత్రం ఆమెతో స్నేహంగా వుండేది. ఆమె ఎంత విచిత్ర వ్యక్తనుకున్నావు?"

"అంత విచిత్రమేముంది ఆమెలో?"

"అందరూ ఆమెను హర్షించకపోవటానికి కారణం, ఆమె వూరికే తన గురించీ తన కుటుంబం గురించీ తెగగొప్పలు చెప్పుకుంటుందనీ, చాలా ఉద్రేక తత్వం గల మనిషనీ, ప్రతి చిన్న విషయానికీ ఇతరులతో దెబ్బలాడుతుందనీ, మొత్తానికి ప్లీడరు సుదర్శనం గారంటే అందరికీ ఎంత భక్తి శ్రద్ధలున్నాయో, ఆయన భార్య కామాక్షమ్మ గారంటే అంత అసహ్యంగా వుండేది." అని నేనంటుండగనే పై బెర్తులో వున్న వ్యక్తి ఉలిక్కిపడి లేచి నా వైపు చూశాడు.

అతన్ని నేనంతగా గమనించలేదు. నా మనసులో కామాక్షమ్మగారి రూపం మెదిలింది. ఆమె పొట్టిగా లావుగా, చామన చాయగా వుండేది. ముఖం విశాలమైనది కళ్ళు చిన్నవి. కళ్ళజోడు పెట్టుకునేది. ఎప్పుడూ పట్టు చీరలు కట్టుకునేది. ఆమె చూపులో ఎదుటివారిని నిశితంగా పరిశీలించి, అజ్ఞాపించగల శక్తి వుంది. స్వతహాగా ఆమెది నవ్వు మొహం కాదు. ఆమె నవ్వితే, ముఖంలో ఎంతో మార్పు వస్తుంది. కోపం వస్తే మరీ విపరీతమైన మార్పు కన్పిస్తుంది. నిర్మలమైన ఆకాశం హఠాత్తుగా దట్టమైన మబ్బులతో, ఉరుములతో మెరుపులతో నిండిపోయి ఫెళఫెళ ధ్వనులతో భూమి దద్దరిల్లేట్లు వర్షం కురిపించినట్లు, ఆమెలో ఉద్రేకం పరవళ్ళు తొక్కేది. ఆ కోపం ఒకవాడు ఒక ముష్టెత్తుకునే దాని మీద చూపించింది. ఆమెకు దరిద్రం అన్నా, బీదవాళ్ళన్నా తగని అసహ్యం. వాళ్ళ మీద కోపంతో వళ్ళు మర్చిపోయేది. వాళ్ళు గనుక ఆమె పొమ్మన్న వెంటనే పోకపోతే ఏదైనా కర్రతో వాళ్ళని కొట్టడానికి సిద్ధపడేది. మళ్ళీ ఒకొక్కప్పుడు బీదతనం అంటే ఎంతో విచారం ప్రకటించేది. తనకి బీదతనం అంటే


ఏమిటో తెలియక వాళ్ళని అసహ్యించుకుంటున్నానని చెప్పుకునేది. ఎన్నోతరాల నుండి ఆమె పుట్టింటి వారు భాగ్యవంతులు. అగర్భ శ్రీమంతుల కూతురైన తను దారిద్ర్యం చూసి సహించకపోవడంలో వింతేమీ లేదని ఆమె అంటూండేది. "అబ్బ ఈ దరిద్రుల్ని చూస్తే నాకు వళ్ళుమంట. ప్రభుత్వం వీళ్ళనందరినీ ఏ అడవిలోకైనా తీసికెళ్ళి వదిలేస్తే బాగుండును. వీళ్ళ వలన ఎంత ప్రమాదమని! ఈ మనుష్యులే వాళ్ళే దొంగతనాలు చేసేది" అని వాళ్ళ గురించి తెగ విసుక్కునేది.

కేశవరావు అంతతో వూరుకోలేదు. "ప్రతిమనిషికీ తన గురించి ఇతరులకు చెప్పుకోవాలని వుండడం సహజమే. అంత మాత్రాన ఆమెను అందరూ అసహ్యించుకునే పరిస్థితి ఏర్పడదు." అన్నాడు.

"కాని ఈమె స్వోత్కర్ష మితిమీరినది అవటంవల్ల అందరూ ఆమెను తప్పించుకు తిరిగేవారు. ఒక చిన్నసంఘటన చెప్తా విను. ఒకనాడు మధ్యాహ్నం మా యింటికి వచ్చింది. మా హాల్లో కుర్చీలో కూచుంటూనే, "మీకొక మంచి ఆశ్చర్యకరమైన విషయం చెప్పనా?" అంది, మమ్మల్ని వూరిస్తూ. అప్పటికి వారంరోజుల్నుంచీ మా యింటి వాతావరణం అనేక కారణాల వల్ల నిరుత్సాహంగా వుంది. మా అక్కయ్యకు నాలుగు రోజుల్నుంచి జ్వరం. మాఅన్నయ్య రెండుసార్లు బి. ఏ. తప్పి, మూడోసారి మళ్ళీ కట్టాడు. ఆ రిజల్ట్సు వచ్చేరోజులు కావడం వలన, ఆతృతగా, మేమంతా మంచి విషయం కోసం ఎదురు చూస్తున్నాం. ఆవిడ మొదలెట్టింది. "మా అబ్బాయి గోపాల్ దగ్గర్నుంచి వుత్తరం వచ్చింది. వాణ్ణి వాళ్ళ కాలేజీలో తెగ మెచ్చుకున్నారట. మొన్న వాళ్ళ కాలేజీలో జరిగిన పాటల పోటీలో ఫస్టొచ్చాడు." అని వాళ్ళ గోపాల్ గురించి ఒకగంట సేపు ఉపన్యాసం ఇచ్చింది. ఆ సమయంలో మా అక్కయ్యని చూడటానికి డాక్టరొచ్చాడు. డాక్టరు గారితో మాట్లాడడానికి మా అమ్మని లేవనియ్యకుండా ఆమె కబుర్లు చెప్పసాగింది. తక్కినవాళ్ళంతా వెళ్ళి ఆయనతో మాట్లాడాం కాని మా అమ్మ మాత్రం కదలడానికి అవకాశం లేకపోయింది, ఆవిడ దగ్గర మొహమాటం వల్ల. డాక్టరుగారు కొంచెంసేపుండి వెళ్ళిపోయారు. తరువాత ఆ వూళ్ళోనే వున్న మా చుట్టాలొకరు మా అమ్మతో మాట్లాడాలని వచ్చారు. మా అమ్మకు వాళ్ళతో మాట్లాడే అవకాశం ఇవ్వకుండా వాళ్ళను కూడా అలా కూర్చోమని "మీ అందరికీ ఆశ్చర్యం కలిగించే విషయం ఒకటి చెప్తాను. మా గోపాల్ దగ్గరికి ప్రిన్సిపాలు వచ్చి, 'నా కన్నా నువ్వే గొప్ప వాడవోయ్. నేనంటే కొందరికిష్టం, మరి కొందరికయిష్టం. కాని నీ పాటలవల్ల నువ్వు అందరికీ ఇష్టుడవైపోయావు' అన్నారుట చూడండి ఎంత తమాషాగా వుందో." అని ఆవిడ చెప్తూంటే లోపలి బాధ బయటికి కక్కలేక మా అమ్మా వాళ్ళూ 'ఊ' కొడ్తూ వుండిపోయారు. వచ్చిన చుట్టాలు, మా అమ్మతో ఆవిడ కబుర్లు ఎప్పటికీ చాలించక పోయేసరికి వెళ్ళిపోయారు. తరువాత మా నాన్నగారు ఇద్దరు స్నేహితులతో భోజనానికి వస్తున్నాననీ ఒకగంటలో వంట చేసి వుంచమని కబురంపారు. అప్పటికీ ఆవిడ కదల్లేదు. మరొక గంట పోయాక కూడా లెక్చరు దంచుతూనే వుంది. మా అందరికీ వళ్ళు మండిపోయింది. ఆ పూట మా అమ్మని వంట కూడా చెయ్యనిచ్చేటట్లు లేదు. ఈవిడ ఎలా వదుల్తుందిరా బాబూ అని తెగ బాధపడి పోయాం. చివరికి అదృష్టవశాత్తూ వాళ్ళాయన ఇంటి తాళం కోసం రావడం అప్పుడు ఆవిడ మా అమ్మని, "మీరు కబుర్లతో నన్ను ఇక్కడ ఇలా వుంచేస్తే ఎలా?" అని విసుక్కుని, లేచి వాళ్ళాయన యింటికి వెళ్ళడం జరిగింది. ఆవాళ మా అమ్మని చూస్తే చాలా జాలేసింది. ఆవిడ వెళ్ళిన చాలాసేపటి వరకూ తల నొప్పితో బాధపడింది."

కేశవరావు ఒక నిముషం మౌనంగా వూరుకున్నాడు. "కొందరికి తీరని కాంక్షలు ఎన్నో వుంటాయి. వాటిని మాటల ద్వారా తీర్చుకుంటూ వుంటారు సానుభూతి పరులైన శ్రోతలు దొరికినప్పుడు" అన్నాడు. నాకు మాత్రం, వాళ్ళ జీవితంలోని విస్సారతను ఇతరులపై వ్యాపింప జేసేవాళ్ళు భర్తృహరి చెప్పిన "వృధా వ్యార్థభంగము కావించెడి" వాళ్ళ కోవలోకి వస్తారని అనిపిస్తుంది.

"మీల్సు కావాలా?" అంటూ హోటలు వాడు వచ్చాడు. ఏలూరులో భోజనం చెయ్యాలని ఇద్దరమూ నిశ్చయించుకున్నాం. పై బెర్తులోని వ్యక్తి కూడా ఒక మీల్సు టిక్కట్టు తీసుకున్నాడు. మా పక్క సీట్లలో వున్న ఆడపిల్లలు మీల్సు గురించి ఏవో ప్రశ్నలు వేస్తున్నారు. రైలు వేగం అంత హెచ్చుగా లేదు. కామాక్షమ్మగారి గురించి అనేక ఆలోచనలు నాలో చెలరేగాయి. అవన్నీ కేశవరావుతో చెప్పా లనిపించింది. "ఆవిడ ఎప్పుడూ సంఘంలో గొప్పదన్నని అనిపించుకోవాలని తెగ తాపత్రయ పడేది. తను అందుకు నిరంతరం కృషి చెయ్యడమే కాకుండా, తన కుటుంబంలో అందరూ అదే ఆశయంతో వుండాలని శాసించేది. తన పిల్లలు క్లాసులో ఫస్టు మార్కు తెచ్చుకోకపోతే



వాళ్ళని యింట్లో చావగొట్టేసేది. అలా చెయ్యబట్టే వాళ్ళ పెద్దబ్బాయి దివాకరం ఇంట్లోంచి పారిపోయాడు."

"పారిపోయాడా?" అన్నాడు కేశవరావు ఆశ్చర్యంతో.

"అవును. అతను ఇంటర్మీడియట్ ఫస్టు క్లాసులో పాసవ లేదని రిజల్ట్సు వచ్చిన రోజున కర్ర విరిగేటట్టు నాలుగుదెబ్బలు వేసిందట. అతను ఫస్టుక్లాసులో పాసయి ఇంజనీరింగు చదవాలని ఆవిడ ఆశయం. అది నెరవేరక పోయేసరికి కోపంతో ఒళ్ళు మర్చిపోయింది. దివాకరం ఆత్మాభిమానంతో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా పారిపోయాడు.

"తరువాత ఏం చేశాడు?"

"అతను మళ్ళీ పదేళ్ళ దాకా ఇంటికి రాలేదు. తరువాత కలకత్తాలో వ్యాపారం చేసి డబ్బు బాగా సంపాదించాడనుకో కాని ఆవిడ ప్రతి విషయంలోనూ అంత కఠినంగా వుండేది. ఇంట్లో పని మనుషుల్నీ వంట మనిషినీ కూడా అలాగే హింసించేది. పనిమనుషులు వళ్ళు వంచి పని చెయ్యకపోతే వాళ్ళని తెగ తిట్టేసేది. ఇంట్లో వస్తువుల్ని సర్దటంలో ఏమాత్రం అశ్రద్ధ చూపించినా, పనిలో ఏమాత్రం శుభ్రత తక్కువైనా ఆ పనిమనిషిని వెంటనే తీసేసేది. వంటమనిషిని కూడా అలాగే హింసించేది. నలుగురు వాళ్ళింటికి వచ్చినప్పుడు, కాఫీ బాగుండకపోయినా, వంట రుచిగా లేకపోయినా, నలుగురిలోనూ ఆవిణ్ణి నోట్కొకు తిట్టేసేది. పాపం ఆ వంట మనిషి తలవంచుకుని వూరుకునేది గాని ఎదురు జవాబిచ్చేది కాదు. ఆవిణ్ణి చూస్తే మా కందరికీ జాలేసేది. ఆవిడ పేరు

సాలెగాడు

కోపమ్మ. పొడుగ్గా, సన్నగా కొంచెం వంగిన నడుముతో, కళ్ళజోడుతో, మాసిపోయిన చీరతో తిరిగే ఆవిడ రూపం మాకందరికీ పరిచయమే." "తరుచూ అమ్మగారికోపానికి ఆవిడ ఆహుతి అవుతూంటుందనీ, అయినా ఓర్పుతో అలా భరించుకు వస్తోందని పని మనుషులనే వారుట మా అమ్మతో. పని మనిషు లెంతో మంది మారారు కాని వంట మనిషి మాత్రం మారలేదు. కారణం మాకు దురూహ్యంగా వుండేది."

"చాలా కఠినాత్మురాలిలా వుంది."

"ఒకొక్కప్పుడు ఆవిడ చర్యలు చాలా చిరాకు కల్గించేవి. ముఖ్యంగా ఆవిడకున్న 'సుపీరియారిటీ కాంప్లెక్సు' నమ్మల్ని చాలా ఇరుకులో పెట్టేది. ఎప్పుడూ మాకు ఆశ్చర్యం కలిగించే విషయం చెప్తానంటూ, తనొక గొప్పవంశం లోంచి వచ్చాననీ, తన తండ్రిగారూ, తాతగారూ, విరితాన్న ప్రదాతలూ, అగ్రహారీకులూ, కాబట్టి అందరూ తన కెంతో గౌరవ మివ్వాలన్నట్టు మాట్లాడేది. ఆమెను దురదృష్టవశాత్తూ సుదర్శనంగారి కిచ్చి పెళ్ళి చేశారుట. లేకపోతే ఎంతోమంది జమీందారుల బిడ్డలు ఆమెను పెళ్ళాడుతామంటూ వచ్చారుట ఆవిడలో ఆ టీవి వుంది. కాని ఆమెను ఎప్పుడూ, గొప్పగా గౌరవం చూస్తూంటే, ఎప్పుడూ ఆమె గొప్పలే వింటూ, ఆవిడ సంతానం గురించీ ఆమె భర్త గురించీ తెలుసుకుంటూంటే, మన వ్యక్తిత్వం ఏమీ లేనట్టు, మనం వూరికే 'డమ్మీ'లమైనట్లు ఫీలవుతాం."

"ఇతరులను గౌరవంగా చూడడం ఆవిడకు తెలియదా?" అని అడిగాడు కేశవరావు.


"తన కన్నా ఎక్కువ భాగ్యవంతులైతే తప్ప ఆమె గౌరవంగా చూడదు. వాళ్ళింటికి ఎవరైనా వస్తే, వాళ్ళు సామాన్యులైతే చాప వేసి కూచో బెట్టేది, కాని సోఫాల మీద కూర్చోనిచ్చేది కాదు. సోఫాల మీద తెల్లని తొడుగుల్ని అందంగా వేసి, వాటిని మాసి పోనీకుండా వుంచేది. ఎవరైనా వాటి మీద కూచుంటే, వట్టి కాళ్ళతో తొక్కి పాడు చేస్తారేమోనని భయం. పిల్లల్ని తీసుకుని ఎవరైనా వాళ్ళింటికి వెళ్తే ఆ పిల్లలు వాళ్ళింట్లో ఏ వస్తువూ ముట్టుకో కూడదనడం, అల్లరి చేస్తే వాళ్ళని కోప్పడడంలాంటి కష్టం కలిగి ఎవరూ రెండోసారి వాళ్ళింటికి వెళ్ళేవారు కారు". ఒక్కకఠిన వాక్కుతో మారు హృదయాలు బద్దలు చెయ్యొచ్చు, ఒక్క మంచిమాటతో నూరు మహో మందిరాలలో జ్యోతి వెలిగించచ్చు.

మనుషులకు తమ వస్తువుల మీదున్న మక్కువ విచిత్రమైనది. కేశవరావు, "కొందరు వాళ్ళ ఇంటి శుభ్రత కిచ్చే ప్రాధాన్యత వాళ్ళ హృదయనైర్మల్యానికి గాని, ఎదుటి వారి మనోభావాలకు గాని ఇవ్వరు." అన్నాడు.

"అటు వంటామె, నేను శారదకు తగిన వరుణ్ణి కాదని నిశ్చయించటంలో వింతేమీ లేదనుకుంటాను." అన్నాను.

రైలు ఎందుకో ఆగింది. అది స్టేషను కాదు. బహుశా సిగ్నలివ్వి వుండరు. పెట్టె లోని ప్రయాణీకులంతా కిటికీల్లోంచి తలలు బయటకు పెట్టి చూస్తున్నారు. నేనూ కేశవరావు కదలలేదు. అతను కొద్ది సెకనులు కళ్ళు మూసుకున్నాడు. తరువాత కళ్ళు తెరచి మాట్లాడాడు. "అహంభావం మానవుణ్ణి లొంగ దీసినట్లు మరేదీ లొంగదియ్యలేదు. ప్రేమ ప్రభావాన్నైనా తొలగించుకొనవచ్చు గాని అహంభావం యొక్క సంకెలను విడిపించుకొనలేము. ప్రేమలో విఫలత నొందితే, కాలం అనే మంద మంద శీతలవాయు స్పర్శతో ఆ హృదయాగ్ని చల్లార్చుకోవచ్చును కాని, అహంభావం దెబ్బ తింటే కలిగే బాధ మరణంతో గాని పోదు. అదే జీవితానికి ఆధారం."

రైలు — బయల్దేరింది. [కేశవరావు]



మాటలు నిజమే ననిపించింది. ప్రేమ చాలా గొప్పదనుకుంటాం, ప్రపంచంలో. ప్రేమించిన వ్యక్తి కోసం ఏ త్యాగమైనా చెయ్యాలనుకుంటాం. కాని పవిత్ర ప్రేమ అంటే నువ్వు ప్రేమించిన వ్యక్తిలో నువ్వు లయమైపోవాలి. అది అనుభవంలో చాలా కష్టం. అహంభావం అందుకు అడ్డొస్తుంది. తనని తను ప్రేమించుకున్నంతగా మరొక వ్యక్తిని ప్రేమించ లేకపోవడం మానవ స్వభావం.

"కాని చివరికి ఆవిడకు అన్నీ ఎదురు తిరుగుతాయి. పెద్దకొడుకు దివాకరం తనకు దూరమయ్యాడు. రెండో కొడుకు గోపాల్ పెద్ద ఇంజనీరయ్యాడు గాని అతని వివాహం ఒక సమస్య యింది. తనకి ఎన్ని సంబంధాలో వచ్చాయిగాని ఒక్కటీ ఆమెకు నచ్చలేదు. డబ్బూ, అందం, హోదా, అన్నీ వున్న సంబంధం కావాలి. ఇవేకాక అసలు ఆమెను జీవితాంతం వేధించిన విషయం భర్త పేకాట. సుదర్శనంగారు రోజూ క్లబ్బులో పేకాడేవారు. అది కదాక కొంగ ఎప్పుడూ బాధించేది. ఒకసారి ఆమెకు గుండెపోటు వచ్చింది. డాక్టరు అది చాలా ప్రమాదకరమైనదని చెప్పాడు. అది తగ్గి ఆమె కోలుకుంటూంటే దివాకరం వ్యాపారంలో దివాలా తీసి కలకత్తా నుంచి ఎక్కడికో వెళ్ళిపోయాడని తెలిసింది. దాంతో ఆవిడ జబ్బు మళ్ళీ తిరగబెట్టింది. ఆ సమయంలో డాక్టరు ఆవిడకు మానసిక విశ్రాంతి కావాలన్నాడు. అది ఎలా సాధ్యం? పెద్దకొడుకు వ్యాపారంలో దివాలా తీశాడు, రెండో కొడుక్కి పెళ్ళి కాలేదు. భర్త ఇంటి సంగతి పట్టించుకోకుండా రాత్రింబగళ్ళు క్లబ్బులో పేకాడేవాడు. కూతురు, ఎక్కడో దూరదేశంలో చదువుకుంటోంది. చివరికి నా అన్న వాళ్ళెవరూ దగ్గరలేక బాధపడి బాధపడి మరీ కన్నుమూసింది ఒకనాటి రాత్రి" అన్నాను. కేశవరావు నిట్టూర్చాడు.

రైలు ఏలూరు స్టేషనులో ఆగింది. ఇద్దరం భోజనం చేసి వచ్చాం. కేశవరావు ఏదో పుస్తకం చదువుకుంటూ కూర్చున్నాడు. పైబెర్తులో వ్యక్తి భోజనానికి వెళ్ళొచ్చి కేశవరావు బెర్తుమీద విశ్రాంతి కోసం కూర్చున్నాడు. అతను నాతో మాట్లాడా లనుకుంటున్నాడని గ్రహించాను. నేనే అడిగాను:

"ఏవూరు వెళ్తున్నారు?" అన్నాను.

"బెజవాడ వెళ్తున్నాను. ప్లీడరు సుదర్శనంగారు మీకు బాగా పరిచయమున్నలను కుంటాను," అన్నాడతను.

"మీకెలా తెలుసు?"

"ఆయన భార్య మాపెత్తల్లి" అని అతననేసరికి, నాకు కొంచెం సిగ్గనిపించింది. ఏమనాలో తోచలేదు. "మా అమ్మగారిని మీరు చూసే వుంటారు." అన్నాడు మళ్ళీ.

"నా కసలు కామాక్షమ్మగారికి చెల్లెలున్నట్లే తెలియద"న్నాను.

"మా అమ్మ ఆ యింట్లో వంట మనిషిగా వుండేది."

"కోనమ్మగారా?" అన్నాను చటుక్కున. అతను అవును అనేసరికి నాకు షాక్ తిన్నట్లయింది. తరువాత నా ప్రశ్నలకు సమాధానంగా అతను యదార్థ గాథను చెప్పుకొచ్చాడు. "వాళ్ళిద్దరూ ఒకే తల్లి బిడ్డలు. ఆవిడ అదృష్టం కొద్దీ ప్లీడరు గారి భార్య అయింది. మా అమ్మని ఒక కాఫీ హోటలు సర్వరు కిచ్చి పెళ్ళి చేశారు. నేను పుట్టిన ఆరునెలలకు మా నాన్నగారు పోయారు. మా అమ్మ అయిల్లా, అయిల్లా తిరిగి నన్ను మూడేళ్ళ వరకూ పెంచింది. తరువాత వాళ్ళక్క దగ్గరకు వెళ్ళి తలదాచుకునేందుకు అర్థించింది. ఆమెకు ఈమెను తన చెల్లెలని చెప్పుకోవడం నామర్దా. అందుకని తన ఇంటిలో ఒక వంటలక్కగా వుండాలనీ, ఎవరికీ ఎప్పుడూ అసలు విషయం తెలియనివ్వ కూడదని షరతు పెట్టింది. నాకు పదేళ్ళు వచ్చేవరకూ వాళ్ళింట్లో వున్నాను. తరువాత ఒక అనాథ శరణాలయంలో చేర్చారు. అప్పటి నుండి ఏడాది కొకసారి మా అమ్మ వచ్చి నన్ను చూసిపోతూండేది. నేను చాలా తిప్పలు పడి బి. ఏ. వరకూ చదివి పాసయ్యాను. ప్రస్తుతం ఉద్యోగం కూడా చేస్తున్నాను. మా అమ్మని పిల్చుకుపోవాలని బయల్దేరాను."

ఈ హృదయవిదారక గాథ విని కొద్ది నిముషాలు మాట్లాడలేకపోయాను. తరువాత పెద్దకూతురికి మంచి సంబంధం చేసి రెండవ కూతురికి అటువంటిది ఎందుచేత చెయ్యలేకపోయారని అడిగాను.

అతను చెప్పాడు. "అసలు వీళ్ళ తండ్రి అంటే మా తాతగారు చాలా బీదవారు. వ్యాయవారం చేసుకుంటూ బ్రతికేవారు. ఈ ఇద్దరు కూతుళ్ళకీ పెళ్ళి చెయ్యలేక చాలాకాలము వరకూ వూరుకున్నారు. ఒకసారి వారి పెద్దకూతుర్ని ఆమె మేనమామల ఇంటికి రాజమండ్రీ పంపారట, వారింట్లో ఏదో పెళ్ళి వస్తే. సుదర్శనంగారి దావూరే. ఆయన తల్లి ఈమెను చూసి, "ఎవరి పిల్ల?" అని అడిగితే వాళ్ళ వాళ్ళమ్మాయి అని చెప్పారుట. తండ్రి స్థితిగతు లడిగితే అసలు విషయం దాచి పొలం మీద రాబడితో కాలక్షేపం చేస్తున్నాడని చెప్పారుట. స్థితి పరులు పిల్ల బాగోలునని ఆ పిల్లను చేసుకుంటామన్నారుట. పెళ్ళి సమయంలో అసలు విషయం బయటపడింది. ఇక అప్పుడు చేసుకోమంటే బాగుండదని ఉదార హృదయంతో పెళ్ళి జరిపించేసి పిల్లని తమతో తీసుకువెళ్ళిపోయారు. మళ్ళీ ఆ పిల్లను పుట్టింటికి పంపలేదు. అప్పుడు జరిగిన గొలవల్ల రెండో పిల్లకు అసలు పెళ్ళవదేమోనని భయపడి, ఎలాగో ఒక లాగు పెళ్ళి చెయ్యాలని ప్రయత్నం చేసి, ఒక ఏభై ఏళ్ళ రోగిష్టి మనిషి కాఫీ హోటలులో సర్వరు పనిచేసే మా నాన్నగారి కిచ్చి పెళ్ళి చేశారు." అన్నాడు.

నాకు తల తిరిగిపోయింది. తమది చాలా ఉన్నత వంశమనీ, తన తండ్రులూ, తాతలూ గొప్పవారని ఆవిడ ఎన్నోసార్లు చెప్పడం జ్ఞాపకమొచ్చింది. తన చుట్టూ గొప్ప ఆశయాలూ, కోరికలూ అనే సన్నని దారాలతో ఒక గూటిని నిర్మించుకుని, చివరకు అందులోంచి బయటికి వెళ్ళే దారి తెలియక తన వ్యక్తిత్వాన్ని ఆ గూటికి బలి చేసే సాలెపురుగు లాటిది కొందరి స్వభావం.

రైలు వేగం హెచ్చింది. నాకు చిన్న మగత కమ్మింది. కళ్ళు మూశాను. చిన్న కునుకు పట్టినట్లుంది. అందులో ఒక కల కూడా వచ్చింది. ఆ కలలో కామాక్షమ్మ గారు కన్పించారు. ఆవిడ ఏదో చెప్పబోతోంది. "మీ కొక ఆశ్చర్యం కలిగించే విషయం చెప్పనా.." అంటోంది. రైలు కుదుపుకు మెలకువ వచ్చింది. ఆమె జీవితమే ఒక ఆశ్చర్యకరమైన విషయం. ఆమె యింట్లో వంటలక్కగా వున్నామె, ఆమె చెల్లెలని తెలియడం కన్నా ఆశ్చర్యమేముంది. రైలు బెజవాడ చేరుకుంది. ●

వారఫలం

14-4-1967 శుక్రవారం మొదలు 20-4-1967 గురువారం వరకు.

మేషం భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. వారం మధ్యలో సాహసంతో కూడిన వ్యవహారాలు కూడా లాభించ గలవు. రాజకీయ వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది. సంతోష కరమైన వార్తలను వింటారు.

వృషభం: వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. సమయానికి యేదోఒకవిధంగా డబ్బు చేతికివస్తుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిధునం: ప్రయత్నించిన పనులకు ఆటంకాలు రావడం అనుకొని వ్యవహారాలు నెరవేరడం వంటి సంఘటనలు జరుగుతాయి. నూతన వ్యాపారాలు శ్రమ మీద ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవంబాగా ఉంటుంది. సాంఘిక వ్యవహారాల్లో మీకృషి రాణించ గలదు.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. బంధుమిత్రులను కలుసు కొంటారు.

కర్కాటకం: వారం ప్రారంభంలో అన్ని వ్యవహారాల్లోనూ శ్రమ పొందవలసి వస్తుంది. అధిక వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. వారం ఆఖరులో మంచి పరిస్థితి యేర్పడు తుంది. వృత్తిలో నూతన వకాశాలు లభిస్తాయి. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభించగలదు.

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

సింహం: వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. వారం మధ్యలో ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. అధిక వ్యయం జరుగుతుంది.

కన్య: భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల కంటే మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. వృత్తిలో అనుకూలమైన మార్పులు వస్తాయి. ప్రయాణాలు కొంచెం శ్రమమీద ఫలిస్తాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు.

స్త్రీలకు— చిన్న అనారోగ్యం చేయ వచ్చును. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

తుల వారం ప్రారంభంలో మీ కార్యక్రమాలు బాగా ఉండవు కాని, తరువాత ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తిలో ప్రయోజనం గల సంభాషణలను జరుప గలరు. కోర్టు వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. అనుకూల వర్తమాను వింటారు.

వృశ్చికం: వ్యాపారంలో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసంచేస్తారు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం తగదు. వారం మధ్యలో అనుకూల పరిస్థితులు యేర్పడ తాయి. కావలసిన డబ్బు సమయానికి అందు తుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో భేదాభిప్రాయాలు రావచ్చును. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

ధనుస్సు వృత్తివ్యాపారాల్లో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. రావలసిన డబ్బు మీద ఆధారపడి యితరులకు వాగ్దానాలు చేయడ తగదు. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగు తుంది. వారం ఆఖరులో చికాకులు యేర్పడతాయి. ఆందోళన కలుగుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం వ్యాపారంలో క్రొత్తవారి పోటీని యెదుర్కోవలసి వస్తుంది. వృత్తిరీత్యా చేసే ప్రయాణాలు శ్రమమీద ఫలించ గలవు. ఉద్యోగంలో మెప్పుకురాని కార్యభారాన్ని వహిస్తారు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు బాగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

కుంభం: ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాలవల్ల మున్ముందు కూడా తగిన ఉపయోగం ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు కొంతవరకు లాభిస్తాయి. వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. సాహిత్య కళారంగాల్లో మీకృషి రాణించ గలదు. ప్రయాణాలు ప్రోత్సాహ కరంగా ఉంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. విలాస వస్తువులు కొంటారు.

మీనం కొన్నివ్యవహారాల్లో మీమంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. ఉద్యోగంలో గౌరవంబాగా ఉంటుంది. మిత్రులకు సహాయం చేస్తారు.


స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. సంతానానికి సౌభాగ్యసంతోషాలు లభిస్తాయి.

—మహేష్

చౌక
+
మన్నిక
=
జెన్సోలిన్
రంగు

జెన్సోలిన్ ప్లాస్టిక్ వాల్ ఫినిష్ ధర తక్కువే అయినా అనేక రంగులలో, అతి అందమిచ్చే శ్రేష్ఠమైన రంగు.

జెన్సోలిన్ సింథెటిక్ ఎనామెల్ క్విక్ డ్రైయింగ్ ప్రకాశవంతంచేసి క్రొత్తదనంచేకూరుస్తుంది. అనేక అందమైన రంగులనుంచి మీకు వచ్చినదానిని ఎన్నుకోవచ్చు.



ఉత్పత్తిదారులు: జెన్సన్ & నికల్సన్ ఎక్కువగా అమ్ముడవుతున్న రోబియాలక్ ఉత్పత్తిదారులు!

జరిగిన కథ

రామదాసును హత్యచేసి ఆయన దాచుకొన్న దంతా ఎవరో దోచుకు పోయారు. అంత్యక్రితమే సత్యమూర్తితో తన కథ కొంత చెప్పారు. రామదాసు ప్రకాశం తన సుగర్ ఫ్యాక్టరీలో సత్యమూర్తికి ఉద్యోగం ఇచ్చాడు. ఆ చుట్టుప్రక్కల ప్రకాశానికి చాల పరపతి వుంది. అతనికి దామోదరం నమ్మినబంటు. సత్యమూర్తి భానుమతి పరస్పరం ఆకర్షించుకున్నారు. భానుమతిని తనకొడుక్కిచ్చి పెళ్ళిచేయాలనుకొన్న దామోదరం ప్లాను తారుమారై ప్రకాశం ఉచ్చులో బిగుసుకుపోయింది!

24

రామవరం అంతా చాలా కోలాహలంగా వుంది.


ఆ రోజు జూలై పధ్నాల్గవ తేదీ. ఆ రాత్రే రెండు పెళ్ళిళ్ళు జరుగుతున్నాయి. ఒకటి సత్యమూర్తికీ, భానుమతికీ జరుగుతోంది. మరొకటి ప్రకాశానికీ, సత్యమూర్తి చెల్లెలు కళ్యాణికీ జరుగుతోంది.

అన్నివిధాలా గొప్పవాడైన ప్రకాశం యొక్క వివాహానికి హాజరవటానికి, బంధుమిత్రులూ ఆచుట్టుప్రక్కల వూళ్ళలోని నాయకు లనేకులూ వచ్చారు. సగం వూరు పందిళ్ళు వేశారు. అన్నదానం ఆగకుండా ఆ రోజంతా జరుగుతోంది. ఇద్దరు మంత్రులు కూడా, హైదరాబాదు నుంచి వచ్చారు.

బదిరీ, రంగారావు వూపిరి సలపకుండా తిరుగుతున్నారు. అనంతరావుగారూ, కూర్మనాథస్వామిగారూ, జగ్గారావుగారూ తమకు తోచిన పనుల్లో చేస్తున్నారు, పెళ్ళి ఏర్పాట్లలో. కుమారస్వామీ, సూర్యం కూడా వడ్డనలలోనూ, వివాహ మండపాన్ని అలంకరించడంలోనూ తోడ్పడుతున్నారు. ఇన్‌స్పెక్టరు రజాక్, మంత్రిగార్లకు సదుపాయం చేస్తున్నాడు.

సుబ్బయ్యగారు, తెలియని వాళ్ళందరికి దామోదరం యొక్క దుర్మార్గాన్ని వర్ణించి చెప్తున్నారు. ప్రొఫెసరు గోపాలరావుగారు కొందరితో అటంబాంబు గురించి, తను చేసిన రిసెర్చి చెప్తున్నారు.

ఆ కోలాహలమంతా ఇతరులకు వదిలేసి, తన గదిలో ఒక్కర్తె కూచుని ఆలోచిస్తోంది భానుమతి. గతం అంతా ఎంతగా తల్చుకున్నా అందులోని ఆశ్చర్యం తరగటం లేదు. అన్నిటి కన్నా విశేషమేమిటంటే, ఏ ప్రకాశం చాలా దుర్మార్గుడని అనుకుందో అతనిలో అనేకసుగుణాల గనిని చూస్తోంది.



(సీరియల్)

రంగధామ్

అతని వల్ల ఎంతమంది ఉపకారం పొందుతున్నారో లెక్కలేదు. ఎన్ని సంస్థలకు దానం చేస్తున్నాడో, అతనికీ తెలియదు. రాజకీయ నాయకుడి జీవితం ప్రజలకు ఏవిధంగా అంకిత మౌతుందో చూస్తూంటే అద్భుతంగా వుంది. తెల్లవారింది మొదలుకొని, అతని వద్దకు ఎడతెగకుండా జనం వచ్చి, తమ తమ కష్టాల్ని చెప్పుకుంటూంటారు. మునుపు ప్రకాశాన్ని కలుసుకోవాలంటే జనం ఎంతోసేపు తలుపు దగ్గర వుండాలిసి వచ్చేది. దామోదరం ఆజ్ఞలేనిదే ప్రకాశం వద్దకెవర్నీ పంపడానికి వీలులేదు. ఇప్పుడలాకాదు, ప్రతివారూ అతని వద్దకు వెళ్ళవచ్చు. తమ కష్టాల్ని చెప్పుకోవచ్చు. తన వద్దకు వచ్చిన ఏ వ్యక్తినైనా సరే అతని కష్టం తెలుసుకుని, ఏదో విధంగా అతనికి సాయం చెయ్యందే మరొక పని చెయ్యనని నిశ్చయించుకున్నాడు. భానుమతికి ప్రకాశంలో వచ్చిన మార్పుకు ఎంతో ఆనందం కలిగింది. "చెల్లీ! ఇన్నాళ్ళూ నేను ప్రజానాయకుడినని అనుకున్నాను. ఇప్పుడు ప్రజాసేవకుడి ననుకుంటున్నాను." అని తనతో అన్నప్పుడు ఆమె హృదయం సంతోషంతో పొంగిపోయింది.

"ఒక్కర్తెవీ కూచుని ఏమిటాలోచిస్తున్నావ్?" అంటూ ఉమ ఆ గదిలోకి ప్రవేశించింది. భానుమతి చిరునవ్వు నవ్వింది.

"వచ్చిన వాళ్ళందరికీ జవాబులు చెప్పలేక నా ప్రాణం పోతోంది. ఇంటి యజమానురాలివి ఇక్కడ కూచుని పరాకు చిత్తగిస్తున్నావు. ఈ పల్లెటూళ్ళ వాళ్ళతో నా తల వాచిపోతోంది. నేను వచ్చి రెండు రోజులైంది. రేపు పదిహేను, ఎల్లుండి పదహారు. పదహారో తారీఖుకి నేను మద్రాస్ వెళ్ళాలి." అని అంటూంటే భానుమతికి చటుక్కున ఏదో స్ఫురించింది.

"ఇవాళ పధ్నాలుగు!" అని లేచినుల్చుంది. ఉమ చెయ్యి పట్టుకుని, "ఉమా! నాకో చిన్న సాయం చెయ్యాలి. మనిద్దరం ఒకసారి పోస్టాఫీసుకు వెళ్దాం. ఇప్పుడు రెండు గంటలైంది. ఒకగంట అక్కడ గడుపుదాం. మనియార్డరు పంపే రోజివాళే." అంది భానుమతి.

"బాగుంది. పెళ్ళికూతురు అలా తిరగొచ్చా? చూచిన వాళ్ళందరూ ఏమనుకుంటారు?" అంది.

"ఫరవా లేదులే. పెరటి దారిని ఎవరికీ కన్పించకుండా వెళ్దాం. పోస్టుమాష్టరుగారు చాలా మంచివారు. పద. పద. ఆలస్యమవుతోంది." అని గబగబ ఉమ చెయ్యి పట్టుకుని, తనతో పెరటి వైపు లాక్కువెళ్ళింది.

పోస్టుమాష్టరు సులేమాన్‌గారు భానుమతిని చూడగానే మర్యాదగా ఆహ్వానించారు. ఆమె అతనికి నమస్కరించింది. ఆయన ప్రతి నమస్కారం చేసి, "ఏమమ్మా, నీకు కావలిసిన సమాచారం ఇంకా దొరుకలేదా?" అని చిరునవ్వు నవ్వుతూ అడిగాడు.

"లేదండీ. అందుకే వచ్చాను. ఎలాగైనా తెలుసుకోవాలని వచ్చాను. కొద్దిసేపు చూచి వెళ్ళిపోతాం."

"అలాగే నమ్మా. ఆమె నీ స్నేహితురాలా?"

"అవునండి."

"నీతో విశాఖపట్నం నుండి వచ్చిందా"

"అవును."

"మీ యిద్దరూ మా యింట్లో కూచోండి. మీకు కావలిసిన మనియార్డరు రాగానే, చెప్తాను." అని సులేమాన్‌గారు వారిద్దరిని తన యింట్లోకి తీసికెళ్ళి కూచో పెట్టారు. ఉమ, భానుమతితో "మాష్టారితో నీ కింతకు ముందు పరిచయం వున్నట్లుంది." అంది, మెల్లిగా. భానుమతి, "అవును మునుపొకసారి ఇలాగే ఈ రహస్యం కనుక్కోవాలని వచ్చాను, కాని నిష్ప్రయోజనమైపోయింది." అని చెప్పింది.

పోస్టు జవాన్లిద్దరూ వచ్చి గుమస్తాతో మాట్లాడుతున్నారు. పోస్టుమాష్టరుగారు మనియార్డర్లు తీసుకునే గుమస్తాతో "ఆ విశాఖపట్నం మనియార్డరు ప్రొద్దుటి నుంచి రాలేదా." అని అడిగారు.

"రాలేదు" అన్నాడు మరెవరికో మనియార్డరు రశీదు రాస్తున్న ఆ గుమస్తా ఒకసారి తలెత్తి చూసి.

మధ్యాహ్నం రెండున్నర గంటలైంది. పోస్టు జవాన్లు ఒకరొకరే తిరిగి వస్తున్నారు. పోస్టాఫీసుకు మనియార్డర్లు కట్టడానికీ, రిజిస్ట్రేషనులు చెయ్యడానికీ జనం

వస్తున్నారు, పోతున్నారు. ఇంతలో సత్యమూర్తి గొంతుక వినిపించింది భానుమతికి.

"మేష్టారూ, భానుమతి ఇక్కడికి వచ్చిందా?" అని ఆత్రుతతో అడుగుతున్నాడు. సులేమాన్‌గారు చిరునవ్వుతో, తనుకూర్చున్న కుర్చీ వెనకాల వున్న తెరను చూపించి, "ఆమె రాకుండా వుంటుందా?" అన్నారు. సత్యమూర్తి నిట్టూర్చాడు. "బ్రతికాం ఆమె కోసం అందరం వెతుకుతున్నాం. అయితే ఇంతవరకూ మనియార్డరు రాలేదన్నమాట.' అన్నాడు.

"అవును." అన్నారు సులేమాన్‌గారు.

సత్యమూర్తి పోస్టాఫీసు వరండా మీద పచార్లు చెయ్యనారంభించారు. పది నిమిషాలు గడవగానే అతనికి ఏదో హఠాత్తుగా తోచింది. వెంటనే, పోస్టుమాష్టరు గారి చెవిలో ఏదో చెప్పారు. అది విని సులేమాన్ గారు తల వూచారు. వెంటనే సత్యమూర్తి బయటికి వెళ్ళిపోయారు. పోస్టుమాష్టరు గారు మనియార్డరు గుమస్తా కేసి చూశారు. అతను గడియారం వైపు చూశాడు. మూడు గంటలకూ, పది నిముషాలుంది.

ఉమా, భానుమతీ ఇద్దరూ ఒకరి ప్రక్కన ఒకరు కూచుని ఆలోచిస్తున్నారు. పోస్టాఫీసుకు ఎవరైన కొత్త వ్యక్తి వచ్చిన అలికిడైతే ఆశతో చూస్తున్నారు. వారి మనస్సులలో అనేక రకాలైన ఆలోచనలు పరిగెడుతున్నాయి. తను ఈ రహస్యం కనుక్కోలేకపోతే చాలా బాధగా వుంటుందనుకుంది భానుమతి. ఆ పంపుతున్న వ్యక్తి, ఈ విషయాన్ని అంత రహస్యంగా ఎందుకుంచాలి? అసుగడుక్కి తన జీవితంలో అనుకోని సంఘటన లెదురవుతున్నాయి. కామదసుగారు తన కన్నతండ్రి యని తెలియటం, ప్రకాశం తన అన్న అని తెలియడం, చాలా ఆశ్చర్యకరమైన సంఘటనలు. ఇప్పుడిక ఎవరు తటస్థిస్తారో? తను ఎరుగున్న వ్యక్తులందరూ కాదని తెలిసిపోయింది. ఎవరో కొత్త వ్యక్తి కవాలి. ఎవరో?

"మనియార్డ రొకటుంది తీసుకుంటారా?"

ఆ గొంతుక వినగానే ఉమా, భానుమతి, ఇద్దరూ తృళ్ళిపడ్డారు. ఒకరి ముహాలొకరు చూసుకున్నారు.

"ఎక్కడికి" అని అడిగారు సులేమాన్ గారు.

"విశాఖపట్నం!" అన్నాడు గుమస్తా.

"పేరు?" అని అడిగారు.


"భానుమతి!" అని జవాబు చెప్తాడు గుమస్తా.

ఒక్కక్షణంలో తెర తొలగించుకుని భానుమతీ, ఉమా, లోపల్నుండి బయటకు వచ్చి, వరండాలోకి పరిగెత్తారు. అక్కడ మనియార్డరు కౌంటరు దగ్గర నిల్చునివున్న వ్యక్తిని చూడగానే, "మేష్టారూ!" అంటూ భానుమతి అరిచింది.

చిరునవ్వు నవ్వుతూ ఎదురుగా నిల్చుని వున్న అనంతరావుగారిని చూసి ఉమ, "మీరా?" అంది ఆశ్చర్యానందంతో.

"మమ్మల్ని చాలా ఆందోళనలో పెట్టేశారు." అంటూ కౌంటర్ వెనకాల వున్న ఒక బీరువా చాటు నుంచి బయటపడ్డ సత్యమూర్తి అన్నాడు. తను పోస్టాఫీసులో కన్పిస్తే, ఆ వచ్చే వ్యక్తి రాడేమోనని, బైటకు వెళ్ళిపోయి, పక్కగా వున్న మరొక ద్వారం నుండి వచ్చి, కౌంటర్ దగ్గర బీరువా వెనకాల నిల్చుని వున్నాడు.

"అవును. ఇంతకాలం ఈ విషయం బైటపెట్టకపోవడానికి చాలా కారణాలు వున్నాయి." అని అనంతరావుగారు అంటూంటే సులేమాన్‌గారు వాళ్ళ దగ్గరికి వచ్చి, "నాకు ఈ విషయం తెలిసినప్పటికీ,



మీకు చెప్పేందుకు విచారిస్తున్నాను. కారణాలు ఆయన చెప్తారు. మీరంతా మా యింట్లోకి రండి. కొద్దిసేపు మాట్లాడుకుందాం." అని వాళ్లనందర్నీ తన యింట్లోకి ఆహ్వానించాడు.

లోపల గదిలో అందరూ కూర్చున్నాక సులేమాన్‌గారి కూతురు ఫతీమా అందరికీ టీ తీసుకువచ్చి ఇచ్చింది. అందరూ అనంతరావుగారి వైపు ఆత్రుతతో చూడసాగారు. ఆయన, "ఈ విషయంలో నాకు పూర్తి సహకారం యిచ్చిన సులేమాన్ భాయికి నా కృతజ్ఞత తెల్పుకుంటున్నాను. అన్నారు.

"మీకు ఈ విషయం తెలుసునని నాకు తెలిసి వుంటే మిమ్మల్ని వదిలిపెట్టే వాడిని కాను." అన్నాడు సత్యమూర్తి, సులేమాన్‌తో.

బయట ప్రకాశం గొంతుక విన్పించింది. సులేమాన్‌గారు వెళ్లి అతని తీసుకువచ్చారు. అతను, "బాగుంది. మీరంతా ఇక్కడున్నారేమిటి? అందరూ మీ కోసం వెదుకుతున్నారు." అన్నాడతను.

"చాలా ముఖ్యమైన విషయం మాట్లాడుతున్నాం. నువ్వు కూడా వినాలి కూర్చో! చెప్పండి మాష్టారూ మొదటి నుండీ ఈ మనియార్డరు మీరే పంపుతున్నారా? దానికి కారణమేమిటి?"

అనంతరావుగారు అందరి వైపూ చూశారు. అందరి మొహాలలోనూ ఆసక్తి, ఆత్రుతా కన్పిస్తున్నాయి.

"రామదాసూ నేనూ బాల్యస్నేహితులం. అతనూ నేనూ ఒకే స్కూల్లో చదువుకున్నాం. తరువాత నేను కాలేజీ చదువుకు ఈ వూరు వచ్చేశాను. మళ్లీ కొన్నేళ్ల తరువాత కలుసుకున్నాం విశాఖపట్టణంలో. అప్పుడు అతను రామవరంలో వుంటూండే వాడు. దామోదరం, అతనూ మొదట్లో చాలా స్నేహంగా వుండేవారు. నేను కాలేజీలో లెక్చరరు చేరిన మొదటిరోజుల్లో ఒక దుస్సంఘటన జరిగింది. ఒక విద్యార్థి ఏవేవో కారణాల వలన ఆత్మహత్య చేసుకొని తను రాసిన ఆఖరి వుత్తరంలో, నేను ఆమె ప్రేమను తిరస్కరించడం కూడా ఒక కారణమంది. అది తెలియగానే కాలేజీ కమిటీ పెద్దలంతా, నా నడవడిక మంచిది కాదనీ, కాలేజీ లెక్చరరు ఉద్యోగానికి అనర్హుడననీ తీర్మానించారు. ఆ సమయంలో రామదాసు విశాఖపట్నం రావడం అతనికీ విషయం తెలియడం జరిగింది. అతను చాలా విచారించి వెంటనే, దామోదరం ద్వారా కొందరు పెద్దల్ని పట్టుకుని, కమిటీ పెద్దలలో వున్న అపోహను తొలగించడమే కాకుండా, ఆ తీర్మానం రద్దు చేయించారు. అందుకు చాలా డబ్బు ఖర్చు పెట్టాడని కూడ తెలుసుకున్నాను. అప్పటినుండీ అతనంటే నాకెంతో కృతజ్ఞతా భావం కలిగింది. తరువాత అప్పుడప్పుడు కలుస్తూండే వాళ్లం. ఆ రోజుల్లోనే, అతను పెదబాబుగారి కూతుర్ని ప్రేమించడం ప్రకాశం పుట్టడం జరిగింది. అప్పుడే రామదాసు, అందరికీ విరోధి అయ్యాడు. అప్పుడే దామోదరంతో అతని స్నేహమల్లా విరోధంగా మారింది. తరువాత రామదాసు, ఆమెతో కలిసి అదృశ్యమయ్యాడు. మళ్లీ నేనతన్ని కలుసుకోలేదు. చాలాకాలం తరువాత అతను మళ్లీ విశాఖపట్నం రావడం, అతన్ని హత్య చెయ్యడం అన్నీ నాకు తెలియకుండానే జరిగాయి."

"అయితే మరి భానుమతి విషయం మీకెలా తెలిసింది?" అని ఉరు అడిగింది.

"అదే చెప్తున్నాను విను. ఒకనాడు సత్యమూర్తి మన యింటికి తను రామవరం ఉద్యోగానికి వచ్చేముందు రోజు, కొంత డబ్బు కావాలని, వచ్చి కొద్దిసేపు మాట్లాడి వెళ్లిపోయాడు. అతను వెళ్లాక సోఫా మీద, అతను మర్చిపోయిన ఒక కవరుంది. నేను కుతూహలం కొద్దీ ఆ కవరు విప్పి అందులోని విషయాలు చదివాను. అది రామదాసుగారు, భానుమతి గురించి వివరాలన్నీ వ్రాసి తను ఆమె కోసం దాచిన డబ్బును ఆమెకు ప్రతినెల వంద రూపాయల చొప్పున అందజెయ్యమని రాశారు. అప్పుడు ఈ మనియార్డరు ప్రతినెల పంపించాలని నిశ్చయించుకున్నాను. అది సత్యమూర్తి పంపినట్లుగానే వుండాలని రామవరం నుండి పంపించే ఏర్పాటు చేశాను. తరువాత దామోదరం ఎప్పుడైతే ఈ విషయంలో కలుగజేసుకున్నాడో, అప్పుడు ఈ విషయం ఎవరికీ తెలియనివ్వకూడదనే నిర్ణయానికి వచ్చాను. రామదాసు హత్యా నేరం బయటపడే వరకూ దీనిని బయట పెట్టకూడదని, నిశ్చయించుకున్నాను. రజాక్ తెలివితేటల వలనా, భానుమతి సహకారం వలన, ఆయన హత్యా వృత్తాంతం బయటపడింది.

ప్రకాశం, "ఈ మనియార్డరు గురించి నాతో దామోదరం ఒకటి రెండు సార్లు అన్నాడు ఇది నేను పంపిస్తున్నానేమోనని అపోహపడ్డాడు. నేను కాదని చెప్పాను. మీరు ఇందులో చాలా తెలివిగా వ్యవహరించారు. మీరిది పంపడంవల్ల భానుమతి చదువు కొనసాగింది" అన్నాడు.

సత్యమూర్తి, "ఇన్నివిధాలా మాష్టారి మేలు మరిచిపోలేం నిజంగా మాష్టారు విజ్ఞానానికీ, విద్యకూ ఒక చిహ్నం. దామోదరం లాంటి దుర్మార్గుల్ని హతమార్చటానికీ, భానుమతి లాంటి యువతులు వివేకవంతులవడానికీ, ప్రకాశంలాంటి ఉద్రేకపరులకు సరియైన మార్గం బోధించడానికీ, నిజంగా మాష్టారి మంచితనమే కారణం. అది విద్యకూ, విజ్ఞానానికీ గల సత్ప్రయోజనం. మనలాంటి యువకులకు ఇటువంటి వ్యక్తులు తోవ చూపించడంవల్ల దేశం బాగుపడుతుంది."

భానుమతి, "నిజమే మాష్టారూ. మీరు నన్నన్నివిధాలా ఆదుకొని అంధకారమయమైన నా జీవితంలో వెలుగు చూపించారు. మీకు నా కృతజ్ఞతను తెలియజెర్చుకోవడం తప్పా ఏమీ చెయ్యలేను.

"మా కుటుంబానికి మీరు చేసిన మేలు ఎన్నడూ మరువరానిది. దామోదరం విషయంలో సరియైనసమయంలో నాకళ్లు తెరిపించారు. లేకపోతే నేనూ, భానుమతి సర్వనాశనం అయ్యేవాళ్లం." అన్నాడు ప్రకాశం.

సత్యమూర్తి, భానుమతి, ప్రకాశం అందరూ అనంతరావుగారి దగ్గరగా వచ్చి, "మీ మేలు మర్చిపోలేం అని అంటూంటే అనంతరావుగారు ఆనందంతో, "అది నా విధి. మీరంతా యువతీయువకులు. మీకు సరైన త్రోవ చూపించవలసిన బాధ్యత మా మీద వుంది. దామోదరం లాంటి దుర్మార్గుల ప్రభావంలో పడి, మంచివాళ్లు కూడ, అవినీతి పరులయ్యారు. అందుకే దేశంలో అనేక అక్రమాలు జరుగుతున్నాయి. మీలాంటి నాయకులంతా తాము నాయకులం కాదనీ, సేవకులమనీ అనుకుంటే దేశం తప్పక బాగుపడుతుంది. మన 'జాతిపిత' ఆదేశాలెప్పుడూ మనల్ని కాపాడుతూంటాయి. మనుషులు దుర్మార్గం యొక్క ప్రభావాన్నుండి బయటపడి, వారిలోని మంచితనం మేల్కొన్నప్పుడే దేశం ముందుకు పోతుంది. ఇక నుండి మీరంతా మహాత్ముని అడుగుజాడల్లో నడుస్తారని ఆశిస్తున్నాను. మనది పవిత్రమైన భారతదేశం. శాంతికీ అహింసకూ పుట్టినిల్లు. దేశభక్తి గల ప్రతి యువతీయువకుడూ దేశంలో మంచితనం కలకాలం నిలిచేటట్లు కృషి చెయ్యాలి. విజ్ఞానం అందరికీ ఎప్పుడూ

తోడ్పడుతారని. మీకు నా ఆశీర్వాద బలం అండగా వుంటుంది. కలకాలం వర్ధిల్లండి." అన్నాడు.

అందరూ కృతజ్ఞతతో ఆయనకు నమస్కరించారు.

వివాహాలు రెండూ జయప్రదంగా ముగిసాయి. వధూవరులూ, అనంతరావు గారూ తిరుపతి కొండకు బయల్దేరారు, స్వామి దర్శనానికి. అందరి మనసులూ, తాము ఇలా కలుసుకోవడం భగవత్సంకల్పం అనే భావనతో నిండిపోయాయి! అనంతరావుగారు ప్రకాశాన్ని కొండమీద ప్రమాదంనుండి రక్షించడంతో, ప్రకాశంలో మార్పు రావటానికి అవకాశాన్నిచ్చింది. అంతవరకూ అతని హృదయాన్ని అజ్ఞానపు మత్తు ఆవహించి, దామోదరం యొక్క దుర్మార్గాన్ని తెలుసుకోనీకుండా చేసింది.

తెల్లవారు జామున సుప్రభాత సమయానికి అందరూ తిరుమల చేరుకున్నారు. వీరంతా కార్లు దిగేసరికి, ఆలయంలోంచి

"కౌసల్యా సుప్రజ రామా, పూర్వాసంధ్యా ప్రవర్తతే!

ఉత్తిష్ఠ నరశార్దూలా కర్తవ్యం దైవమాహ్నికమ్."

అని సుప్రభాతం ప్రారంభమైంది. భక్తిశ్రద్ధలతో అందరూ వినసాగారు. కళ్యాణి, తన జీవితానికి ఆనంద సుప్రభాతం అనుకుంది. భానుమతి, తన జీవితంలో మహోన్నత కార్యసాధనకి మేలుకొలుపుగా భావించింది.

సత్యమూర్తి, అది జీవిత పరమార్థం తెలిపే మేలుకొలుపని, భగవంతుడు అందరిలోనూ వున్నాడని, ఆయన మేల్కొనే దాకా మానవుడు అజ్ఞాన నిద్రలోనే వుంటాడని అనుకున్నాడు. అనంతరావుగారి మనసులో భగవంతుని విరాట్స్వరూపం గోచరించింది.

"స్వామీ, పవిత్రమైన నీ భక్తి ఎవరి హృదయాన్ని ఆక్రమిస్తుందో, వాడికి ఈ తుచ్ఛమైన ప్రాపంచిక సుఖాల మీద ఇచ్ఛ పోతుంది.

ఇంక, జీవితమంతా ఇక భగవత్సేవలో గడపాలనిపించింది. అందరూ ముక్తకంఠంతో సుప్రభాతం చదువ నారంభించారు.

(అయిపోయింది)



వరుణదేవుడు కరుణించాడు.

ఇంటికెదురుగా నున్న రావిచెట్టుకొమ్మ మీద కాకి గూడుంది. కాకి టప, టప రెక్కలల్లార్చి మేతకోసం ఆకులమధ్య చూసుకుంటూ ఎగిరి పోయింది.

ఇంటి వరండాలో సీతారామయ్య పడక కుర్చీలో కుర్చొన్నాడు. చలిగాలికి వెచ్చగా శాలువ కప్పుకున్నాడు.

గూడు నుండి ఎగిరి పోతున్న కాకిని కళ్ళార్పకుండా చూశాడు సీతారామయ్య.

వారం రోజులుగా విడవకుండా కురుస్తున్న వర్షం ఆగిపోయింది.

సీతారామయ్యకు కూడా కాకిలా ఒక్కసారి రెక్కలల్లార్చుకోవాలని పించింది. పడక కుర్చీ నుండి లేచి ఒళ్ళు విరిచించు కొని "రామా! పరంధామా" అనుకుంటూ రెండు అరచేతులు రుద్దుకొని, వెచ్చగా ముఖం తుడుచు కున్నాడు.

సూర్యుడు కూడ దయతలచినట్టు న్నాడు. వారం రోజుల తరువాత విశ్రమేల్కొన్నా చురుగ్గానే వున్నాడు.

సీతారామయ్య వరండా ముందు భాగంలో ఎప్పుడో వేసిన ఐకట్టే, రెండు పూల మొక్కలు కళకళలాడుతూ కని పించాయి. మెల్లగా వీస్తున్న గాలికి తల లూపుకుంటూ ఒకటితో నొకటి నాటి భాషలో మాట్లాడు కొంటున్నట్టు అగు పించాయి.

సీతారామయ్య దృష్టి పూల మొక్కల మీద నుండి వీధివైపు మరలింది.

వారం రోజులుగా నిర్మానుష్యంగా వున్న వీధి జన సందోహంగా వుంది. వీధి సందడిగా వుంది. ప్రజలు జాగ్రత్తగా చూసుకుంటూ వెళ్తున్నట్టు కనిపించారు సీతారామయ్యకు. వెంటనే ఎందుకో నవ్వు వచ్చిం దతనికి.

ఆ వీధినే వెళ్తున్న విద్యార్థుల గుంపు కంట బడింది. వారిని చూడగానే తన కనిష్ట కుమారుడు సూర్యనారాయణ జ్ఞప్తి కొచ్చాడు. ప్రొద్దునగా కాఫీ త్రాగి వెళ్లినవాడు యింకా యింటికిరాలేదు. ఎక్కడ తిరుగుతున్నాడో ఏమో? — అతని మనస్సు ఆలోచిస్తూంది.

ఆ రోజు జూలై నెల మొదటివారంలో ఒకే రోజు. సీతారామయ్య వుపాధ్యాయ వృత్తిలో నున్న రోజుల్లో యీ వారాన్నే 'స్టూడెంట్స్ వీక్' అనేవాడు తోటి సహాధ్యాయులతో.

స్కూళ్ళు తెరిచారు. కాలేజీ కూడ తెరిచారు.

వరండాలో చలిగాలికి ఎక్కువసేపు నిల బడలేక లోపలికి వెళ్లి పడక కుర్చీలో పడుకున్నాడు శాలువ కప్పుకొని.

కుమారుని రాకకై నిరీక్షిస్తుంటే అతని మనస్సు గతంవైపు దారి తీసింది.

సీతారామయ్య ఉపాధ్యాయ వృత్తి నుండి విరమించి రెండేళ్లు దాటుతోంది. అతనికి ముగ్గురు కొడుకులు, ఒక్క కూతురు. సూర్యనారాయణ కడపటివాడు. నారాయణకు అయిదో ఏడు వచ్చేసరికి సీతారామయ్యకు భార్యా వియోగం కలి

గింది. ఆనాటి నుండి నేటివరకు తానే తల్లిగా మారి, తండ్రిగా తన ధర్మాన్ని నిర్వర్తిస్తూనే, పెంచి పెద్ద చేశాడు తన బిడ్డల్ని.

సీతారామయ్య అంటే యీ రోజుకు ఆ వూరిలో గౌరవం వుంది. ఆపేక్షా వుంది. అతని భార్య బ్రతికివున్న రోజుల్లో తన శక్తి మేరకు కొందరు విద్యార్థులకు వుచితంగా భోజనం పెట్టి విద్య చెప్పాడు. కొందరికి ఫీజు తీసుకోకుండానే ట్యూషన్ చెప్పాడు. అతని వలన బాగుపడిన వారెందరో వున్నారు. అతని వద్ద చదువుకున్నవారు పెద్ద వుద్యోగాల్లో కూడా వున్నారు. వారు ఎప్పుడయినా కనుపించి, తమను తామే ఎరుకపరచుకొని కృతజ్ఞతా భావం వెలిబుచ్చి పోతుండేవారు. సీతారామయ్యకు ఆ రోజు పరమానందం. ఉపాధ్యాయునికి అంతకన్న కోరదగినదేమీ లేదని అనుకొనేవాడు.

పెద్ద కొడుకు శేఖరం ఎం. ఏ. పాసయి బొంబాయిలో ఏదో ప్రయివేటు కంపెనీలో పని చేస్తున్నాడు. బాగా సంపాదిస్తున్నాడు. అతనికి రెండేళ్ల క్రితమే వివాహమయింది. భార్యతో పాటు అక్కడే వుంటున్నాడు.

రెండవ కొడుకు శ్రీధరం. బి. ఇ. పాసయ్యి హైదరాబాదులో పని చేస్తున్నాడు.

సీతారామయ్యకున్న ఆస్తి పెద్దకొడుకు లిద్దరి చదువుతో హరించి పోయింది.

కూతురి పెళ్లికి వూరిలోని ధనికు లందరు సహాయం చేశారు. అనుకోకుండానే పెద్ద సంబంధం కుదరడం, సహాయం అందడం సీతారామయ్యకు ధైర్యం, ఆశ్చర్యము, ఆనందం ఒక్కసారిగా కలిగాయి. కూతురి పెళ్లి మహా వైభవంగా జరిపించాడు. అతనికి ఒక్కటే బాధ. ఇన్ని సంతోషాలకు కారణమయిన యిల్లాలు లేని లోపమే! కాని తనబాధను ఎక్కడా వ్యక్తం చేయలేదు. కూతుర్ని సలక్షణంగా, సగౌరవంగా అత్తగారింటికి పంపాడు.

సూర్యనారాయణ బయోలాజి గ్రూపుతో పి. యు. సి. మొదటి శ్రేణిలో పాసు అయ్యాడు.

ఇద్దరు కొడుకులు రెండు చేతులా ఆర్జిస్తున్నా, సీతారామయ్యకు యిరవై రూపాయల పెన్షన్‌మీద ఆధారపడటం కన్న గత్యంతరం లేకపోయింది. తండ్రి, కర్తవ్యాన్ని నిర్వర్తించాననే తృప్తి మాత్రం మిగిలిందతనికి.

* * *

రెండు రోజులు చలి వాతావరణంలో గడిచి పోయాయి.

ఉదయం పది గంటలయింది.

సూర్యనారాయణ వంట చేస్తున్నాడు. వంట చేయడం అతనికేమీ క్రొత్త విద్య కాదు. సూర్యనారాయణ అన్ని పరిస్థితులకు అనుకూల వ్యక్తిగా పెరిగాడు. ఆ నేర్పు సీతారామయ్య తీర్పులోనే వుంది.

వరండాలో పడక కుర్చీలో పడుకొని ఆలోచనలో మునిగిపోయి వున్నాడు సీతారామయ్య.

ఇంటిముందున్న కాంపౌండు గోడ అక్కడక్కడ పడిపోను నామ మాత్రంగా, యింటి కాపుగా నిలబడివుంది. ఇటీవలి వర్షానికి గోడమీద ఒకచోట గుంపుగా కుక్కగొడుగులు (పుట్టగొడుగులు) లేచాయి.

చిన్నకొడుకు భవిష్యత్తును గురించి ఆలోచిస్తున్న అతని దృష్టి, ఎక్కడెక్కడో పయనించి గోడమీద వున్న కుక్కగొడుగుల మీద పడింది. ఉన్నట్టుండి లేచి గోడవద్దకు వెళ్లాడు. మృదువుగా వున్న కుక్కగొడుగులపై చేతితో నిమిరాడు. అతనికి అనిర్వచనీయమైన ఆనందం కలిగింది. వాటి సృష్టి అందరి దృష్టిలో సర్వసాధారణమయినా, అతని దృష్టికి మాత్రం ఏదో ప్రత్యేకత గోచరించింది.

భగవంతుని సృష్టిలో నిరుపయోగమైన దేదీ లేదనేది అతని నమ్మిక.

అతని మనస్సు కుక్కగొడుగుల మీద నుండి భగవంతుని మీదికి వెళ్లింది. మానవునికి అతి సన్నిహితమైనవాడు, మార్గదర్శకుడు అయినవాడు శ్రీరామచంద్రు డొక్కడే అని అతని విశ్వాసం. అతడే భగవంతుడనే గాఢ నమ్మిక.

“నాన్నా! భోజనం చేద్దాం. రా!” సూర్యనారాయణ వరండాలో నుండే పిలిచాడు.

కుమారుని పిలుపు సీతారామయ్యను పరాన్నుండి యిహానికి తెచ్చింది.

“వస్తున్నా!” నంటూ కుమారునితో కలిసి యింట్లోకి వెళ్లాడు.

ఇద్దరు భోజనం చేస్తున్నారు.

“నాన్నా! నా క్లాస్‌మేటు రాజు కూడ మెడికల్‌కు అప్లయి చేస్తున్నాడు. శ్రీకంఠం అప్లికేషన్ తెప్పించాడట కాని అప్లయి చేయడట. నా కిస్తానన్నాడు.” ఆగి, తండ్రి ముఖంలోనికి సందిగ్ధంగా చూశాడు, నారాయణ.

తనయుని కోరిక తండ్రికి తెలియనిదా? కాని తను ఆ కోరికకు తూగగలడా అన్నదే అతని సంశయం.

సమాధాన మివ్వకుండా భోజనం చేస్తున్నాడు సీతారామయ్య.

తండ్రి మౌనం కొంత నిరాశ కలిగించినా, వూరుకోలేదు నారాయణ. “నేను ప్యాసయ్యానని శేఖరన్నయ్యకు, శ్రీధరన్నయ్యకు ఉత్తరం వ్రాశావా నాన్నా?” అన్నాడు.

‘అన్నయ్య లిద్దరూ సహాయం చేస్తే తన కోరిక తీరకపోతుందా?’ అని నారాయణ ధీమా.

“వ్రాశాను. యింకా ప్రత్యుత్తరం రాలేదు.” క్లుప్తంగా సమాధాన మిచ్చాడు సీతారామయ్య.

అతనికి తెలుసు – వారి వద్ద నుండి ఎటువంటి సమాధానం వచ్చేది. అందుకే అతని కంతగా ఆశలేదు.

నారాయణ కోల్పోతున్న వుత్సాహాన్ని పుంజుకుంటూ అన్నాడు, “రాజుకు అరవై పర్సంటే మార్కులు వచ్చాయి. ఆ మార్కులకే రావచ్చంటున్నాడు. నాకు ఎనభై పర్సంటు వచ్చాయిగదా? నాకు సీటు రాదంటావా నాన్నా!”

“తప్పక వస్తుంది నాన్నా!”

“అయితే నేను కూడ అప్లయి చేస్తా నాన్నా! అన్నయ్యలకు కూడా ఉత్తరం వ్రాస్తాను.” ఉత్సాహంగా అన్నాడు నారాయణ.

“సరే. అలాగే చేయి నాన్నా!” కొడుకును నిరాశ పరచటం తండ్రి కిష్టంలేదు.

ఇద్దరు భోజనం ముగించారు— ఒకరు సందిగ్ధంతోను మరొకరు సంతోషముతోను.

* * *

సీతారామయ్య పడక కుర్చీలో కళ్లు మూసుకొని పడుకొని వున్నాడు. చూచే వారికి నిద్రపోతున్నట్టు కనిపించినా, ముడుతలు పడినవొసట వుబ్బిన నరాలు, ముఖంలో కలిగే మార్పులు మనస్సులోని సంచలనాన్ని, మెదడులోని ఆలోచనలను వ్యక్తపరుస్తున్నాయి. నిజం అంతే! నారాయణ భవిష్యత్తే సీతారామయ్య ఆలోచనలకు నాంది, భరత వాక్యం కూడ.

నారాయణ బయటనుండి వురుకులు, పరుగులమీద వచ్చాడు.

సీతారామయ్య ఆలోచనల నుండి తేరుకొని కళ్లు తెరిచాడు, యింటర్వ్యూ కార్డు కూడా రాని కొడుకును ఎలా అనునయించాలా అనుకొంటూ

"...వాకేమో భయంగా వుందినాన్నా! వాడి కెప్పుడో రాదో?" దిగులుగా తండ్రి ప్రక్కగా నేలపై కూర్చున్నాడు నారాయణ. కుమారుడి శిరస్సు నిమురుతూ ఖంగా

కుక్క—గొడుగులు

గంపు ధోరణితో అన్నారు: "నీకు తప్పక వస్తుందిలే నాన్నా! నువ్వేమి దిగులు పడకు."

కాని, ఆ దిగులు సీతారామయ్యకు మొదటి నుండీ వుంది— కలిమిలేని వాడి కుండే లక్షణమే అది.

'ఎదురు చూస్తుండగనే రెండు రోజులు గడచిపోయాయి. మూడవరోజు శేఖరం, శ్రీధరం వద్దనుండి ఒక్కసారిగా వుత్తరాలు వచ్చాయి.

ఫలితాల కోసం పేపరుమీదికి ఎగబడే విద్యార్థుల లక్షణాలు ఆ క్షణంలో సీతారామయ్యలో కూడా గోచరించాయి. ఆ వుత్తరాలమీదే తన చిన్నకుమారుడి చదువు సాగడం, ఆగిపోవడం జరుగుతుంది. అందుకే అంతటి ఆతృత అతనికుంది.

శేఖరం వ్రాసిన వుత్తరం చదివాడు,

"పూజ్యులైన తండ్రిగారికి నమస్కారములు,

మీరు వ్రాసిన వుత్తరం చేరినది. చిరంజీవి నారాయణ ప్యాసయినాడని తెలిసి సంతోషించినాము. మెడికల్ కాలేజీలో చేర్పించాలని వ్రాశారు. తప్పకుండా చేర్పించండి.

మీకొక శుభవార్త. మీకు త్వరలో మనుమడు పుట్టబోతున్నాడు.

మీ కుమారుడు,

శేఖరం.

సీతారామయ్య ఉత్సాహమంతా నీరు గారి పోయింది. అతని కళ్లలో నీళ్లు తిరిగాయి.

ఆ వుదుటుకు తట్టుకొని రెండవ ఉత్తరం తీశాడు, చెదరిపోతున్న ఆశలను కూడదీసుకొంటూ.

"పూజనీయులైన తండ్రిగారికి నమస్కారములు,

మీ వుత్తరం అందినది. చి. నారాయణ మెడిసన్ చదివేందుకు డబ్బు పంపమని వ్రాశారు. ప్రస్తుతం నా వద్ద డబ్బు లేదు. నిన్నటిదినమే, మా ఆఫీసర్‌కు వారి అబ్బాయిని మెడికల్ కాలేజీలో చేర్చవలయునంటే అప్పుగా వెయ్యి రూపాయలు యిచ్చినాను. సమయానికి ఆదుకోలేనందుకు క్షమించవలయును. మనకు శక్తి లేనప్పుడు పై ఆశలు పెట్టుకోవడం మంచిది కాదు. మా ఆఫీసులో ఒక గుమాస్తా పోస్టు ఖాళీగా వుంది. మీరు ప్రయత్నించమంటే నారాయణ కోసం మా ఆఫీసరుకు చెప్తాను.

మీ కుమారుడు,

శ్రీధరం.'

ఉత్తరం పూర్తయ్యేసరికి అతని కళ్ల నుండి బొల బొల నీళ్లు కారాయి. దుఃఖావేశంతో అతని శరీరం వణికింది. చేతిలో నున్న ఉత్తరం జారిపోయింది.

ఉత్తరం వింటున్న నారాయణ స్తంభించి పోయాడు.

"నాకే వుపదేశాలు చేస్తున్నారు వెధవలు. కృతఘ్నులు." మనస్సులోని వ్యథ మాటల రూపంలో బయట పడింది.

ఈసారి తండ్రి బాధను వుపశమించే బాధ్యత నారాయణమీద పడింది. "ఫరవా లేదులే నాన్నా! రేపు సంవత్సరమే కాలేజీలో చేర్తాను. ఈసారికి వుద్యోగం చేస్తాను."

నారాయణ మాటలకు సీతారామయ్య హృదయం కరిగి పోయింది. "చూస్తాం. నాన్నా! అన్నిటికీ నిర్ణయించేవాడు ఆ దేవుడే." అతని స్వరం గద్గదమయింది.

* * *

"నాన్నా! రాజు సెలక్ట్ కాలేదట. కార్డు వచ్చిందట." యింట్లోకి వస్తూనే అన్నాడు నారాయణ.

సీతారామయ్య దినపత్రిక చదువు కొంటూ మౌనంగా విన్నాడు. తండ్రి మౌనంగా వుండడం చూచి నారాయణకేమీ తోచలేదు. దినపత్రికలోనిది ఒక పేపరు తీసుకొని చదువుకొంటూ కూర్చున్నాడు నేలమీద.

అర్ధగంట తరువాత పోస్టుమాన్ రిజిస్టర్డు కవరిచ్చి వెళ్లాడు. "నారాయణా! వుత్తరం చదువునాన్నా!" పేపరు మీద నుండి దృష్టి మరల్చకుండానే అన్నాడు సీతారామయ్య.

నారాయణ కవరు చింపి, వుత్తరం తీసి చదివాడు.

"పూజ్యులైన గురువుగారికి ప్రణామములు,

శిష్యకోటికి పరమ ఆప్తులయిన మీరు నన్ను మరచిపోయి వుండరనుకుంటాను. తండ్రిలేని నన్ను దరిజేర్చారు. మీ యింటనే అన్నం పెట్టి కన్న కొడుకులా కాపాడి, నాకు విద్యాబుద్ధులు నేర్పారు. ఈనాడు నేను యింతటి వున్నత స్థితిలో, పదవిలో వున్నానంటే మీ ఆదరణ, అభిమానము, ఆశీర్వాద బలమే కారణము. నేనివాడు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాలుగ వుంటున్నాను. మీరు నాకు కనిపించే దైవం. మీ ఆశీర్వాదమే నా కెప్పుడూ కావాలి.

మీ కిప్పుడు యిద్దరు మనుమలున్నారు. చిన్నవాడికి మీపేరే పెట్టుకొన్నాను.

సీటుకోసం నారాయణ అప్లికేషన్ వచ్చింది. అందులో మీ అడ్రస్సు చూచి ఎంతో సంతోషించినాను. నేను మిమ్మల్ని వదలి వెళ్లేటప్పటికి చిన్నగా వుండేవాడు నారాయణ. ఇప్పుడింతటి వాడయినందుకు నాకు ఆనందమయింది. ఈ విషయం మీ కోడలికి కూడ తెలిపాను.

నేను మీకు కొడుకులాంటి వాణ్ణి. మీ ఋణం కొంతవరకయినా తీర్చుకోనీయండి. మీరు, నారాయణ యిక్కడికే వచ్చి మాతో వుండవలయునని మా కోరిక. ఇకమీదట నారాయణ చదువు సంగతి నాకు వదిలేయండి. ఆ బాధ్యత నాది. నారాయణ సెలక్ట్ అయ్యాడు. కాలేజీ జీతం కూడ కట్టినాను.

మీ రిద్దరూ యీరోజే బయలుదేరి రావలయును

మీకోసం మే మందరం వేచివున్నాం

మీ, సుధాకరం."

ఉత్తరం పూర్తయ్యేసరికి సీతారామయ్యకు ఆనందముతో తన్మయత్వం కలిగింది. దేహం పులకించింది. ఆనందాశ్రువులు రాలాయి. కన్న కొడుకుల వలన కలుగని ఆనందం శిష్యునివలన పొందడం నిజంగా మహాదృష్టం!

"ఈయనెవరు నాన్నా!" సంతోషంతో వుప్పొంగిపోతూ అడిగాడు నారాయణ.

"నీకు నిజమైన అన్నయ్య!" అంతకన్న మరేమీ చెప్పటానికి సీతారామయ్యకు ఆ సమయంలో తోచలేదు. తోచినా, ఏమి చెప్పినా తక్కువనే అతని భావం.

సాయంకాలం రైలుకు వెళ్లటానికి ప్రయాణమయ్యారు. నారాయణ తలుపుకు తాళం వేస్తుండగా, సీతారామయ్య కాంపౌండు గోడవద్దకు వచ్చేసరికి కుక్కగొడుగులు కనిపించాయి. వాటిని విమురుతూ నిలబడ్డాడు నారాయణ వచ్చే వరకు.

"అన్నయ్యలకి విషయం వ్రాద్దామా నాన్నా?" తండ్రి నడిగాడు, నారాయణ.

"ఎందుకులే నాన్నా! కుక్కగొడుగులు." సమాధాన మిచ్చాడు సీతారామయ్య.

ఇద్దరు స్టేషనుమైపు బయలుదేరారు.

మొదటి బహుమతి పొందిన నవల



మట్టిబొమ్మలు

ఊరంతా మాటుమణిగింది.

మూడురోజుల నుండి ముసురుపట్టింది. ఎడతెరిపి లేకుండా ఒకటే వాన. దానికి తోడు ఈదురుగాలి.

మామూలుగా వృషాదులు నేలమట్టానికి ఎత్తైన సాధారణమైన కొంపలు నానా ఎడగా వున్నాయి. పశువులను ఇళ్ళల్లోనే కట్టివేస్తున్నారు. పేడతో సహా తొక్కివేసిన మేత మెడుసురుతో, బయట కన్నా ఇళ్ళల్లోనే అసహ్యంగా ఉంది. ఆ ంచ్చులోనే, మంచాలు వేసికొని గొడ్ల ప్రక్కనే ముసుగడ తీసికొంటున్నారు.

ఇక మామూలు మట్టికొంపల విషయం—వానలో నాని నాని, ఆ గోడలు అడుసులు దారి,పడిపోతున్నాయి. ఇక ఆ ఇళ్ళు చూద్దామా—ఒక పెద మంచం వాలిస్తే మనిషి అటూ ఇటూ పోవటం కుదరదు. దంట్లోనే కోళ్ళు. కుక్కలు, కీబా మవే పిల్లల సంతనాను. ఇక ఆ కొంపలవాళ్ళు గొడ్డూగోదా పెంచుకొంటే అవి 'అంబా' అని అరుస్తూనే ఉన్నాయి. బయట మోరలెత్తుకొని.

పూరు పూరంతా ఎండకూ— గారికీ ముఖం వాచిపోయింది.



తాడిగిరి పోతరాజు

ఆ వీధి మొదట్లో రెండు ముసలి చింతలు. ఆ చింత చెట్ల క్రింద విడిసిన బళ్ళు ఆ బళ్ళలో వేసిన జల్లల క్రింద పొడిగా ఉన్న భాగంలో తోకలు ముడుచుకొన్న కుక్కలు. మాటిమాటికీ చెవులు టపటప కొట్టుకుంటూ అక్కడక్కడే గుండ్రంగా తిరుగుతున్నాయి.

తళతళమని మెరుపులు నల్లని ఆకాశాన్ని కోసుకొంటూ పోతున్నాయి.

కుక్కలు ఆకాశం వంక మోరలెత్తుకొని భోరుమని ఏడ్వసాగాయి.

"పీడకుక్కలు— మార్నింగాను.. ఏం చెయ్యో కాలమొచ్చిందేమీకు" ఆ చింత చెట్లకు ఎదురుగా ఉన్న ఇంటి వసారాలో నుండి ఆమె మెటికలు విరిచింది.

"ఒరేయ్.. అబ్బాయ్" ప్రక్కకు తిరిగి పిలిచింది.

ఎడ్లు. మెడల్లో గంటలు శబ్దం చేసుకొంటూ చొప్ప కొరుకుతున్నాయి. వాటి ప్రక్కనే అరుగు పైన చిన్న కొడిగుడ్డు దీపం. దీపం పైకి వంగబడి, పెద్ద పెద్దగా ఇంగ్లీషు పద్యాలు బట్టీ వెయ్యటంలో నిమగ్నుడయి పొయ్యాడు ఆ కుర్రాడు.

"ఒరేయ్".. మళ్ళ పిలిచింది కొద్దిగా స్థాయి పెంచి.

....

"ఓరేయ్.. భాస్కరం".. కోపంగా అంది. ఆ పిలుపుతో, అతను ఉలిక్కిపడి తలెత్తి చూశాడు. దీపం కాంతిలో అతని కళ్ళు మిలమిలలాడాయి. నూనుగు మసాల వయస్సు కోలముఖం. కోటేరులాంటి ముక్కు.

"ఏందమ్మా?"

"వాటిని తరిమిచ్చిరా బోరా!.. మన ఇంటి ముందు చేరినయ్యేరా, ముదనష్టపు కుక్కలు.".. ఆమె వీధిలోకి చూసింది.

కుక్కలు మరొకసారి ఒక్కుమ్మడిగా 'సైరను'లా ఏడ్చాయి. "ఎవర్ని పొగనంతటానికి ఈ ఏడుపు.. తొలండ్రా.. ఒక్కడూ బయటికి రాడేరా.. అప్పుడే ఏమంత పొద్దు పోయిందని" లోపల గదుల్లో నుండి ఒక బొంగురు మగ గొంతు వినిపించింది. ఒక్షణంలోనే ఆ కంఠం బయటికొచ్చింది. పొగాకు కాడ పొయ్యపొర తీస్తూ అతను వసారాలోకొచ్చాడు.

"నీయమ్మ.. కుక్కలు. వెళ్ళగా ఆ చింత

బెత్త నవల ప్రారంభం

"చెట్ల మొదట్లో పండుకోక".. తిట్టు కొంటూ అరుగు మీద నుండి లేచి అలబ్బాయి దుడ్డుకర్ర రోడ్డు మీదకు విసిరాడు. ఒక పరుగులోనే వెళ్ళి మళ్ళీ ఆ కర్ర తెచ్చుకొని, అరుగు పై చేరాడు చేతులు పాడి చేసకొంటూ.

మెల్లగా వాన జోరు చేయసాగింది. పొగాకు పాయపొర తీస్తున్న పెద్దమనిషి వసారాలో కట్టివేసిన ఎడ్లను అదిలించుకొంటూ వచ్చి అరుగు పై చేరాడు. దీపపు వెలుగు అతని పైకి ప్రాకింది.

దృఢమైన శరీరం నల్లగా ఎత్తయిన మనిషి. దట్టమైన కనుబొమలు పొడుగాటి ముక్కు, పళ్ళు పదహారణాల రైతు లక్షణాలు ముఖంలో కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. బలిష్ఠమైన చేతుల మధ్య పొగాకు పాయలు.

"నాన్నా.. నాన్నా" కుర్రవాడు పిలిచాడు.

"ఏం..య్" తిరిగ్గా దీర్ఘంగా, సమాధానమిచ్చాడు. చుట్ట చుట్టుకోవటంలో మునిగిపోయి...

"కొద్దిగా.. పైకి జరుగు.. ఎద్దుతోక విసురుతోంది ఇటు"

"సియమ్మ.. అణాస్వర తీసికొచ్చాడు.. కొడుకు. 'ఉత్తరాదికే'వ్వాడు... 'సురసుర మంటదే గానీ, ముట్టుకొని సావదేరా" దీపంలో చుట్ట పెట్టి 'ప్స్ ప్స్ ప్స్' అంటూ కాల్గ గుక్కలు పీల్చి వదిలాడు.

చుట్ట కాల్చుకొని దాని చిమ్మదనికి తగిలించి యథాస్థానంలో ఉంచేశాడు పుత్రుని చదువు నిమిత్తమై.

"ఎంగిలి చెంబు ఆరిందో లేదో...అప్పుడే గుప్పు గుప్పుమని మొదలు" ఆమె కసురు కొంటూ లోనికెళ్ళింది.

"ఏం వానలో.. మిరప తోటలు వేసిన వాళ్ళ ఈ ఏడు చెంగు నెత్తిన వేసికొని పారేగాల్సిందే"... స్వగతంగా అనుకోసాగాడు, వానకేసి చూస్తూ, అతను.

"అయితే మిరప తోటలకు ఏమవుతుందంటావ్ నాన్నా!.. ఈ వాన వల్ల"

"ఏమవుతుందని మెల్లగా అడుగుతున్నావేరా.. పూతంతా రాలిపోయి, వేర్లు కొట్టి విడిపోతాయి.., తెలిసిందా"

"పూత రాలిపోతే.. మళ్ళీ పూత పెడ్తాయి వాటికేం నాయాయంగమా" కంచంలో ఎంగిలి నీళ్ళలి గోడ ప్రక్కనున్న కుడితి గాబులో పారబోస్తూ ఆమె అంది.

మట్టి బొమ్మలు

మళ్ళీ కుక్కలు రోడ్డు మీదకొచ్చి సుదీర్ఘంగా ఏడ్వసాగాయి. పెళపెళమన్న విరుచుకొన్న ఉరుము, అటు పయనమై పోయింది.

"మన వూళ్ళో పీనిగ లేసిందా కా ఈ కుక్కలు ఏడవటం మానుకోవ్— నీవు పరిచ్చగా సూత్తున్నావో లేదో పదిపదిహేను రోజుల నుండి పాడుకుక్కలు ఒకటే ఏడుపు. అపశకునం పాడుగాను" మరొక సారి మెటికలు విరిచింది.

"అపుడే యమభటులు ప్రాణం తీసుకు పోటాని కొత్తారంట వాళ్ళు మన కళ్ళకు కనబడరు. కుక్కలకు వాళ్ళను సూడగానే గుండెల్లో గుబులు పుట్టి, మోరవెత్తి దేవుడికి మొర పెట్టుకొంటాయంట — ఎంత ఇచిత్రం. యములోళ్ళను సూత్తే వాటికీ భయమే నోరు లేకపోయినా వాటికి ఎంత ఇది పెట్టాడు భగవంతుడు" పొన్ను కర్రకు చుట్టనుసి రాల్చుకుంటూ అన్నాడు.

అప్పటివరకూ తల్లిదండ్రుల మాటలను, దోర చెవులు పెట్టుకొని వింటూన్న భాస్కర్ పెదవులు కదిల్చాడు.

"మన కట్టనిపిస్తదిలే నాన్నా..కుక్కలు ఏడ్చినా ఏడవకపోయినా చచ్చిపోయేవాడు ఎలానూ చచ్చిపోతాడు" తండ్రి ముఖంలోకి చూశాడు.

"నే మరిసిపొయ్యా.. ఇంతకూ మన వెంకట్రామయ్య గారికి ఎలా ఉందో.. ఇక రోజుల్లో మనిషని నిన్న పైడమ్మ బావి దగ్గరనూ కొంటున్నారు" ఆ తండ్రి కంఠంలో ఆందోళన కనిపించింది.

"అవును.. ప్రాణం గొటారిల్లిందని నేను ఇన్నా.. ఎట్టుంటో ఏందో" ఆమె సానుభూతిని వ్యక్తపరచింది, వాళ్ళిద్దరికేసి చూస్తూ.

"ఒకళగు ఆపేసి నదాంద్దరా.. పాపం బతికి సెద్దవోడు ప్రాణం పోతే ఒకందాన పోవాలా?.. ఇట్టా నెలకు నెలలూ మంచంలో వ్రాసీని పాటమంటే బాగే.. ఇక తే మరి".. కొడుకుని ఉద్దేశించి తండ్రి పలికాడు.

"పోదామంటావా" అంటూ ఆ కుర్రవాడు లేచి బద్ధకంగా వళ్ళు విరుచుకున్నాడు. పుస్తకాలు సర్దుకొని కిటికీలో పెట్టుకొని, చెంతనే వాల్చి ఉన్న కుక్కిమంచం కాళ్ళ కట్టపై కూర్చున్నాడు.

"వాన తగ్గనియ్యరాదు నాన్నా" మెల్లగా సణిగాడు వానకేసి చూస్తూ.

అసలే పల్లెటూరు. అమావాస్య రాత్రి. పైన వాన పిట్ట బయటకి రావటం లేదు. ఎనిమిది న్నరయిందో, లేదో, అర్థరాత్రయినట్లు ఎవరింట్లో వాళ్ళు కాళ్ళు ఆరజాపుకొన్నారు.

"ఈ వాన తగ్గేటి దులే.. ముందర మోపిది. కురిస్తే ఒక్కుమ్మడిగా పడి పోవాలి గానీ పుసిగారినట్లు కొంచెం కొంచెం పడ్తోంది.. అసలు ఈ కార్తెలో వాన లేంటే.. లే.. మళ్ళీ పడుకొందువేరా?.. నన్ను పొమ్మంటావా.. వత్తావా" లేచి నిలబడి ఖాళీ గోతా నొకటి, ముసాలిగొంగళిగా ముడుచుకోసాగాడు.

భాస్కర్ లేచి తను కూడా అటక పైన వేలాడుతున్న గోతాన్ని క్రిందకు లాగాడు. తలగుడ్డ చుట్టుకొని దాని పైన ముసలి గొంగడి కప్పుకున్నాడు.

"పంతులుగారూ.. పంతులుగారూ" అతను పెద్దగా కేక పెట్టాడు ఎదురింటి వైపు చూస్తూ. సన్నగా పడుతున్న వానలో అవతల నుండి సమాధానం కోసం క్షణం నిరీక్షించి మళ్ళీ గొంతుక్కున్నాడు. "పంతులుగారు పల్కరేంరా" అంటూ.

"మాష్టారు ఎప్పుడో పోయుంటారు నాన్నా.. మనదే ఆలస్యం" నెత్తిపై నున్న గొంగడి అంచులు, లాక్కుంటూ భాస్కర్ అన్నాడు.

"ఎప్పుడో పోనటమేమిటి? అసలు ఈ రోజు భోజనానికే ఇంటికి రాలేదని చిన్నమ్మాయి చెప్పింది" మధ్యగదిలో నుండి సమాధాన మిచ్చింది ఆమె, పీటలు గోడ వారగా నిలబెడుతూ.

"అయితే పోదాం ఉండు" అంటూ వాల్గవసలు చొప్ప నరికి ఎద్దుల ముందు విసిరాడు. అంతలో వీధిలో నుండి కేక వినిపించింది.

"కోటయ్యా!.. వెంకట్రామయ్య గారి దగ్గరికి కొస్తావా.."

"రండి రండి పంతులుగారూ!.. ఎండా మూరెళ్ళ ఆయుస్సు. ఇప్పుడే మీ గుర్చి అనుకొంటున్నాం.. ఉన్నాం.. పొయ్యారోనని.. రండి పోదాం.. భోజనం అయిందా?"...

భాస్కర్ తండ్రి ఆప్యాయంత ఉట్టి

వణుకుతూన్న కంఠంతో సాదరంగా ఆహ్వానించాడు.

‘‘ఆ.. అయిపోయింది’’.. అంటూ లోపలికి దాసాగాడు.

లోనికి వస్తూన్న అతిథి కోసమే ‘భాస్కర్’ మంచాన్ని మెట్లకు దూరంగా లాగి, దులిపాడు. గొడుగు వేసికొని పంతులు గారు లోనికొచ్చారు. గొడుగు మడిచి గోడ ప్రక్కగా పెట్టి కాళ్ళు విదిలించుకో సాగారు, లోనికి చూస్తూ.

భాస్కర్ రెండు చేతులెత్తి వినయంగా నమస్కరించాడు. ప్రతినమస్కారం చేసి దీపం ప్రక్కగా అరుగుమీదే కూర్చున్నాడు పంతులుగారు.

‘‘ఇక్కడ కూర్చోండి సార్’’.. మంచం వేసి చూపించాడు కుర్రవాడు ఆందోళనగా.

‘‘ఫర్వాలేదులే.. బయల్దేరు కోటయ్యా’’ అన్నాడు అతని తండ్రిని ఉద్దేశిస్తూ. దీపం వెలుగులో అతని ముఖాకృతి స్పష్టంగా కనిపించసాగింది.

పక్కపాపటితో తెలుపు నలుపుగా ఉన్న తల. విశాలమైన ఫాలభాగం. దయా—శాంతి స్థిరనివాసమేర్పరచుకొన్న ముఖం. ప్రేమ వెల్లుబుకుతూన్న కనుపాపలు. యుగపురుషుడు కందుకూరి వీరేశలింగం గారిలా పెదవులపై, గుబురు మీసాలు మాటల్లో—గంభీరత—ప్రశాంతత ఉట్టి పడసాగాయి.

‘‘ఇప్పుడే వస్తానుండండి’’.. అంటూ, కోటయ్య లోనికెళ్ళి శరీరం నిండా దుప్పటి కప్పుకొని గోతాం నెత్తిన వేసికొని, బయటి కొచ్చాడు.

మట్టి బొమ్మలు

‘‘ఇక పోదాం. పదండి.. ఇదుగో.., నిన్నే.. ఎడ్లు ఉన్న బోస్తే కిందకు అదిలించు.’’ అంటూ భార్యను హెచ్చరించి, ముందుకు కదిలాడు. మాస్టారు గొడుగు అందు కొన్నాడు. ముగ్గురూ పంచపాళీ దిగి బురదలో కాళ్ళు పెట్టారు.

* * *

పెద్ద బజారు నుండి తూర్పు వైపుగా మళ్ళి వెంకట్రామయ్య గారింటికి చేరారు. అప్పటికే అక్కడ కోలాహలంగా ఉంది. పంచపాళీలో మునిగాళ్ళ మీద కూర్చుని, వానలో వ్రాసికొంటూ చర్చలు సాగిస్తు న్నారు—చుట్టు వివరలు కోరుకుతూ పెద్ద మనుషులు.

వసారా, ద్వారానికి ఎదురుగా వచ్చి హరికేన్ దీపాన్ని వేలాడగట్టారు. ఆ దీపం ఒకమూలగా, పొగ గొట్టుకుపోసాగింది. పంచెకు మూలగా గంగాళం. దాని ప్రక్కనే చెంబు. వాళ్ళు ముగ్గురూ కాళ్ళ మీద నీళ్ళు పోసికొని తక్కుమన్న పట్టాకు తుడుచుకొని లోనికి అడుగు వెయ్య బోయ్యారు. అక్కడ చేరిన పెద్దమనుషుల బృందం నుండి ఒకడు వారించాడు.

‘‘పంతులుగారూ.. మీరెళ్ళండి.. డాక టర్ బాబు లోపలున్నాడు.. కొద్దిగా ఆగు.’’

కోటయ్య భాస్కర్ ఆగిపోయ్యారు. మంచాన పడిన ఆ గృహస్థుగుణ సంపత్తిని గూర్చి, ఔన్నత్యాన్నిగూర్చి, జరుగుతూన్న వ్యాఖ్యానాల్లో, భాగస్వాములై పోయ్యారు.

‘మా రాజా. బతికి వున్నాళ్ళూ ఒకడి చేత వేలెత్తి చూపించుకోలేదు.. తన సొమ్ము ఒకడికి కింత పెట్టాడే కాని’’.. ఒక అనుభవజ్ఞుడు తన అభిప్రాయం ప్రకటిస్తున్నాడు.

‘‘ఆయన మన వూళ్ళో అడుగుపెట్టే దాకే గదరా?.. సర్కారు బడివి ఇస్కూలు పెట్టించింది.. ఇక ఆసుపత్రి ఏదేంది.. వాకు అనరాదు. పిల్లగాళ్ళు కూర్చుని చదువు కొంటారు. ఏందిరాబాయ్’’ తల గోక్కుంటూ నసిగాడు కోటయ్య.

‘‘అదేలే.. లైబ్రరీ’’ భాస్కర్ అందించాడు.

‘‘ఆ.. అదీ.. ఇయ్యన్నీ ఆయన, పంతులు గారు కట్టుకొన్న పుణ్యమేగా!.. లేకపోతే మన వూరు ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉండేదే.’’

‘‘పుణ్యాం చేసుకొంటే, మనిషి ఎవుడు సేతా సేపిచ్చుకోకుండ, నిద్రలో వాడు నిద్రలో పోవాలిగానీ.. ఇదేంది.. యమబాధ’’ ఒక ముసలాడు సందేహాన్ని వెలిబుచ్చాడు.

‘‘బాధకదూ మరీ.. నప్పిడి కూరలు.. ఎన్నాళ్ళని తినాలి. అన్నం తినకూడదంట. ముప్పొద్దూ జొన్న అన్నంగానీ, జొన్న రొట్టెలుగాని తినాలంట. ఎప్పుడు పత్యంలో లోపమొస్తే అప్పుడే తిరగ బెట్టుదంట’’.. కోటయ్య రోగ లక్షణాలను వివరించాడు.

ఇంగ్లీషు వైద్యం చేసే డాక్టర్గారు వాపోటు భుజాల నుండి క్రింద వరకూ తగిలించకొని, చేతులూపుకొంటూ, రివ్వగా వెళ్ళిపోయ్యారు. మర్యాదగా ఆయనను వాకిలి వరకూ దిగపెట్టటానికి ఇవతలి కొచ్చిన పెద్దమనిషి, ఆ మెట్ల వరకూ దిగి వెనుదిరిగాడు.

‘‘ఏం చెప్పాడు?’’

‘‘మనిషి మన సొరంతిలో కొచ్చాడా?’’


‘‘నిమ్మళించినట్లేనా?’’ ఆలోచితంగా పలిమంది, తలకొక విధంగా ఆందోళన వ్యక్తపరుస్తూ చుట్టుముట్టారు.

‘‘ఇప్పటికి నిమ్మళించినట్లేనంట. కానీ నమ్మకూడదంట.’’

‘‘ఏం?.. ఎందుకు?’’

‘‘రక్తపుపోటు రోగం అచ్చొచ్చాలయ్యా.. తెలిసిందా?’’ వైద్యం సగం ఆయనకూడ వంటపట్టిన ధోరణిలో మాట్లాడసాగాడు.

‘‘ఆ. అట్టసెప్పు.. హోయ్.. లేకపోతే మామూళ్ళు అల్లాటప్పా జరమంటే అట్టా పడుండేగటనా అది.. అయితే





Blue
Seal
TALC

మట్టి బొమ్మలు

ఇప్పుడు మనం మాడొచ్చుగా'' కోటయ్య లన్నాడు.

''ఆఁ. ఆ'.. తల వూగించాడు.

బిల బిల మంటూ ద్వార బంధం దాటి అందరూ లోపికి అడుగు పెట్టారు.

ఎత్తయిన మంచం. శుభ్రంగా పరిచిన ప్రక్కమీద వెంకట్రామయ్యగారు. రోగం పీల్చి పిప్పి చేసింది మనిషిని. శుష్కించిన దేహంతో మంచానికి అంటుకు పొయ్యాడు. తనను ప్రేమతో పరామర్శించటానికి, వచ్చిన శ్రేయోభిలాషులను చూసి, కృతజ్ఞతతో వారి హృదయం నిండి పోయింది. సైగ చేసి తలగడక్రింద రెండు ఎత్తుగా పెట్టించుకొని, చేరగిలా పడుకొన్నాడు. దీపపు వెలుగులో, ఆయన ఛాతిమీద తెల్లగా నెరసిపోయిన వెంట్రుకలు, మరింత స్పష్టంగా కనిపిస్తున్నాయి.

''ఇంత ముసురులో మీరందరూ......'' ఆయాసంతో గాలి పీల్చుకొని మళ్లీ పలికాడు— ''రాకపోతే ఏం.........''

''అయ్యయ్యో..... ఎంతమాట.... ఆ భగమంతుడి దయవలన తమరు మళ్లీ మాలో ఒకరు కావాలిగానీ...... మా కిదొక కట్టమా'' అంటూ ముందుకు వంగి సమాధాన మిచ్చాడు కోటయ్య.

అందరూ ఎవరికి తోచిన విధంగా వారు పరామర్శించారు. ఎక్కువ మాట్లాడించ కూడదంటూ ఎవరో ప్రతిపాదించారు అందరూ దాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఐదునిముషాలు వాళ్లలో వాళ్లే మాట్లాడుకొన్నారు చిన్నస్థాయిలో.

వాళ్లందరి మాటలూ మౌనంగా కూర్చుని వింటూన్న పంతులుగారు ఏదో జ్ఞాపకం వచ్చినట్లు అన్నాడు ''త్వరగా గుంటూరు వెళ్లటం మంచిదని డాక్టరు గారు చెప్పి పొయ్యారు........ వర్షం తగ్గితే రేపు ఉదయమే బయల్దేరుదాం.''

''వెంకట్రామయ్యగారూ..... మాకు సెలవు...... పంతులుగారు ప్రక్కనున్నారు. ఇక మీకు ఏనుగంత బలం'' కోటయ్య రెండు చేతులెత్తి నమస్కరించాడు. అప్పటి వరకూ తండ్రి చాటున నిలబడిన భాస్కర్ వెంకట్రామయ్యగారి ఎదుటి కొచ్చి వినయంగా నమస్కరించాడు.

''ఒరే.... భాస్కరమూ.... కొద్దిగా పెరిగినట్టున్నాడే..... ఆ.... ఇంత వానలో పిల్లవాడ్ని వెంట పెట్టుకు రాకపోతే ఏం?'' కోటయ్య కేసి చూశాడు

''వస్తావు రా అంటే వస్తా నన్నాడు... అంతే...... ఇక సరే.... మేం పోతాం''.... కోటయ్యతోపాటు అందరూ నిష్క్రమించారు.

*   *   *

పంతులుగారు వెంకట్రామయ్యగారు మాట్లాడుకోసాగారు. వారికి పరిచర్య చేస్తూన్న జీతగాళ్లిద్దరూ మంచంప్రక్కనే చాపలు వేసికొని ముసుగు పెట్టుకొన్నారు.

''అనవసరంగా మనం ఈ శరీరం పైన వ్యామోహంవలన ప్రాకులాడతాం కానీ చావునుండి ఎన్నాళ్లు తప్పించుకొంటాం చెప్పండి. గుంటూరు వెళ్లినందువల్ల ప్రయోజన మేముంది?....... కాకపోతే చావు గడువు పొడిగిస్తాడు.... ఒక పది.. రోజులు అటో, ఇటో.''....... నీరసంగా రోగి పెదవులు పలుకుతున్నాయి.

''మరీ మీరు అంతగా దిగజారిపోతే ఎలా చెప్పండి, మనం గుంటూరు వెళ్లితే తప్పక నయమవుతుందని నాకు నమ్మకం. సరే జరిగేది ఎలా జరగక మానదనుకోండి. మన ప్రయత్న లోపం లేకుండ చెయ్యటం మన విధి .... అసలు జబ్బు కంటే జబ్బు నయంకాదనే బెంగ మీకు బాగా పట్టినట్లుంది...''

అంత అనారోగ్యంలో కూడ వారి పెదవులపై చిన్న చిరునవ్వురేఖ కన్పించింది నిరాశగా కనురెప్పలు వాల్చుకొని మళ్లీ పైకెత్తాడు.

''నిజం చెప్పాలంటే... మాష్టారూ... నాకు ఎంత త్వరలో చస్తే అంత హాయని పిస్తుంది... రక్తపుపోటు కాకుండ ఈ 'షుగర్'— ఇదొకటి ... కాలి బొటన వేలు కత్తిరించి నెల రోజు లయిందా?... ఇంకెన్నాళ్లు నేను అనుభవించాలని రాసి పెట్టి వుందో''

బయట వాన— ఇలకోళ్ల కీచు కీచు శబ్దం— చావిట్లో ఎద్దుల మెళ్లో గంటల మ్రోత.

''మిమ్మలను మాట్లాడించటం నాదే పొరపాటు మీరు పడుకోండి... రేపు పొద్దున మాట్లాడు కొందాం''...

మాష్టారు లేచి వెళ్ళి ఆయన ప్రక్క సర్దుకో పోగాడు.

"మాష్టారూ!... మీకన్న నాకు ఆత్మీయులెవరూ లేరు..... మీతో కొన్ని విషయాలు మాట్లాడాలి .. అప్పుడయినా, నా గుండెలమీద నుండి కొంత భారం తగ్గించుకొంటాను... మీకు ఎప్పుడో చెప్పాలని నిశ్చయించుకొన్నాను... కానీ..... కానీ......" ఆయాసంతో ఆయన ఛాతి ఎత్తుగా ఉబ్బింది.

"మీరు నా ఒక్కడి ప్రేమాభిమానాలే చూరగొనలేదు. ఈ వూళ్ళో ప్రతి వ్యక్తీ మీకు ఋణపడి వున్నాడు. మీపట్ల ప్రజల కెంత అభిమానమో మీరు చూస్తున్నారు... రోజూ వచ్చి మీ ఆరోగ్యాన్ని గూర్చి తెలిసి కొని పొమ్మని వాళ్ళను ఎవరు ప్రాధేయ పడ్డారు. ఇంత ప్రొద్దుపొయ్యేవరకూ మీ వద్ద కూర్చోవలసిన అవసర మేమిటి చెప్పండి వాళ్ళకు...... ఒక్క నేనే నా, మీపట్ల అభిమానం చూపేది."

"అది వేరే విషయం మాష్టారూ.. వాళ్ళు అమాయకులు .... పది మంది ఏ తోవనపోతే అందరూ అలానే నడుస్తారు. అలాకాదు. విచక్షణా జ్ఞానముండి మనిషిని పరిశీలించి విలువకట్టే మీకు, వాళ్ళకూ సామ్య మెక్కడ? అందుకనే మీ గూర్చే నా బాధ......." శారీరకమైన బాధను విస్మరించి మామూలు మనిషిలా తను ఇలా మాట్లాడటం చూచి మాష్టారు విస్మితు డయ్యాడు. ఒక్క క్షణం పరిశీలనగా అతని ముఖాన్ని చూసి, కుర్చీలో నుండి లేచాడు.

ఇంటి కప్పుపైన వాన పడుతున్న శబ్దం ఎక్కువైంది. లాంతరు వెలుగు కొట్టుకో సాగింది. మాష్టారు లేచి దాని వత్తి పెద్ద దిగా చేసి తలుపులు దగ్గరిగా వేశాడు. కిటికీనుంచి ఎదురుగాకి దూరాన వంకలు వంకలుగా మెలితిరిగిపోతూన్న మెరుపులు గదిలోకి వెలుగు చిమ్మి పోతున్నాయి

"ఆ కిటికీకూడ ఒకచెక్క వెయ్యండి... అప్పుడే పడుకొంటున్నారా"..... రోగి నీర సంగా అడిగాడు— తనకు ఇష్టంలేనట్లు.

"నిద్ర రావడంలేదు, కానీ మీరులా మాట్లాడుతూంటే మళ్ళీ బ్లడ్‌ప్రషర్ వస్తుంది..... నేనుపడుకొంటేనేగాని మీ ధోరణి మార్చుకోరు" మాష్టారు మంచాన్ని కిటికీకి దూరంగా జరుపుకొంటూ అన్నాడు.

"మాష్టారూ ఈవిధంగా డాక్టర్లుచెప్పిన నియమాలు పాటిస్తే మాత్రం మళ్ళీ లేచి మీలో ఒకడిగా తిరుగుతానా......ఇటు రండి....నాకు దగ్గరగారండి....ఏదీ? మీచెయ్యి ఇలా ఇవ్వండి"

మాష్టారిచేతిని తనరెండు చేతులతోనూ స్పృశించి తనగుండెపై పెట్టుకొన్నాడు. ఆయాసంగా శ్వాసతీసుకొని మాట్లాడ టానికి ఉపక్రమించాడు.

"నేను....నేను.. మీరనుకొన్నంత మంచి వాణ్ణికాను....అప్పుడప్పుడు మీ ప్రేమాభిమా నాలను ఆలోచించుకొని సిగ్గుపడిపోతూండే వాణ్ణి. దానికినేనుఅనర్హుడనని కుమిలిపొయ్యా ను... ఈ చివరిరోజుల్లోనైనా మీతో.... చెప్పాలని ప్రయత్నించాను. కానీ ఆ విషయాలు మీకుతెలిస్తే మీరునన్నెంత అసహ్యించుకుంటారోనని భయపడి మీకు చెప్పలేదు." మాటలాపి మాష్టారి ముఖాన్ని తేరిపార చూసి ఓ క్షణం—మళ్ళీ మొదలెట్టాడు. మాష్టారు ఆశ్చర్యాత్మక సంభ్రమాశ్చర్యాలతో చూడసాగాడు.

"నాకుమీకన్నా ఆత్మీయులైన స్నేహి తులు ఎవరూలేరు అవన్నీ మీతో ముఖా ముఖి మాట్లాడేధైర్యంలేక అందుకనే బాగా మంచానపడకముందే మీకు...మీకు... ఇదుగో ఈఉత్తరంలో..." వెల్లకిలాపడుకొని తలగడక్రిందకు చెయ్యిపోనిచ్చి తడుముకో సాగాడు..

"నేను తీస్తాలెండి....మీరుకదలకండి". అంటూ మాష్టారు ఆతనువినాదగ్గా ముం దుకువంగి తలగడక్రింద వెదకబోయ్యారు.

"లేదు....లేదు....ఇప్పుడే మీరుదాన్ని తీసికోకండి...ఆదిమీరు నేను బ్రతికుండగా చదివితే నన్ను మీరు క్షమించలేరు....నేను కన్నుమూశాక....దానిలోనేను—" పూర్తిగా నిస్సత్తువ ఆవహించింది— ఆయాసంతో ఆగిపోయ్యాడు.

బయట చావిట్లో జీతగాడు గొడ్లను అదిలించి మేతవేసురుతున్న అలికిడి— వాన నీరు బుడబుడమని కాలువనుండి పరుగెత్తు తున్న శబ్దం. 'కీచు'మంటూ నిర్విరామంగా అరుస్తూన్న ఇలకోళ్ళు.

గప్పుగప్పుమని లాంతరు కొట్టుకో సాగింది మాష్టారు లేచి దానివత్తిసరిచేసి అటూఇటూ వూపాడు.

"హనుమంతూ ... హనుమంతూ...ఏమి టానిద్ర ... లే...లేచి దీంట్లో కిరసనాయిలు పొయ్యి" అన్నాడు

వానజోరు ఎక్కువైంది. చిలికి చిలికి గాలివానయినట్లు కుండపోతగా వాన ..చెట్ల మీద వానకు తడుస్తూన్న చిన్నచిన్నపిట్టలు బాధగా ఏడుస్తున్నాయి. కిటికీ ప్రక్కగా నున్నగొట్టంనుండి జలపాతంలా నీటిధార రొదచేస్తూ పడుతోంది. జీతగాడు లేచి ఇంకొక దీపంవెలిగించి, పెద్దహరికేన్ దీపం గ్లాసుతీసి చల్లార్చటానికి ప్రక్కన పెట్టాడు.


"మందుతీసికోండి...గంటయింది...." పొట్లంవిప్పి మందుంగినోటిలోవేసి నీళ్ళు పోశాడు మాష్టారు. పొరబోయి మందంతా వ్యర్థమయింది. ఛాతిపైపడిన మందునీటిని తువ్వాలుతో శుభ్రంగా తుడిచి..."మం దంతా వృథాయిపోయింది.... ఈమాత్ర యినా వేసుకొని నీళ్ళుతాగండి" అన్నాడు. మీసాముతిప్పి ఒకమాత్ర నోటికి తీశాడు.


"పోనుమందులు— ఆపండి కామయ్య గారూ!" అంటూ సైగచేశాడు. ఆయా సంతో ఛాతిఎత్తుగా పొంగసాగింది. మళ్ళీ రక్తపుపోటు రక్తనాళాల్లో ఉధృతంగా సాగి నట్లు అతనికళ్ళు బాధతోతేలి పోసాగాయి. మాష్టారి చేతిలోనున్న మంచినీళ్ళగ్లాసు వణికిపోయి నీళ్ళు చిందాయి. ఈ ఆకస్మిక పరిణామం మాష్టారిని కలవర పెట్టింది.

"నువ్వూ—వెంకన్నా కలిసి డాక్టర్‌గారిని పిలుచుకురండి.....త్వరగా...పరుగెత్తు ...

మాష్టారి ఆదేశానుసారం తుడుస్తూన్న నిప్పుప్రక్కనపెట్టి హనుమంతు నెత్తినగోతాం వేసుకొని గబగబ వెళ్ళిపోయాడు.

(సశేషం)


ఇక్కడ పాములవీ వుంటాయ్! - కాస్త చూసుకొని నడువ్!
ఇంటి విషయాలు బయటి వాళ్ళకి చెప్పొద్దని మా ఆవిడ చెప్పిందోయ్!
మేం తీసే - 'పెద్దమనిషి' చిత్రంలో ఇతన్ని హీరోగా తీసుకున్నాం!
కట్నాలిచ్చే గొడవే లేదు - అంతా మగపిల్లలే నాకు!
ఈ స్పీడు నాకో లెక్కా! - ఇంకా స్పీడుగా పోనిస్తా చూడు!
బాపు


బొమ్మలు:
బాపు
Jayadev
ఈ డ్రైనేజీ వచ్చాక -
ప్రాణం హాయిగా వుందోయ్!
పర స్త్రీలను తల్లి
వలె చూడాలి గదాని
మా క్లాసమ్మాయిని
అమ్మా అన్నా!
ఆయన మెడికల్
కాలేజీలో లెక్చరరా?
కాదు!
స్టూడెంటు!
ఏమిటోయ్ కాంపౌండర్
ఇవాళ పేషంట్సు ఎవరూ
రాలేదు??!
EYES
ఊఁ సంబంధాలు
చూస్తూనే వున్నా - పై
తగిన వరుడు
దొరకాలిగా?
వాళ్ళావిడా - వాళ్ళమ్మా
పోట్లాడుకుంటుంటే
సర్ది చెప్ప బోయాట్ట
పాపం!
Jayadev

పెద్దకథ:

అరుణోదయం

పి.యస్.నారాయణ

2

"మనం గతాన్ని మరువలేమా, అరుంధతీ?" ఆనాటి సంఘటన మనస్సులో మెదులుతుండగా, ఓ నాడు విశ్రాంతిగా కూర్చున్నప్పుడు అన్నాడు.

"అది అయ్యేపని కాదు బావా!" నవ్వింది పేలవంగా అరుంధతి.

"ఎందుకుకాదు ..అంత కష్టమా అది?" ముందుకు వంగాడు ఆవేశం .

"ఆవేశపడబోకు బావా.. కోరికలు చెలరేగే వేళ మనకు సర్వస్వం చీకటిగానే కనిపిస్తుంది. కోరికలు తీరిన తరువాత సర్వం తేటతెల్లమవుతుంది. వాటి నిజస్వరూపాన్ని, పరిస్థితులను, ఫలితాలను అవగాహన చేసుకోగలుగుతాం.. ఇది నేను స్వానుభవంతో చెబుతున్న విషయం.. పోనీయ్, ఇప్పుడవన్నీ ఎందుకుగాని.. నిన్ను ఒక్క విషయం అడుగుదామనుకుంటున్నాను.. చెబుతావా?"

"అడుగు!"

"కాదులే.. అడగటం కాదు!" తప్పు సరిదిద్దుకుంటున్నట్లు త్వరత్వరగా అన్నది. "కోరుకుంటున్నాను.. నీవు కాదనకూడదు బావా!"

"విషయం చెప్పకుండా వాగ్దానం తీసుకోవడం మాత్రం ఏం సబబు.. ఒక విధంగా అది జీవితాలతో చెలగాటం లాంటిది!"

"సరే! ఎందుకు ఈ రభసంతా!" చిన్నగా నవ్వింది. "నీవు వివాహం చేసుకోవాలి!"

తిరిగి రాజశేఖరం శరీరమంతా ఆమె మాటలకు ఒక్కసారిగా జలదరించింది. ఎంత నిగ్రహించుకున్నా కలవరపాటును దాచుకోలేకపోయాడు. మొఖం పాలిపోయి శూన్యంలోకి చూస్తున్నట్లుగా అరుంధతి మొఖంలోకి చూస్తూ కూర్చుండిపోయాడు

"నిన్నే బావా!.. ఏమంటావ్?" అరుంధతి రెట్టించింది.

"అయితే వ్యక్తిని నిర్ణయించేది నేను!" తన ఆశకు నీరు పోసుకుంటూ అన్నాడు. అతడి మాటలు, చిన్నపిల్లవాడి తప్పటడుగుల్లా వున్నాయి.

అరుంధతి మొఖంలో ఒక్క క్షణం, కలవరపాటు తొంగి చూసింది.

"నా మీద ఆమాత్రం విశ్వాసం లేదా నీకు?" ఏదో గుంభన దాచుకుంటున్నట్లు అన్నది.

"ఆహా.. అదిగారు.. ఈ కుంటి శేఖరానికి వివాహం అంటే, మరొకరి మెడకు ఉచ్చు బిగించటమే గదా?" తన మామూలు పేలవపు నవ్వు నవ్వాడు. "అందుకనే.. ఆ అధికారం నేనే వుంచుకుందామనుకుంటున్నాను!"

అరుంధతి మొఖం తెల్లబడిపోయి జాలిగా అతడి కళ్లల్లోకి చూడసాగింది. ఆమె కళ్లను నీటి పొరలు క్రమ్మినాయి. ఏదో దృశ్యం కళ్లముందు కదిలినట్లనిపించగా కళ్లు రెపరెపలాడించి, రాజశేఖరం మొఖంలోకి బిత్తరచూపులు చూడసాగింది.

"ఒకప్పుడు స్వార్థంతో నీకు అన్యాయమూ, మోసమూ చేసిన మాట వాస్తవమేకాని ఇప్పుడు నిర్మలమైన మనస్సుతో కోరుకుంటున్నాను— నన్ను నమ్మలేవా? నా మీద ఆ భారం మోపలేవా?" ఏడుపు ఆపుకుంటూ అన్నది.

రాజశేఖరం జాలితో కరిగిపోయాడు. కాని ఆవేశంతో సర్వం మరిచి, "నేను వివాహమంటూ చేసుకుంటే నిన్ను తప్ప మరెవ్వరినీ చేసుకోను అరుంధతీ!" అన్నాడు.

తను ఆమెను ఏలాగైనా ఒప్పించాలి!

తను ఇక జీవితంలో సుఖం అంటూ పొందాలంటే— అది ఒక్క అరుంధతి తన భార్య అవ్వడంలోనే వున్నది!

క్షణక్షణానికి అంతస్థుల మీద అంతస్థులు కట్టి వేస్తున్నాడు.

కళ్లు వింతగా నవ్వుతున్నాయి,

మనస్సు ఎంతో ఉల్లాసంగా వున్నది.

తన జీవితంలో— అంతకు మించి కోరుకోదగ్గది ఏమున్నది?

ఆమె నుండి ఏలాంటి సమాధానమూ రాకపోవటంతో ఆలోచనలకు ఆనకట్ట వేసి అరుంధతి మొఖంలోకి కన్నార్పకుండా చూశాడు.

ఆమెను చూస్తూనే ఉలిక్కిపడ్డాడు.

శిలావిగ్రహంలా కూర్చొని వున్న ఆమెను చూస్తూనే కలవరపడ్డాడు. ఆమె శూన్యంలోకి చూస్తున్నట్లు కనురెప్పలార్పకుండా కూర్చున్నది. ఆమె నుండి ఉచ్ఛ్వాస నిశ్వాసలైనా వెలువడుతున్నాయా లేదా అన్నంత నిశ్చలంగా కూర్చొని వున్నది.

ఆమె కన్నుల నుండి నీరు ఉబికి ధారలై కారుతోంది.

"అరుంధతీ!" చాలా సన్నగా కలవరపడుతూ పిలిచాడు.

ముందుకు వంగి, కుడిచేతిని ఆమె భుజం మీద వేసి కదిలించాడు.

అరుంధతి కళ్లు రెపరెపలాడించింది.

"అది ఏలా ఊహించుకోగలిగావ్ బావా!" నూతిలో నుండి మాటలు వెలువడుతున్నట్లున్నాయి.

"దానిలో తప్పేమున్నది?" ఉత్సాహంగా ముందుకు జరిగాడు. "ఇరవై రెండు సంవత్సరాల్లో జీవితంలో నీ సుఖాలన్నీ హరించిపోయినయ్యా అసలు నీవైనా జీవితాన్ని అనుభవించాలనే సహజ కోరికను ఎందుకు అణచి వేసుకోవాలి.. నీవు చేసుకున్న పాపమేమిటి?"

"నేను చేసుకున్న పాపమేమిటో నాకు తెలుసు...నా జీవితం ఇలా వెళ్లిపోవాలని వ్రాసి పెట్టి వున్నప్పుడు.. తప్పించటం ఎవ్వరి తరం" ఆమె మాటలు చాలా బరువుగా వున్నాయి. "అంతేకాదు బావా!.. నీలాంటి వాడికి నేను తగను!"

"ని గురించి చెప్పుకోవల్సింది నీవు కాదు. నేను!" తానేదో విజయం సాధించుతున్నట్లుగా ఉత్సాహితుడవుతున్నాడు రాజశేఖరం.

అరుంధతి చటుక్కున లేచి నిలబడింది, "ఏమైనా కానీయ్! అది నా నిశ్చయం. బావా!.. నీవు అరుణను చేసుకోవాలి!.. అరుణ నీకు తగిన పిల్ల!" ఒక్క క్షణం కూడా అక్కడ వుండలేను, ఆ మాటలు

అన్నీ తిరగవాతి వడివడిగా వంట యింట్లోకి వెళ్ళిపోయింది.

"అరుంధతీ!" పిచ్చిగా అరిచాడు. "ఇది అసంభవం అరుంధతీ!.. అసంభవం!.. నీవు నా దానివి.. నిన్ను కాదని నేను ఎవర్నీ వివాహం చేసుకోలేను.. చేసుకోను గూడా!"

రాజశేఖరం మనస్సంతా కలుషితమయి పోయింది!

* * *

రాజశేఖరం గోడ వైపుకు తిరిగి కళ్ళు మూసుకు పడుకున్నాడు.

అరుంధతికి అలాంటి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఏం వున్నది?

తన సౌఖ్యాన్ని వదులుకొని మరొకరి ఆనందానికి తాపత్రయ పడాల్సిన అవసరం ఆమె కెందుకు కలిగింది?

ఊహూఁ... పిచ్చిపిచ్చి ఆలోచనలతో, ఆశయాలతో తన జీవితాన్ని వ్యర్థం చేసుకుంటోంది!

ఆమెకు ప్రాపంచిక నైజాన్ని విపులీకరించాలి...

ఎవరో తలుపు కొట్టారు.

అరుణ వచ్చి తలుపు తీసింది.

రాజశేఖరం తలెత్తి చూచాడు.

"ఎక్స్‌ప్రెస్ డెలివరీ ఉత్తరం— అరుంధతికి!"

అరుణ సంతకం చేసి తీసుకొని వెనక్కి వచ్చి నిలబడ్డ అరుంధతికి ఇచ్చింది.

ఆత్రంగా అరుంధతి కవరు చించి చదివింది.

ఆమె ముఖంలో కొద్దిగా కలవరపాటు చూసిన ఇద్దరూ విషయం తెలుసుకోవాలని ఆతృత చెందారు!

"మా అత్తగారికి చాలా సీరియస్‌గా వున్నదట.. బావగారు వ్రాశారు— ఒకసారి వెంటనే వచ్చి చూసి వెళ్ళమని!"

"అరె! పాపం!" రాజశేఖరం జాలి చెందాడు. "ఎంత వయస్సు!"

"అరవై దాటి వుండవచ్చు!"

సాయంత్రం గోవన్న గుర్రపు బండిలో ఎక్కి చిన్న సూట్కేసుతో వెళ్ళిపోయింది అరుంధతి.

ఆలా వెళ్ళబోయేముందుగా— అరుణ అక్కడ లేకుండా చూసి —రాజశేఖరం దగ్గరగా వచ్చి, "నేను వీలయినంత తొందరలోనే వస్తాను బావా.. నీకు కావాల్సినవన్నీ ఏ లవమూ లోటు రాకుండా అరుణ చూస్తుంది. అంతేకాదు... నా కంటే గూడా చురుకుగా నీ కోరిక నాలిక మీదుండగానే నెరవేర్చ గల శక్తి ఆమెకున్నది!" చిన్నగా నవ్వింది.

రాజశేఖరం మాట్లాడలేదు. చిరాగ్గా ఆమె మొఖంలోకి చూచాడు.

"ఒకవిధంగా నా ఈ ప్రయాణం భగవంతుడు కల్పించిన సంఘటనేనేమో అనిపిస్తోంది.. అరుణతో ఒంటరిగా గడిపిన ఈ కొద్దిరోజుల్లో నీవు ఆమెను బాగా అర్థం చేసుకోగలుగుతావ్!"

"అర్థం చేసుకున్నా చేసుకోకపోయినా నీ ఊహలన్నీ వమ్ము అయ్యే మాట మాత్రం నిజం!" హేళనగా నవ్వాడు.

అరుంధతి మొఖం పక్కకు తిప్పుకున్నది.

* * *

ఇక్కడ మనం ఆలోచించదగ్గ విషయాలు కొన్ని వున్నాయి.

ఈలాంటి పరిస్థితులు ఏర్పడడానికి కారణం ఎవరూ అంటే 'వీరూ' అని ఎవ్వరూ చెప్పలేకపోవచ్చు. అటు, రాజశేఖరం తొందరపడ్డాడా అంటే సమాధానమూ గట్టిగా 'అవున'ని చెప్పలేం. ఎందుకంటే అతడు అరుంధతి గృహంలో ఆ ఉద్దేశ్యంతో కాలుపెట్టనే లేదు. అదీకాక— జరిగిన



సంగతి గుర్తించి విచారించాడు. ఎంతో బాధపడ్డాడు. అతడు కల్లో గూడా అరుంధతికి అలా జరగాలని ఊహించనూ లేదు—కోరనూలేదు!

దాన్తో—అంతకుముందు ఆమె మీద, తనను తిరస్కరించిందనే నెపంతో పేరుకుపోయిన కాస్తోకూస్తో కోపం గూడా—హరించుకుపోయింది. దాని స్థానే జాలి గూడ గూడుకట్టుకున్నది!

అందుకనే, ఆమె మాటల్లో దొర్లిన కొన్ని భావాలతో అతడి దాంపత్య జీవితానికి తిరిగి పునాదులు కట్టుకున్నాడు. తను పోగొట్టుకున్న సర్వసౌభాగ్యాలు తిరిగి పొందబోతున్నట్టుగా భ్రమించాడు— అంతే కాదు— దానివలన కూలిపోతున్న ఆమె జీవన విధాన్ని గూడా నిలబెట్టగలుగుతున్నాననే తృప్తి గూడా అతనిని ఆవరించుకపోయింది!— అందువలన అతడు ఎవరూ మార్చలేనంత దృఢమైన అభిప్రాయానికి వచ్చేశాడు!

అయితే—

ఈ పర్యవసానానికి అరుంధతే హేతువా అంటే—

అదీ చెప్పటం కష్టమే!

ఆమె ఎంత ధనవంతురాలయినా, ఒకప్పుడు స్వేచ్ఛలో మునిగి, అధికారాన్ని చేజిక్కించుకొని, తల్లిదండ్రులను వ్యతిరేకించి, రాజశేఖరాన్ని కాదన్నా— సంఘాన్ని, సంఘ ఆచారాల్ని ఎదిరించాలన్నంత వూహ ఆమెకు లేదు. తన భర్త పోయాడు కాబట్టి జీవితాంతం విధవగా గడపాలనేదే ఆమెలో పాతుకుపోయిన విశ్వాసం! ఆమె మనస్సు ఇంకా— పురాతనమైనా— దురాచారమైనా సరే—ఆ ఆచారాలకే కట్టుబడి వున్నది. ఇంతవరకు అలాంటి విప్లవాత్మకమైన భావాలను ఆమె నరిసరాల్లోకి ఎవ్వరూ తీసుకురాలేదు. రాజశేఖరం—అతను అనుకోకుండానే— ఆమెలో అలాంటి భావాలు రేకెత్తించేసరికి ఆమెనే పరిస్థితులు ఆలోచనలు, సంఘటనలు తన అదుపాజ్ఞలలోకి తీసుకున్నాయి. దాన్తో—రాజశేఖరం చేసిన ప్రతిపాదనలను సమూలంగా తిరస్కరించింది!

అయితే—ఆమె రాజశేఖరం రాగానే, 'అరుణను నీవు చేసుకోవాలి!' అని విపులంగా అతడికి ఎందుకు చెప్పలేదు అని ఎవరైనా ప్రశ్నించవచ్చు.

అరుణోపమానం

—ఆమె ప్రవృత్తి విప్లవాత్మకమైనది కాదని ఇప్పుడే అనుకున్నాం. అలాంటప్పుడు, వివాహం కాని అతగాడు—తను విధవ గనుక తన ప్రసక్తి లేదు— అరుణను వివాహం చేసుకోవటానికి అంగీకరించడా— అని అనుకున్నది. ఇన్నాళ్ళ నుండి అతడికి వివాహం కాకపోవటానికి అతడి కుంటికాలు గూడా ఒక కారణం అయివుండవచ్చు! అలాంటి పేచీలేవీ లేకుండా—అరుణ అంత విహీనగాని అరుణ— వివాహం చేసుకుంటున్నప్పుడు, కాస్త ఎగిరి గంతేస్తాడేమోనని గూడా ఆమె ఆపోహపడి వుండవచ్చు—అది న్యాయం గూడా!

కాని అలా జరగలేదు..

ఆమె ఆలోచనలన్నీ తల్లక్రిందులయినయి.

ఇక అరుణ సంగతి గూడా చూద్దాం—

అరుణ రాజశేఖరాన్ని వివాహం చేసుకోవటానికి ఎందుకు అంగీకరించింది? కుంటివాడిని ఎందుకు ఏలాంటి అభ్యంతరమూ లేకుండా ఒప్పుకున్నది?—ఇవి ఆమెకు, సంబంధించినంత వరకు ప్రశ్నలు!

ఒకటి చెప్పుకోవచ్చు దానికి కారణం—తనకు ఎవ్వరూ లేనప్పుడు, తను చిక్కుల్లో చిక్కుకున్నప్పుడు అరుంధతి రక్షించింది— ఇంత తిండి పెట్టి బట్ట యిచ్చింది— అటువంటి ఆమె కోరికను తిరస్కరించటానికి మనస్కరించక అంగీకరించి వుండవచ్చు!

లేదా— రాజశేఖరం 'కుంటి' అనే విరాట జాలితోనైనా అంగీకరించి వుండవచ్చు!

ఏది ఏమైనా— అన్నిటి కంటే విచిత్రమైన ప్రశ్న మరొకటి వున్నది..

రాజశేఖరం అనుమానించినట్లుగనే— ఒకనాడు ఏహ్యాలతో కసిరిగొట్టిన తనను తిరిగి అరుంధతి తన గృహానికి సాదరంగా ఎందుకు ఆహ్వానించింది? ఎందుకు జాలి చెందింది? ఎందుకు ఇష్టత ఏర్పరుచుకున్నది?— కానీ, దీనికి సమాధానం ఇంతవరకూ ఎక్కడా దొరకలేదు.. ఇకముందు ముందుగాని తెలుసుకో లేకపోవచ్చు..

అరుణ— వీళ్ళిద్దరి నడుమ పడి గిలగిలలాడి నలిగిపోతుందా అంటే ఏమో అదీ చెప్పటం కష్టమే!..

హేయంత్రాన్ని మ్రింగేసిన చీకటి రాజశేఖరం మనస్సును క్రమ్మివేసింది. చుక్కలు కిటికీలో నుండి తొంగిచూస్తూ రాజశేఖరం గుండెల్లో పొడుచుకుంటున్నాయి.

అరుణ అతడు పడుకున్న గదిలో కాలు పెట్టి తలెత్తకుండానే, "వడ్డించిది గంట అయింది!" అన్నది.

రాజశేఖరం తలెత్తాడు.

"వడ్డించమంటారా?"

"నీ యిష్టం!"

"నా యిష్టానికి కాదు.. వడ్డించమంటే వడ్డిస్తాను!"

తీరాగా అరుణ మొఖంలోకి చూచాడు.

"అరుంధతి నన్నెప్పుడూ ఇలా అడగలేదు.. నేనెప్పుడు ఏం చేస్తానో ఆమెకు బాగా తెలుసు!" అంటున్నట్టుగా విసుక్కొన్నాడు.

అరుణ గిరుక్కున వెనుతిరిగి లోపలకు వెళ్ళిపోయింది.

ఎందుకనో అరుణ ఎదురుగా నిల్చొని వుంటే, అతడి మనస్సు కలుషితమైపోతుంది.

అరుణ ఆ గృహంలో వుండి తనకు అరుంధతికి నడుమ అంతులేని అగాధాన్ని ఏర్పరుస్తున్నదనిపిస్తోంది రాజశేఖరానికి.

అరుణ మళ్ళీ వచ్చింది.

"వడ్డించాను!"

రాజశేఖరం చిన్నగా లేచాడు. వంటింట్లోకి నడిచాడు.

కంచం ముందు కూర్చుంటూ— "ఏకావాల్సినవన్నీ అక్కడవుంచి వెళ్ళు.. వడ్డించుకు తింటాను!" అన్నాడు.

ఒక్క క్షణమాగి, "అక్కయ్య అలా చేసేదేనా" ఏదో రోషంతో అన్నట్టుగా అన్నది అరుణ.

"అక్కయ్య అయితే ఎప్పుడూ చేయగలిగేది.. నీవు చేస్తావా అని అన్నా. అంతేగాని.. అక్కయ్యకున్న మనస్సు నీకు వున్నదా చెప్పు.. ఇదుగో అరుణా!.. నీవు నాతో అనవసరంగా ఏ విషయంలోనూ వాగ్వివాదానికి దిగవద్దు.. నేను చెప్పినట్లల్లా చేయటమే నీవు చేయవల్సిన పని!"

మరుక్షణంలో అరుణ అక్కడలేదు!

తరువాత పదిహేను నిమిషాలకు అన్నాని తినిపించుకొని బయటకు వచ్చాడు.

మధ్యగది దాటుతూ, గోడ వైపు తిరిగి ఏడుస్తూ నిలబడి వున్న అరుణను చూ,

ఒక్కక్షణం జాలి వేసిందతనికి. తను అనవసరంగా ఆ అమ్మాయిని బాధిస్తున్నాడేమో

'లేదు!' అని ఎక్కడి నుండో సమాధానం వస్తున్నట్లు వినిపించింది.

నడుస్తున్న వాడల్లా ఆగి, "నీ ఇంట్లో వుండటం నీ కిష్టం లేదా" అడిగాడు కర్కశంగా.

ఆమె ఏడుపు ఆపకుండానే, "నేనప్పుడే అన్నాను ఆమాట.. నేను వచ్చినంత మాత్రాన.. ఇంకెప్పుడూ అలా అనబోకండి! మీకా కిష్టం లేకపోతే చెప్పండి. ఏ బావిలో పడైనా దూకి చస్తాను!"

అతడి కోపం తారాస్థాయి నందుకున్నది.

"నా బాధతో అరుంధతి దుర్మార్గ వనితలా కనిపించేదని అంటదా? అనుకోవాలనేదా నీ ఉద్దేశ్యం.. చెప్పు! నేను నిన్ను అంతగా... నీవు ఆత్మహత్య చేసుకోవాలన్నంతగా హింసిస్తున్నానా చెప్పు అరుణా చెప్పు!" మీదిమీదికి వస్తూ అడిగాడు.

అతడి ప్రవర్తనకు విభ్రాంతి చెందుతూ గుడ్లప్పగించి చూడసాగింది అరుణ.

అరుంధతి వున్నడగా ఇద్దరూ ఎప్పుడూ ఇంతగా మొఖామొఖి కొట్లాడుకోలేదు

ఆమె వెళ్ళిన ఈ ఒక్క పూటలోనే తమ మధ్య ఇంత రభస జరగాలా!

ఏమిటి కారణం

ఎందుకవుతున్నది ఇలా!

అనుకుంటూ అక్కయ్య కడుతున్న కార్యాలన్నీ ఈ ఒక్క పూటలోనే ఇలా వివాదాలతో నడి...

ఆమె కళ్ళు తిరగసాగినయ్..

గదంతా కూలబడిపోయింది.

రాజశేఖరం తడబడుతూ ముందుకు వచ్చాడు.

చంకలోని కర్రను జారవిడుస్తూ కాంప్లెక్స్ ముందుకు వంగాడు.

అరుణ మొఖమంతా చెమటతో నిండిపోయింది. అద్యంత భారంతో శ్వాస విడుస్తున్నది. తల అటూ యిటూ వూగిస్తోంది.

రాజశేఖరం నడినడిగా లేచి, కర్రను చేతి క్రిందకు లాక్కొని వంట యింట్లోకి వెళ్ళాడు. గ్లాసుతో నీళ్ళు తెచ్చి ఆమె మొఖాన చల్లసాగాడు.

తరువాత అయిదు నిముషాలకు కళ్ళు తెరచి జాలిగా భయంగా అతడి ముఖంలోకి చూడసాగింది అరుణ.

ఆ చూపుకు అతడి హృదయం ద్రవించింది.

"అప్పుడప్పుడూ ఇలా వస్తుండేదా" చాలా నెమ్మదిగా అడిగాడు.

"ఊహూ...." తల అటూయిటూ త్రిప్పింది.

"మరెందుకిల పడిపోయావ్"

"ఏమో. ఏదో భయం వేసింది!" మాట ఎక్కడి నుండో లోతైన బావిలో నుంచి వస్తున్నట్లున్నది. "ఎందుకలా అయిందో తెలియదు!" తడబడింది.

"లే!"

ఆమె లేవటానికి ప్రయత్నించసాగింది.

"పట్టుకుండేదా"

"అక్కరలేదు!" తల అడ్డంగా తిప్పింది.

అంతలో ఆమె ముఖం ఎర్రగా కందినట్లయింది. చిన్న మనిషివి ఒకటకు ఉపసాగింది. అడుగులో అడుగు వేసుకుంటూ పడక గదిలోకి నడిచింది.

రాజశేఖరం అనుసరించాడు.

"కాసేపు పడుకో!"

అరుణ మంచం మీద పడుకున్నది.

మొఖమంతా తడిసి ముద్దయి వున్నది.

పక్కన వున్న తువ్వాలు తీసుకొని చిన్నగా అద్దసాగాడు.

ఏదో చిన్నపిల్లకు సేవ చేస్తున్నట్లుగా—లాలిస్తున్నట్లుగా పిలవ్వసాగాడు.

ఆమె కళ్ళు అతడి పరిచర్యకు కృతజ్ఞతతో మెరిసినయ్. ఆశలేని నిరాశలు కావటంలేదన్నట్లుగా కాంతితోనూ, బలంతోనూ నింపుకున్నయి. ఆమె ముఖం సిగ్గుతో ముడుచుకుంది. మానసికంగా ఎంతో తేరుకపడి స్వేచ్ఛగా తలెత్తి పిలవసాగింది

ఆమె కళ్ళల్లోకి చూస్తూ అలాగే వుండిపోయాడు రాజశేఖరం. ఆ నల్లటి కనుపాపలతో గులాబీలా మెరుస్తున్న ఆమె ఆ నవ్వు, ఆ వెలుగు—అతడిని కంపింపజేసింది!

మరుక్షణంలోనే అరుంధతి గుర్తుకు వచ్చింది.

చటుక్కున వెనక్కు తిరిగి ఆ గదినుంచి బయటకు వచ్చేశాడు రాజశేఖరం.

బయట నిలబడి, మొఖాన పట్టిన చెమటను తుడుచుకుంటూ, శూన్యంలోకి చూస్తూ వుండిపోయాడు రాజశేఖరం!

* * *

"ఇంకా ట్యూషన్‌కు వెళ్ళలేదేం?"

"వెళ్ళలేదు!"

"అదే ఎందుకు వెళ్ళలేదని అడుగుతున్నాను.. ఆరోగ్యం బాగాలేదా?"

"ఆరోగ్యంగానే వున్నది!"

"మరి?"

"అక్కయ్య వచ్చిందా? ట్యూషన్‌కి వెళ్ళదలుచుకోలేదు!"


"ఎందుకని" ముందుకు వంగాడు కళ్ళు పెద్దవిచేసికొని.

ఆమె ఒక్కక్షణమాగి, "మీకు కోపమైనా కావాల్సి వస్తుందేమోనని!" కోరగా చూస్తూ అన్నది.

"మంచి అనరా లేకుండా కొన్ని గంటలైనా గడపలేని అసమర్థుడ ననుకుంటున్నావా నేను." మొఖాన మొగం పెట్టుకొని అన్నాడు.

అతడి కంఠానికి ఆమె బిత్తరపోయింది.

భయంతో కళ్ళు రెపరెప లాడిస్తూ



"అని నా ఉద్దేశ్యం కాదు!" అన్నది.

ఆలస్యం చేయకుండానే, "అయితే మీ అక్కయ్య ఉద్దేశ్యమా?" అన్నాడు.

"అవును!" అంటుందేమోనని ఆత్రంగా చూచాడు. అలా అనివుంటే కలుషితమైన ఆ సమయంలో గూడా తనకు తృప్తి అనిపించేలావున్నది మనస్సు.

"కాదు!" అన్నది అరుణ నిశ్చలంగా శూన్యంలోకి చూస్తూ.

ఇక ఒక్క క్షణం కూడా అక్కడ వుండకుండా లోపలికి వెళ్ళిపోయింది.

విసురుగా తలను అటూ యిటూ త్రిప్పసాగాడు. కర్రను చంక కిందను జేర్చుకున్నాడు. ఆమెను వెంబడిస్తున్నట్లుగా ఆమె గదిలోకి పరుగెత్తాడు.

"ట్యూషన్‌కు వెళ్ళు.. నీవు ఇక్కడ ఒక్క గంట లేనంతనే నేనేమీ చచ్చిపోను!" అన్నాడు అగ్నికి ఆజ్యం వేస్తున్నట్లుగా—ఆమె ముఖానికి మరింత వేదనను తోడుజేస్తూ.

అరుణ భయంతో—అతడి ప్రవర్తన వలన కలిగిన భయంతో గిలగిలలాడిపోసాగింది.

మొఖం పక్కకు తిప్పుకొని ఏడ్వసాగింది.

"ఇదొకటి —మాటకు ముందు ఆ ఏడుపు దేనికి? నేను నిన్నేమైనా కొడుతున్నానా, తిడుతున్నానా?" రంయ్యిన లేచాడు.

ఆమె రెండు చేతులతోనూ మొఖాన్ని కప్పుకున్నది. ఆమె ఏడుపు మరింత ఎక్కువ అయింది.

"ఏమిటీ వ్యక్తి!" ఆమె విస్తుపోసాగింది.

ఆయన ఆ గృహంలో కాలు పెట్టిన నాటి నుండీ ఎప్పుడూ క్రితం సాయంత్రం నుండీ ప్రవర్తిస్తున్నట్లుగా ప్రవర్తించ లేదు!

అరుణోదయం

తనేం చేసింది?

తను చేసిన తప్పేమిటి?

అతడి ప్రవర్తనకు— అలాంటి ప్రవర్తనకు హేతువేమిటి?

తనలాంటి మనిషితోటి—తన జీవితం తన అక్కయ్య ఉద్దేశ్యం అలా —ముడిబడబోతున్నది?

భగవాన్!

ఆమె కళ్ళు తిరగసాగినయ్!

మంచంకోడు పట్టుకొని అక్కడే చెమటలు క్రక్కుతూ నిలబడిపోయింది.

ఆమె అటూ యిటూ వూగిపోతున్నది.

మంకోక్షణంలో ఆమె అక్కడే కుప్పలా కూలిపోతుందనగా రాజశేఖరం ముందుకు దూకుతున్నట్లుగా అడుగులేసి, ఆమెను పట్టుకున్నాడు. బలంగా పక్కకు లాగి మంచంమీద పడుకోపెట్టాడు.

అంతటితో రాజశేఖరం ఆవేశమంతా చప్పగా చల్లారిపోయింది! కోపాన్నంతా మర్చిపోయాడు...

పడిపడిగా వంట యింట్లోకి వెళ్ళి మంచినీళ్ళ గ్లాసుతో ఆమె దగ్గరకు వచ్చాడు.

జాలి నిండిన గుండెతో ఆమెకు సపర్యలు చేయసాగాడు!

* * *

"గోపన్నా! సాయంత్రం గనుక ఖాళీగా వుంటే పెందరాళే ఇంటికిరా.. ఎక్కడికైనా వెళ్దాం!"

"అలాగే బాబూ!"

కాస్త ఆ యింటికి, అందునా అరుణకు దూరంగా తిరగాలనిపిస్తోంది రాజశేఖరానికి.

"అరుంధతి ఎప్పుడు వస్తుంద ఏమో" అని ఒక్కరోజులోనే కొట్టుకుపోసాగాడు.

ఐదుగంటలకే గోపన్న బండిని తీసుకొని వచ్చాడు.

ఆ వూరువచ్చిన తరువాత మొట్టమొదటిసారిగా ఆ యింటినుండి బయటకు కాలు పెడుతున్నాము. ఏదో స్వేచ్ఛ కావాలన్నట్లు ఏదో స్వేచ్ఛ పొందబోతున్నట్లు.

గుర్రాలు మార్చకుండగా గోపన్న వచ్చి, "అమ్మ గారిని గూడా తీసుకు వెళ్దామా బాబూ!" అడిగాడు.

"ఎందుకు" అన్నాడు నుదురు ముడివేసి. మరుక్షణంలోనే అతడి ముందు తేలికవ్వటం ఇష్టంలేక, "నేనేదో నాలుగు రోజుల్లో వూరికే తిరిగి వద్దామనుకుంటున్నాను.. అనవసరంగా ఆమె ఎందుకు?" అని నవ్వాడు.

"కాదులే బాబు! అంతంత కొంపలో ఆమె మాత్రం ఒక్కతెలా వుంటుంది?... అరుంధతమ్మ గారు గూడా ఎన్నడూ ఆమెను ఒంటరిగా వదిలి వెళ్ళలేదు!" అన్నాడు. చాలా చొరవ తీసుకుంటున్నట్లుగా.

రాజశేఖరానికి చిరాకు వేసింది అతడి అసంగతమైన ప్రసంగానికి.

"అంతే అడుగు.. వస్తే రాకపోతే మాత్రమే ఇబ్బందేమిటి" అన్నాడు విసుక్కుంటున్నట్లుగా— కాస్త గంభీరతను గూడా వహించి.

తనేదో కాస్త తేలిగ్గా వూపిరి పీల్చుకుందామని బయటకు వెళుతుంటే ఈ గోపన్న వ్యవహారమేమిటి మధ్యలో— అసలు ఎవరికీ ఇంట్లో అంతగా చనువివ్వకూడదు— అరుంధతి రాగానే చెప్పాలి!

గోపన్న వెళ్ళి వచ్చాడు.

"వస్తున్నద" ఆత్రంగా అడిగాడు.

"రానన్నది బాబూ!"

తేలిగ్గా శ్వాస పీల్చుకున్నాడు రాజశేఖరం.

"మీరు రమ్మంటే గాని రాదు బాబూ!... ఆమెకు అసలే అభిమానం జాస్తి!"


అతడి మాటలు తలా తోక లేకుండా వున్నట్లనిపించగా ముళ్ళ మీద నుల్చున్నట్లుగా గిలగిలలాడాడు రాజశేఖరం.

"ఆమె రానంటుంటే నన్నేం చేయమంటావ్?" చిరాగ్గా అన్నాడు.

గోపన్న జంకుతునే—"మీరు రమ్మనమనండి!.. వస్తుంది!" అన్నాడు నసుగుతున్నట్లుగా.

కోపంతో విసురుగా చేతిలో పుస్తకాన్ని టేబుల్ మీదకు విసిరివేసి

అది మీ వెంట్రుకే అయ్యుంటుంది సార్!



ఆమె గదిలోకి వెళ్ళాడు.

"ఇతరుల ముందు గూడా నన్ను తక్కువ చేయాలనుకుంటున్నావా?.. లేక బ్రతిమాలించుకోవటం నీకు సరదావా?.. బయల్దేరు! వెంటనే బయల్దేరు!"

"నేను రాను!"

"ఎందుకని?"

"నా కిష్టం లేనప్పుడు నాకు రావాల్సిన పనే వున్నది?"

"అంటే నీ ఉద్దేశ్యం— మనస్సులో ఒకటి పెట్టుకొని పైకి ఒకటి అంటున్నాననా?... నీవు రావడం ఇష్టం లేకపోతే ఎందుకు రమ్మంటాను?" అతడి అభిమానం దెబ్బతిన్నది. ఆమె సూటియైన ప్రశ్న నుండి అతడు ఎటూ తప్పుకో లేకపోయాడు.

"ఏమో.. అవన్నీ నాకు తెలియవు" అన్నది తలెత్తకుండానే.

"ఏమో.. అవన్నీ నాకూ తెలియవు! ఐదు నిముషాల్లో తయారయి నాతోపాటు రావాలి!" అంటూనే వెనక్కు తిరిగి బయటకు వచ్చేశాడు ఆమె గదిలో నుండి.

రాజశేఖరానికి గోపన్న ముందు వోడి పోతానేమోనని పౌరుష మొచ్చింది. ఆమెను ఎలాగైనా తనతో పాటు తీసుకువెళ్ళాలనే పట్టుదల హెచ్చింది.

తరువాత పది నిముషాలకు—రాజశేఖరం కారులో ఎక్కి కూర్చొన్న తరువాత— అరుణ బయటకు వచ్చింది.

క్షణం ఆమెను చూస్తూనే విభ్రాంతి జెందడు రాజశేఖరం. ఇంతవరకు ఆమెను ఎన్నడూ అలాంటి ఆహార్యంలోనూ, అలాంటి అందంతోనూ చూడలేదు. లైటు గులాబి రంగు టెర్లిన్ చీరె కట్టుకున్నది. అదే రంగు జాకెట్టు. పక్కపాపిడి తీసుకున్న వత్తైన జుట్టులో ఎడంవైపుగా రోగులాబి. నుదుట పొడుగ్గా దోసగింజలా తిలకం దిద్దు.. క్షణం సర్వం మరిచి ఆమెనూ, ఆమె నడకనూ చూస్తూ కూర్చుండి పోయాడు రాజశేఖరం.

మరుక్షణంలోనే అరుంధతి గుర్తుకు వచ్చింది. ముఖమంతా రంగులు మారగా చెమటలు పట్టసాగింది.

బిగుసుకు కూర్చొని— శూన్యంలోకి చూడసాగాడు.

గోపన్న వెనగ్గా ఇంటికి తాళం వేసివచ్చి అరుణ ఎక్కిన తరువాత తనూ ఎక్కి బండిని కదిలించాడు.

అతడి కళ్ళు గర్వంతో మెరుస్తున్నాయి.

దానికీ కారణం వున్నది— అరుంధతి వెళుతూ వెళుతూ అతడితో చెప్పింది— ఈ రోజున రాజశేఖరం అలాంటి కోరిక కోరి వుండకపోయినా అతడే వాళ్ళిద్దరూ కలిసి అలా షికారుకు వెళ్లేటందుకు ప్రతిపాదన చేసి వుండేవాడు.

వూళ్ళో నాలుగు రోడ్లూ తిరిగారు.

ఇద్దరూ—రైల్లో ప్రయాణీకుల్లా ఒకళ్లకు ఒకళ్లు తెలియని వాళ్ళలా— వాళ్లకు వాళ్లే ఏవేవో వూహించుకుంటూ కూర్చుండిపోయారు.

రోడ్లన్నీ జనంతో నిండి—ఆ సాయంత్రం ఏదో నిండుగా, గంభీరంగా— వాళ్ల మనస్సుల్లాగానే వున్నట్లనిపించింది.

"ఏదైనా సినిమాహాలుకు తీసుకు వెళ్మమంటారా బాబు!" గోపన్న అడిగాడు.

"వద్దు.. వద్దు!" రాజశేఖరం అరుణా ఒక్కసారే అన్నారు.

అలా అంటూనే ఒకళ్ల మొఖంలోకి ఒకళ్ళు విచిత్రంగా చూసుకున్నారు.

ఇద్దరికీ నిప్పుల మీద కూర్చున్నట్లు గానే వున్నది.

"వద్దు.. ఎక్కడనైనా.. మనుష్యులు అంతగా తిరగని ప్రదేశంలోకి తీసుకువెళ్ళు.. విశ్రాంతిగా కాస్సేపు కూర్చొని వద్దాం!"

బండిని అమరావతీ రోడ్డు మీదకు తిప్పాడు.

—ఇప్పుడు "కాదూ—వెనక్కు తిరిగి ఇంటికి వెళ్దాం అనుకున్నా"— గోపన్న ముందు ఏదో తప్పు చేసినట్లుగా మొఖం పెట్టవల్సి వస్తోంది.

అలా రెండుమైళ్ళు — కాలేజీ హాస్టల్స్ దాటేంతవరకు వాళ్లకు మౌనమే శరణ్యమయింది.

అక్కడ రోడ్డు ప్రక్కన గడ్డిని చూస్తూనే—"కాసేపు బండి ఆపు గోపన్నా.. ఇక్కడ కూర్చుంటాం!" అన్నాడు.

బండి ఆగింది.

సూర్యుణ్ణి కొండలు కడుపులో దాచుకున్నాయి.

"అరుణా. దిగు.. కాసేపు ఇక్కడ కూర్చుందాం!" చాలా సహజంగానూ, సాత్వికంగానూ వున్నది కంఠం.

అరుణ దిగింది.

రాజశేఖరం దిగుతుంటే "పట్నంకో వుంటారా?" అని అడగబోతుండగానే అతని భుజం మీద చేయి వేసి క్రిందకు దిగాడు.

ఆమె రోడ్డు ప్రక్కగా నడవసాగింది.

రోడ్డుకు అటూ యిటూగా వున్న పచ్చటి గడ్డి కూర్చోమన్నట్లుగా ఆహ్వానిస్తోంది. ఆ చల్లని వాతావరణంలో దూరంగా ప్యాక్టరీ గొట్టాలలోనుండి వస్తున్న పొగ విస్తృతంగా వున్నది. దూరాన రోడ్లను కప్పేస్తున్నట్లుగా వున్న ఒకటిరెండు మర్రిచెట్లు ఏదో భయంకరంగా అటు పోయే ప్రయాణీకుల్ని తమ ఒళ్ళోకి లాక్కుంటున్నట్లుగా వున్నాయి.

రాజశేఖరం గడ్డిలో కూర్చొని ఒక్కసారి నలువైపులా చూశాడు. దూరంగా నున్న రేడియో స్థంభాల మీద ఒక్క క్షణం చూపు నిలిచింది. ఆ పైన మంగళగిరికొండ.. దాని మీద అందంగా తెల్లగా మెరుస్తున్న పానకాలస్వామి దేవాలయం..

"మంగళగిరి ఎప్పుడైనా వెళ్ళావా అరుణా?"

"లేదు!"

"అమరావతి?"

"లేదు..!" తల అడ్డంగా తిప్పింది.

అటు పోతున్న ఒకళ్లిద్దరు వీళ్లిద్దర్ని వింతగా చూస్తూ ముందు కడుగులు వేస్తున్నారు.

"నీవువచ్చాళ్ళయిందా అరుంధతి దగ్గరకు వచ్చి?"

"సంవత్సరం దాటిందేమో..!"

ఒక్కక్షణం ఏవేవో తెలియని ఆలోచనలు అతడిని ఉక్కిరిబిక్కిరి చేసి మరో ప్రపంచంలో పడవేసినయి. అయోమయంగా అర్థరహితంగా ఆమె మొఖంలోకి కన్నార్పకుండా చూస్తూ "అరుంధతి నిన్ను ఎందుకు తీసుకువచ్చుకున్నదో నీకు తెలుసా?" అడిగాడు.

ఆత్రంగా గుండెలు బిగపట్టుకొని ఆమె సమాధానం కోసరం చూడసాగాడు.

"జాలితో.."

"దేనికి?"

"నేను ఎవ్వరూలేని అనాధను గనుక..!"

"సరే! అలాగే అనుకుందాం.. మరినన్నెందుకు తీసుకువచ్చిందో నీకు తెలుసా?"

అరుణ బిత్తరపోతూ అతడి వంక కన్నార్పకుండా చూడసాగింది.

తరువాత కొద్దిక్షణాలకు కళ్ళు బయ

తగా వోగం వార్చి, వేళ్లతో గడ్డిని అటూ యిటూ కదుపుతూ, "ఏమో.. నాకేం తెలుసు." అన్నది.

"ఉహూ. నాకు తెలియదు!" అని తల అటూ యిటూ త్రిప్పసాగింది. ఆమె ముఖం కందగడ్డలా అయింది.

రాజశేఖరం ఆలస్యం చేయకుండానే, "నేనూ అరుంధతీ కొద్దిరోజులలో వివాహం చేసుకోబోతున్నామనైనా నీకు తెలుసా?" అమాట అంటూ చటుక్కున మొఖం పక్కకు త్రిప్పుకున్నాడు.

"అక్క —!" ఒక్క ఉదుటున ఆ మాట ఆమెనుండి వెలువడింది.

"అవును —అరుంధతీ నేనే!" నొక్కి నొక్కి అన్నాడు —అతడి కంఠంలో ఏదో తెలికదనం గూడా మిళితమైయున్నది.

సహజంగా మానవుడి ప్రవృత్తి - తన నుండి తన ప్రియమైన వస్తువు నెవరు దూరం చేస్తున్నారో తెలుసుకున్నప్పుడు ఆ వ్యక్తిని ద్వేషించటం - వీలు చిక్కినప్పుడల్లా మనస్సును గాయపరచటం మాటలలో చిత్రహింస చేయటం జరుగుతుంది. అలాగే రాజశేఖరాన్ని,—తనకు అరుంధతిని అరుణ దూరం చేస్తున్నది— అనే ఊహ నరనరాన వ్యాపించి వున్నది. అందుకనే ఆమెను అమితంగా ద్వేషిస్తున్నాడు. కసురుకుంటున్నాడు. కోపగిస్తున్నాడు. ఆమె మనస్సును అన్నివిధాలా గాయపరుస్తున్నాడు.

గాలి రంయ్‌న వీచింది.

ఆపైన — వాళ్ల భావోద్రేకాల నడుమ మాటల నడుమ —మబ్బులు ఎప్పుడు పట్టినవో —జల్లు విపరీతంగా కొట్టసాగింది.

వీళ్లను తుంటరిగా వదిలి, చాలాదూరం గా వెళ్లిన పన్న పరుగెత్తుకుంటూ వచ్చాడు.

రాజశేఖరం లేచి నిలబడ్డాడు.

పాలిపోయిన మొఖంతో, అరుణా అచేతనంగా లేచి నిలబడింది. తూలుతున్నట్లుగా ముందుకు అడుగులు వేయసాగింది.

రాజశేఖరం అనుసరించాడు.

వాళ్లిద్దరూ బండి ఎక్కేటప్పటికే తడిసి ముద్దయ్యారు.

అరుణ వణుకుతున్న పళ్లను బిగించి, మోకాళ్ల మీద గడ్డాన్ని ఆనించి శూన్యంలోకి చూస్తూ కూర్చున్నది.

రాజశేఖరం మనస్సు ఏదో తెలియని తేలికదనంతో— స్వేచ్ఛగా హాయిగా తేలిపోతుంది.

చివరికి కూర్చున్న అతడు తడుస్తున్నట్లైనా బాధపడటంలేదు.

"ఎక్కడైనా ఆపమంటారా బాబూ." గోపన్న అడిగాడు వెనక్కు తిరిగి. "మీరు బాగా తడిసిపోతున్నారల్లే వున్నది!"

"అక్కర్లేదు.. పోనీయి!"

ఇంటికి వెళ్లేటప్పటికి వాళ్ల శరీరాలు నదిలో మునిగి బయటకు వచ్చినట్లున్నాయి.

తరువాత అరగంటకు తల ఒళ్లు తుడుచుకొని భోజనానికి ఆయత్తమయ్యాడు రాజశేఖరం!

*   *   *

రాత్రి నిద్రలేని అరుణకు చాలా ఆలస్యంగా మెలకువ వచ్చింది. ఆమె కళ్లు ఎర్రబడి మొఖమంతా పీక్కుపోయి వున్నది. క్షణక్షణానికి ఆమెను దహించివేసే ప్రశ్న— 'ఎందుకిలా జగింది?' అనే!

కిటికీలో నుండి తొంగి చూస్తున్న సూర్యుడు మరింత కలవరపరిచాడు.

వడివడిగా లేచింది.

"కాఫీ అయినా పెట్టలేదు! ఆయన ఏం చేస్తున్నారు?"

రాజశేఖరం పడుకున్న గదిలోకి వచ్చి విభ్రాంతి జెందింది. ఇంకా అతడు లేవనే లేదు!

ఇంకొద్దిగా ముందుకు వచ్చి దోమతెర తొలగించి చూచింది.

అతడు, బరికిడయినా కప్పుకున్న దుప్పటయినా తీయలేదు. పెద్దగా ఒక్కసారి మూలిగి, పక్కకు ఒత్తిగిల్లి మాత్రం పడుకున్నాడు.

"ఏమిటి? ఏమైంది?.. లేవండి!" అన్నది ఆత్రంగా కాస్త ముందుకు వంగి.

దుప్పటి తొలగించి పేలవంగా అరుణ మొఖంలోకి చూస్తూ, "వళ్లంతా నొప్పులుగా వున్నది.. తలంతా బరువుగా...ఏమిటోగా వున్నది!" అని మొఖం పక్కకు తిప్పుకోబోయాడు.

"జ్వరంగాని రాలేదు గద?"

రాజశేఖరం చేయెత్తాడు. "చూడు!"

అరుణ అతడి చేయి తాకి చూచింది.

"మాడిపోతున్నది!" అన్నది భయం భయంగా అతడి మొఖంలోకి చూస్తూ:

"రాత్రి రెండుసార్లు వాంతులు గూడా అయినాయి!"

"ఎందుకని?"

"ఏమో!" చిన్నగా నవ్వటానికి ప్రయత్నించాడు.

"నన్నెందుకు లేపలేదు?" మాటలు ముడి వేసి అడిగింది.

"..అంతగా అవసరం అనిపించలేదు!" నిర్లిప్తంగా అని పక్కకు తిరిగి పడుకొని ముసుగు కప్పుకున్నాడు. "కాఫీ తయారవ్వగానే లేపు.. మొఖం కడుక్కొని త్రాగుతాను!"

"..డాక్టర్‌కు కబురంప వద్దా?"

"నాకు అంత పెద్ద రోగమేమీ లేదుగాని అనవసరంగా నీవు గాభరా పడి నన్ను గాభరా పెట్టబోకు!" విసుగ్గా, విసురుగా వచ్చినయి ఆ మాటలు.

అరుణ క్షణం ముందుకు వంగి ఏదో కోపంతో అనబోయింది. కాని నిగ్రహం వహించటంతో, ఒక్క నిట్టూర్పు విడిచి వెనక్కు తిరిగి వంట యింట్లోకి వెళ్లి, కాఫీకి నీళ్లు పెట్టి మీద పడవేయటంతో నిమగ్నురాలయిపోయింది!

కాఫీ తయారయ్యేటప్పటికి యిరవై నిముషాలు పట్టింది.

ఆమె తిరిగి పేస్టూ, నీళ్లూ తీసుకొని వచ్చేటప్పటికి లేచి తల పట్టుకొని కూర్చొని వున్నాడు రాజశేఖరం.

"కండ్లు తిరుగుతున్నయ్యా?"

"లేదు!"

"బాత్‌రూంలోకి రాగలరా... ఇక్కడే బేసిన్ తెచ్చి పట్టమంటూ?"

అతడు ఆమె మాటలను వినిపించుకోకుండానే, "గోపన్నను పిలువు" అన్నాడు.

"దేనికి?.. ఏం కావాలో చెప్పండి!"

"నన్ను అనవసరంగా విసిగించబోకమని నీకు లక్షసార్లు చెప్పాను!!! నేను చెప్పిన పని చేయటమే నీ వంతు!" తీవ్రంగా అన్నాడు తలెత్తి.

అతడి మాటలకు ఆమె మొఖం జేవురించింది. కోపం గుండెల్ని తక్కింది. విసురుగా బయటకు నడిచి పక్కగా వున్న గోపన్న గుడిసె దగ్గరకు అడుగులు వేసింది.

(ఇంకా వుంది)

బ్రతుకు భయం

(15 వ పేజీ తరువాయి)

అంటే ధర్మరాజు అప్పుడప్పుడు యీవిధంగా తనకుతోచింది చేయమనటం అలవాటే. అందువలన రాజయ్య 'అట్లాగే' అనిచెప్పి క్రిందకువచ్చాడు.

ధర్మరాజు రెండంతస్తుల మేడకెదురుగా ఒక సత్రంవుంది ఆసత్రం పగలంతా ఖాళీగా వుంటుంది. చీకటి పడేసరికి దానినిండా జనంచేరుతారు. అందులో చాలమంది అడుక్కుతినే వాళ్ళు, కుంటివాళ్ళు, గుడ్డివాళ్ళు వుంటారు. చాలారాత్రివరకు అరపులు, కేకలు, మూలుగులు, పిచ్చిపాటలు అక్కడ వినబడుతూనే వుంటాయి. అక్కడి వాళ్ళంతా ఆసత్రాన్ని వోపిచ్చాసుపత్రినిచూసినట్లు చూస్తారు. కాని అందులో వాళ్ళకి బయటవాళ్ళను గురించి ఏమీ సంబంధం వుండదు. సాయంత్రంవరకు కడుపునింపుకోటానికిప్రయత్నంచేసి, కడుపునిండిన తర్వాత నిద్రపట్టేవరకు కూనిరాగంతీసి నిద్రపట్టినతర్వాత యీప్రపంచాన్ని మరచిపోవడం అలవాటు.

రాజయ్య అక్కడకువెళ్ళేసరికి సత్రమంతా సద్దుమణిగి వుంది. చాలమంది చలి వలన ముడుచుకొని పడుకున్నారు. ఒకళ్ళకు మరొకళ్ళకు మధ్యనవున్న చోటు చాల తక్కువ. స్త్రీలు, పురుషులు, పిల్లలు అంతా పడుకొనివున్నారు. కాని ఒకమూల మాత్రం వో స్త్రీ గోడకు చేరగిలబడి కూర్చుని వుంది. వీధిలైటు వెలుతురు ఆమె వరకు వచ్చి మసక బడింది. ఆసత్రానికంతకూ ఆవీధిలైటు వెలుతురే. ఎప్పుడైనా కోపం వచ్చి అదివెలగటం మానివేస్తే సత్రం చీకటిలో మునిగిపోయి వుంటుంది.

చిరువెలుతురుతో గోడకు చేరగిలబడి వున్న ఆమెను పరిశీలనగాచూశాడు రాజయ్య. ఆమె పెదవులు ఎందుకో కదులుతున్నాయి చలికికావచ్చు లేదా యిప్పటివరకు పాడిన పాటను గొణుక్కుంటూ వుండవచ్చు.

''యిక్కడ పాటలు పాడేది ఎవరు?' అడిగాడు రాజయ్య. ఆప్రశ్న విని ఆమె ఒక్కసారి వులిక్కిపడింది. కొంచెంసేపు మౌనంగావుండి వచ్చిన వ్యక్తివంక తేరిపార చూసి 'నేనే' అంది. ఆమెవంక పరిశీలనగా చూసి ''బాబుగారు నిన్ను ఒకసారి రమ్మంటున్నారు''అన్నాడు రాజయ్య.

'సరే' అని అనుసరించింది ఆమె.

తలుపు తెరచిన చప్పుడు విని చెవులు రిక్కించాడు ధర్మరాజు. క్రొత్తరకం అడుగుల చప్పుడు విన్పించింది.

''పాటలుపాడే అమ్మాయి వచ్చింది బాబూ!''

''వూ'' అని గంభీరంగాఅని కొంచెంసేపు వూరుకున్నాడు. ఆమెను చూడలేక పోయినా ఆమెరూపం అతని మనసులో ఒకరకం అగుపడుతూవుంది.

గంటసేపట్నుంచి పాటలు పాడే వ్యక్తి పిలిచి ఏదో అనాలని అనుకున్నాడు. కాని ఆమె ఎదురుగా నిలబడి వుండేసరికి ఏమి మాట్లాడలేక పోతున్నాడు. అంతకు ముందు ఆమె పాట వింటూవుంటే ఈర్ష్య, క్రోధం కల్గేవి. యీరెండు గుండెలో మెదులుతూ వుండగానే ఆమెచచ్చిపోవాలని కోరుకున్నాడు. కాని యిప్పుడు గంభీరంగా మారిపోయాడు. ఆమెముందు మాట్లాడ లేక పోతున్నాడు.

''నన్నుపిలిపించిన పనేమిటో చెప్పండి'' నెమ్మదిగా తడబడుతూ అడిగింది ఆమె. ఆకంఠంలో నిశ్చలత, ఆశ, అగుపడ్డాయి రాజుకి. తడబాటు అగుపడలేదు.

''ఏమీలేదు....నువ్వు వెళ్ళిపో''

ఆమెవెళ్ళిపోతున్న అడుగుల చప్పుడు విన్నాడు. రాజయ్య ఆమెను గేటుబయటకు పంపినతర్వాత ధర్మరాజు గదిలోకి వచ్చాడు.

''రాజయ్యా ఆ అమ్మాయి ఎవరు?'' ధర్మరాజు అడిగేడు.

''ఎవరో అడుక్కుతినేది బాబూ. సత్రములో పడుకొని పాడుకొంటూ వుంది.''

వులిక్కిపడ్డాడు ధర్మరాజు.

అడుక్కుతినేవానికి బ్రతుకుమీద ఆశ. దానికి ఏమివుందని— ఏమిమిగులుతుందని బ్రతకాలి. రోజూ అడుక్కుతింటూ వుండే దానికికూడా బ్రతుకుమీద ఆశ ఎందుకు వుండాలి.

యీ ఆశకి, బ్రతుక్కీ, మనిషికి ఏదో సంబంధమున్నట్లు అగుపడింది ధర్మరాజుకి.

''ఏమిటో బాబూ. మీరుచేసే పనులు అర్థంకావు. ఆమెను ఎందుకు పిలిపించారో— ఎందుకు పంపించారో తెలియదు. పడుకోండి చాల ప్రొద్దుపోయింది.'' అని రాజయ్యగదిలో నుంచి వెళ్ళిపోయాడు.

ఆమాటలు ధర్మరాజుకి వినబడలేదు. ఎక్కడనో ఆలోచిస్తున్నాడు. ఆమె పిచ్చిదై ఎందుకు వుండకూడదు. నిజంగా పిచ్చిదే అయివుంటుంది. కళ్ళున్న రాజయ్య తెలుసుకోలేకపోయాడు ఆమె పిచ్చిదని. కళ్ళులేక తను మనసుతో చూశాడు. నిజంగా ఆమె పిచ్చిదే. ఏమీలేకుండా ఎందుకు అలా బ్రతుకుమీద కోరికతో పాడుకుంటుంది.

ధర్మరాజుకి ఆమెపిచ్చిదిగాను, లోకంలో మిగిలిన వాళ్ళంతా మోసంచేసే వాళ్ళుగాను అగుపడ్డారు. వెంటనే ఆ అమ్మాయిని పిలిచి చెప్పాలనిపించింది. ''నీకు బ్రతుకు మీద ఆశ ఉండకూడదు. నీలాంటివాళ్ళు, నాలాంటివాళ్ళు యీప్రపంచానికి అనవసరం. యీప్రపంచానికి మనం అనవసరం. బ్రతకటానికి ఆశఒక్కటే చాలదు. యింకా లౌకికంగా చాలా హంగులు కావాలి. నాకు కళ్ళు లేవు. నీకుకళ్ళుతప్ప మిగిలినవి లేవు. అంటే ధనం—మేడ— అమ్మ—నౌకర్లు నీకులేరు కాబట్టి ఆపాటపాడటం ఆపివేసి తీరికగా కూర్చుని చచ్చిపోవటానికి ఆలోచించు.''

కాని ఆమాటలు ధర్మరాజు ఎవరితోనూ అనలేదు. మనసులోనే చెప్పుకున్నారు.

గడియారం పన్నెండుసార్లు మ్రోగింది.. యింకా నాలుగు గంటలు ఆగి యీరోజు పోయి మరోరోజులో వుండిపోతాడుతను. రోజుకిరోజుకి తన ఆలోచనంతేనా—యీ రోజు మారిపోతే శనివారం వస్తుంది. రాజయ్య ప్రొద్దున్నే తనను గుళ్ళోకి తీసుకు వెళ్తాడు.

గుడి..... అందరూ ఆదుర్దాగా వెళ్ళే ప్రదేశం. అక్కడఏదో శాంతివుందని వెతుక్కునే చోటు.

ప్రతిశనివారం రాజయ్య తనను గుడికి తీసుకు వెళ్తాడు. కాని రాజయ్యవెంట వెళ్ళినట్లువుండదుతనకి. ఏదో మహత్తర శక్తి వెంట లాగినట్లువుంటుంది.

దేవుణ్ణి తను యింతవరకు చూడలేదు. కాని చూడనిరూపం అదోకరకంగా మెదడులో మెదులుతూ వుంటుంది. భావాల ఏకాగ్రత, స్వరూప నిర్ణయానికి గల సంబంధం అప్పుడే అర్థమయిందితనకి. అయినా తనకు శాంతి దొరకలేదు.

రేపు గుడిలోకి వెళ్ళేవరకు తనువుండడు. చచ్చిపోతాడు. యికముందు జీవితాన్ని గురించి ఆశకలిగేపాట, శాంతికోసం శనివారం పూజవుండదు. అమ్మతనకోసం ఏడ్వదు.అసలు అమ్మ తనముందు వుండదు. యీఆస్తికి యీధనానికి తను అధికారికాడు. తను చచ్చిపోయినతర్వాత ఎవరో అధికారి. అవుతాడు. వాడైనా సుఖంగా బ్రతికితే అంతే చాలు.

కిటికీతలుపు తెరిచాడు. సత్రంలోనుంచి ఆమెపాటసన్నగా వినబడుతూవుంది. మరల కిటికీమూసి మెట్లుదిగి క్రిందకు వచ్చాడు తచ్చాడుతూ, యింటి ఎదురుగావున్న రోడ్డు

బ్రతుకు భయం

మోటారులు వెళ్తున్నాయి వేగంగా. ఆ రోడ్డుమీద అవి పగలుకన్నా రాత్రివేళ ఎక్కువగా తిరుగుతూ వుంటాయి. అందులో ఒకటి తనమీదుగా వెళ్లిపోతే చాలు తన సమస్య పరిష్కారమవుతుంది.

మనిషికున్న సమస్యను పరిష్కారం చేయటానికి మనిషిచేత చేయబడ్డ వస్తువు వుపయోగపడుతుంది.

క్రిందటివరండాలో రాజయ్య నిద్రపోతున్నాడు. నిద్రపోతున్నప్పుడు వాడిగ్గురకను చప్పుడు విని నవ్వుకున్నాడు ధర్మరాజు.

నెమ్మదిగా తడుముకుంటూ— గోడను పట్టుకొని నడుచుకొంటూ ఒకచోట ఆగిపోయాడు. అతనిచేతికి తలుపులు తగిలాయి. అదిగదీ అని గ్రహించాడు.

ఆగది ఎవరిదో ధర్మరాజుకి తెలియదు కాని లోపలినుంచి మూలుగులు వినబడేసరికి తల్లిగదీ అని గ్రహించాడు. ఆమూలుగులు విని ధర్మరాజు జాలిచెందలేదు. బాధపడలేదు. వికలంగా, కసిగా నవ్వుకున్నాడు.

అమ్మమీద చాలాకోపం వచ్చింది.

'అమ్మా! నీయంతపాపిష్ఠిది మరొకళ్లుండరు. నన్ను గ్రుడ్డివాణ్ణిగా కని ఏదో మమత అడ్డువచ్చి చంపకుండా వదలిపెట్టావు. ఇప్పుడు నేను జీవితానికి, ప్రపంచానికికూడ పనికి రాకుండాపోయాను' మనసులోనే అనుకొని తడుముకుంటూ అడుగులువేయసాగాడు.

లోపలనుంచి అమ్మమూలుగులు వినబడుతూనేవున్నాయి.

రాజయ్య గురక శబ్దాన్నియింకా వినబడు తుంటూవుంది.

రోడ్డుమీద లారీలమోత మాటిమాటికి వస్తోంది.

ఒకేరకమైన తన చెవులతో మూడు రకాల శబ్దాలు వింటున్నాడు.

తడుముకుంటూ కాంపౌండ్‌వాల్‌ను పట్టుకున్నాడు. దానివెంట తడుముకుంటూ గేటును పట్టుకొని దానినితీసి బయటకు వెళ్లి స్వేచ్ఛగా గాలిపీల్చుకున్నాడు. ఎప్పటి నుంచో అనుకొంటున్న ఆశయం రోజుకు నెరవేరినట్లుఅయింది. ఆసమయంలో యింత విశాల ప్రపంచంలో తను ఒక్కడే స్వేచ్ఛాజీవి. అదృష్టవంతుడు అనుకున్నాడు.

దూరంనుంచి లారీమోత వినబడింది. ధర్మరాజుకు ఆశకల్గింది. తనుఇక్కడే నిలబడితే కొన్ని నిముషాలలో లారీవచ్చి తనమీదుగా వెళ్లిపోతుంది. అప్పుడు తను ఎవరికీమిగలడు.

లారీమోతకొంచెం దగ్గరగా వస్తోంది. ధర్మరాజు గుండెలలో ఆవేగం హెచ్చింది. బరువుతో దడదడ కొట్టుకొంటున్నాయి. శరీరంనుంచి చెమటలు పట్టసాగాయి.

కొంచెం సేపట్లో తనజీవితం ఆగిపోతుంది. అసలు యింతవరకు వెలగని జీవితం ఆరిపోతుంది. అక్కడ వెలుగు ఆరిపోయి ఆరిపోయి చీకటివ్యాపించింది. పైన నక్షత్రాలు, తారు రోడ్డుమీద విద్యుద్దీపాలు మినుక్కు మినుక్కు మంటున్నాయి.

హృదయంలో విషాదపుతెర— దృక్కులు లేని ఆవయవాల నుంచి వేడివేడి బిందువులు —చీకటి—లారీమోత యివన్నీ అతని జీవితాన్ని యింకించుకోటానికే అన్నట్లున్నాయి.

లారీ యింకా చాలా దగ్గరగా వచ్చింది.

మరుక్షణంలోనేతనకుమృత్యువు. ఆమరుక్షణంలో తనజీవితంపోల్చలేరయింలా తిరిగి తిరిగి ఆగిపోతుంది. లారీమీదకు వచ్చేసింది. తనగుండె ఆగిపోయింది. కొంచెంసేపు అతనికి అక్కడ ఏమిజరుగుతున్నట్లు తెలీదు.

కొంచెంసేపటికి తను ప్రక్కన కందకంలో పడివున్నాడు. చేతులు అక్కడక్కడ కొట్టుకుపోయాయి. లారీ ముందునుంచి తనను ఎవరో ప్రక్కకు తోసేశారు. లారీ తనమీదుగా పోలేదు. తను చచ్చిపోలేదు.

ధర్మరాజుకు ఏడుపు వచ్చింది. తనమీద కసివచ్చింది. తనను ప్రక్కకుతోసి పారిపోయాడు ఎవరో......

యింకయిప్పుడుకాదుగదా 'యింకొన్ని సంవత్సరాలకుకూడాతను చచ్చిపోలేనని నీరసంగా నవ్వుకున్నాడు. తిరిగి నెమ్మదిగా అడుగులు వేసుకొంటూ గేటును చేరుకున్నాడు.

ప్రాణాన్నే బర్దుకంగా లేవాలనుకోకలేని ధర్మరాజుకి యింటిదగ్గర ఏదో గందరగోళం వినిపించుతూవుంది. మనుష్యుల కేకలు— మాటలు—వినబడుతున్నాయి.

రాజయ్యారా! అడిగాడు "ఏమి జరిగిందిరా?"

"పాటలుపాడుతూ అడుక్కునేటి రాత్రి లారీక్రింద పడిపోయింది బాబా" చెప్పిన కేకవేయాలనుకొని ఆపివేశాడు [illegible] గుండెలలోనే. ●

ప్లవంగనామ సంవత్సరంలో మీ అదృష్ట ఫలితాలు

10-4-1967 సోమవారం మొదలు
28-3-1968 వరకు

మేషం : ఈ సంవత్సరం మీరు చేసే ప్రయత్నాలు కొన్ని వ్యర్థమై పోయినట్లు కన్పిస్తాయి. గాని వాటి ఫలితాన్ని మీరు మున్ముందు పొందగలరు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగ వుంటాయి. సంవత్సరం ఆఖరులో సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. వృత్తిలో శ్రమ మీద స్వల్పాభివృద్ధిని సాధించగలరు. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదమున్నది. ఉద్యోగంలో కార్యభారం పెరిగినా, మీ కృషిని అధికారులు గుర్తించగలరు. సాహిత్య కళారంగాల్లో నూతన గౌరవాన్ని పొందగలరు. అధిక వ్యయం జరుగుతుంది. విద్యార్థులు శ్రమ మీద కృతార్థులు కాగలరు.

స్త్రీలకు:— ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా, నిర్లక్ష్యం చేయడం తగదు. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. అలంకరణ వస్తువులు కొంటారు.

వృషభం : ప్రయత్నించిన పనులకు ఆటంకాలు రావడం, అనుకోని వ్యవహారాలు నెరవేరడం వంటి సంఘటనలు జరుగుతాయి. వృత్తిలో కొత్తవారి పోటీని యెదుర్కొని అనుకూలతను సాధించగలరు. వ్యాపార రీత్యా చేసే ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సంవత్సరం మధ్యలో నూతన మార్గాల ద్వారా ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో మీరు యితరులను నొప్పించడానికి జంకడంవలన మీరే యిబ్బందికి గురి కాగలరు. సాంఘిక కార్యక్రమాల్లో ప్రయోజనం గల పరిచయాలు యేర్పడుతాయి. స్థిరాస్థి వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలించగలవు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో అధికవ్యయం జరుగుతుంది. సంతానానికి కించిదనారోగ్యం చేస్తుంది. విలాసయాత్రలు చేస్తారు.

మిధునం : వృత్తి వ్యాపారాల్లో చాలా శ్రమ మీద స్వల్పాభివృద్ధిని సాధించగలరు. ఇదివరకు మీరు కొన్ని వ్యవహారాలను నిర్లక్ష్యం చేయడం వలన యిప్పుడు మీరు పొందవలసిన లాభాన్ని పొందలేక పోవచ్చును. ఆదాయం మాట యెలాగ వున్నా, అవసరానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. అధికారులవలన జరగ వలసిన వ్యవహారాల్లో యితరుల జోక్యంవలన ఆటంకాలు యేర్పడుతాయి. ఉద్యోగంలో మెప్పుకురాని కార్యభారాన్ని తరుచుగా వహిస్తారు. స్థిరాస్థి వ్యవహారాల్లో ముఖ్యమైన మార్పులు చేయడానికి యిది సమయం కాదు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. విద్యార్థులు చాలా శ్రమ మీద కృతార్థులు కావచ్చును.

స్త్రీలకు:— ఆరోగ్యం సామాన్యంగా ఉటుంది బంధువులకు సహాయం చేస్తారు. పాటివారిలో గౌరవం లభిస్తుంది.


కర్కాటకం. ఆదాయం మాట యెలాగ వున్నా అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగ వుంటాయి. కొన్ని వ్యవహారాల్లో మీరు మొగమాటంకు లొంగిపోవడం వలన అనవసరమైన కార్యభారాన్ని వహిస్తారు. వ్యాపారంలో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో సమయానికి మిత్రుల సహకారం లభించగలదు. ఆర్థిక వ్యవహారాలు సంవత్సరం మధ్య మంచి బాగ ఉంటాయి. ఉద్యోగంలో మీ అభివృద్ధి మార్గం నిష్కంటకం కాగలదు. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా వుంటుంది. బంధువులతో స్వల్ప భేదాభిప్రాయాలు వస్తాయి. దూర ప్రయాణాలు చేస్తారు.

సింహం : ఈ సంవత్సరం ప్రారంభంలో బాగా వుండకపోయినా క్రమంగా కొంచెం అనుకూల పరిస్థితులు యేర్పడతాయి. వ్యాపారంలో కొత్తవారి పోటీని యెదుర్కోవలసి వస్తుంది. వృత్తి రీత్యా ప్రయోజనంలేని ప్రయాణాలను తరుచుగా చేస్తుంటారు. కొన్ని వ్యవహారాల్లో అధిక వ్యయం జరగడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. ఉద్యోగంలో మీ పరిస్థితి సామాన్యంగా వుంటుంది, ఎవరిని విశేషంగా నమ్మి వ్యవహరించడం మంచిది కాదు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం అధికం కాగలదు. విద్యార్థులు మొదటి నుంచీ శ్రద్ధగా చదవడం మంచిది.

స్త్రీలకు:— అప్పుడప్పుడు స్వల్ప అనారోగ్యం చేస్తుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి సంవత్సరం ఆఖరులో రాణిస్తుంది.

కన్య : ఈ సంవత్సరం శుభాశుభ మిశ్రమంగా ఉంటుంది. కొన్ని పనులు సులువుగా నెరవేరినా, మరి కొన్నింటిలో చాలా శ్రమ పడవలసి వస్తుంది. భాగస్వాములతోకలసిచేసేవ్యాపారాలు బాగాఉంటాయి. వృత్తిలో యితరుల వ్యవహారాల్లో జోక్యం కలిగిం



లసి వస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడం వలన ముందు ఇబ్బంది కలుగుతుంది. ఉద్యోగంలో మార్పుల కోసం ప్రయత్నము చేయడానికి ఇది సమయం కాదు. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కావచ్చును.

స్త్రీలకు:— ఆరోగ్యం సాధారణంగా వుంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. విలాస వస్తువులు కొంటారు.

తుల: ఈ సంవత్సరం ప్రారంభంలో సామాన్యంగా వుంటుంది. కాని తరువాత అన్ని విధాలా ప్రోత్సాహకరంగా వుంటుంది. ఇదివరకు సాధ్యం కాని కొన్ని పనులు కూడా ఇప్పుడు సానుకూలపడగలవు. వృత్తి వ్యాపారాల్లో మీరు విశేషమైన ప్రయత్నం చేయకుండానే అనుకూలమైన మార్పులు వస్తాయి. సంవత్సరం మధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభించ గలవు. ఉద్యోగంలో ఉన్నత స్థానం కోసం చేసే ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. కొన్ని అనవసరమైన వ్యవహారాల్లో చిక్కుకొని కాలాన్ని వ్యర్థం చేసికొనే ప్రమాదం ఉంది. కొన్ని వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. విద్యార్థులకు కొంచెం శ్రమ మీద క్లాసు రావచ్చును.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. విహార యాత్రలు చేస్తారు.

వృశ్చికం: ఇప్పుడు మీరు చేసే ప్రయత్నాలు వల్ల మీకు ముందు చాలా ఉపయోగంగా వుంటుంది. వృత్తిలో సమయానికి మిత్రుల సహకారం లభించ గలదు. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాల్లో ఇదివరకు యేర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. ఉద్యోగంలో మీకంటే పెద్దవారు కూడా మీ అభిప్రాయాలను గౌరవిస్తారు. ఆర్థిక వ్యవహారాలు ఇదివరకటికంటే బాగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో నూతన గౌరవాన్ని పొందగలరు. ప్రయాణాలు కొంచెం శ్రమ మీద ఫలిస్తాయి. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగానే ఉంటుంది. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించ గలరు. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి.

ధనుస్సు: ఏ పనైనా చేయడం కంటే వూరు కోవడమే మంచిదనే పరిస్థితి తరుచుగా యేర్పడుతుంది. వృత్తి వ్యాపారాల్లో ప్రయాస మీది ప్రయోజనం మరొకరిది కాగలదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం తగదు. ఉద్యోగంలో యితరులదే తప్పు అయినా, మీరే సర్దుకొని పోవలసి వస్తుంది. సంవత్సరం మధ్యలో కొంచెం మంచి పరిస్థితి యేర్పడుతుంది. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణించగలదు. రాజకీయ, వ్యవహారాల్లో నూతనోద్యమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. విద్యార్థులకు సెప్టెంబరు పరీక్షలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. కుటుంబ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. సాటివారితో మాట పట్టింపులు తగవు.

మకరం: వృత్తి వ్యాపారాల్లో వ్యయప్రయాసలకు గురి అయినా దానికి తగిన ప్రతిఫలం లభించ గలదు. వ్యాపారంలో కొంత మంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నం చేస్తారు. సాహసముతో కూడిన వ్యవహారాలు మొత్తం మీద లాభించగలవు. వృత్తిరీత్యా దూర ప్రయాణాలు చేస్తారు. సంవత్సరం మధ్యలో ఆకస్మికంగా కొన్ని చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. ఉద్యోగంలో మీ పరిస్థితి సాధారణంగా ఉంటుంది. కోర్టు వ్యవహారాల్లో మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు ఫలించగలవు. విద్యార్థులకు ఏప్రిల్ పరీక్షలు అనుకూలంగా వుంటాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగానే వుంటుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా వుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం: ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయిగాని మీ స్వంతపనుల్లో శ్రమ కలుగుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందక పోవడంవలన తరుచుగా మీ కార్యక్రమాలను మార్చుకోవలసి వస్తుంది. నూతన వ్యాపారాలు శ్రమమీద ఫలిస్తాయి. వృత్తిలో మీ పరిస్థితి సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగంలో యెవరిని విశేషంగా నమ్మి వ్యవహరించడం మంచిదికాదు. కొంత మంది వ్యక్తులు మిమ్మల్ని కవ్వించి కలహ ప్రసంగం తీసికొని రావడానికి ప్రయత్నిస్తారు. సాహిత్య కళారంగాల్లో మీ కృషికి ప్రోత్సాహాలు లభిస్తాయి. విద్యార్థులకు సెప్టెంబరు పరీక్షలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం సామాన్యంగా వుంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

మీనం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలకు యేవో ఆటంకాలు వచ్చేటట్లు కన్పిస్తాయి గాని మీరు దాక్షిణ్యంతో వ్యవహరించడంవలన వాటిని అధిగమించగలరు. సాహసముతో కూడిన వ్యవహారాలు కొంతవరకు లాభిస్తాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో ఇతరుల జోక్యంవలన ఆలస్యం జరుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరిగినా, మీ కృషిని అధికారులు గుర్తించగలరు. సంవత్సరం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. సాంఘిక వ్యవహారాల్లో మెప్పుకురాని బాధ్యతను వహిస్తారు. దూరప్రయాణాలు చేసి కార్యసాధన చేయగలరు. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు.

స్త్రీలకు:— ఆరోగ్యం సామాన్యంగానున్నా, కొంచెం బలహీనత కన్పిస్తుంది. కుటుంబ కార్యక్రమాలు ఇదివరకటి కంటే బాగా వుంటాయి. విలాస వస్తువులు కొంటారు.

—మహేష్

న్యూఢిల్లీ లేఖ

(7-వ పేజీ తరువాయి)

(ధరల' విషయంలో కూడా విరుద్ధ భావాలు వెలువడుతున్నాయి.

కేంద్రం బడ్జెట్‌ను పరిశీలించి చూసినట్లయితే 1967--68 కి మధ్య వుండే లోటును తీర్చే దెలా అనే సమస్య వేధిస్తున్నది. బడె టును లోటు లేకుండా వేసుకున్నట్లయితే పన్నుల్ని అధికం చేయవలసిన అక్కర లేకుండా సరిపోతుందా? కాంగ్రెసు విచ్ఛిత్తికి కారణాలను ఆర్థికమంత్రి అప్పుడప్పుడు వివరిస్తూనే వున్నారు. ధరల పెరుగుదల, పన్నులబాధ, ఇవన్నీ కాంగ్రెసును కూలద్రోసిన వనడానికి ఆధారాలున్నాయి. రాబడిపన్నును దృష్టిలో వుంచుకున్నప్పుడు, రాబడి పెరిగిందిలే అనే భావన ఏర్పడడానికి అవకాశం వుంది. ఇవన్నీ కాగితాల మీద లెక్కలే. కాని, పొంగుతున్న ధరలు, ఉడ్డొంకతిరుగుడు పన్నులు, భరించుకోలేక మధ్యతరగతి ప్రజ సతమతమవుతున్నారు. కాంగ్రెసు పడిపోడానికి ఇవి దోహదం చేశాయి.

శ్రీ దేశాయ్ ఇదివరలోనే హెచ్చరించబడ్డారు. ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతుల్ని కాని, దాని నియమాల్ని కాని, వారు పాటించరనే నింద ఒకటి ఉండనే ఉంది. మడామ్ గాంధి చెప్పుచేతల్లో నడవకపోతే ఆయన తీసుకున్న పరిష్కార మార్గాలన్నీ పెడదారిన పడతాయి. ఏ ఒకదానికీ గుర్తింపు లభించదు. పైగా జనంలో అప్రియంగా ప్రచారమై పోతాయి! సొదర మంత్రులు సహాయ నిరాకరణతో, నిందనంతా నెత్తిన వేసుకోడానికి ఆయన సిద్ధంగా వున్నారా? శ్రీ మొరార్జీ దేశాయ్ పథకం సమగ్రమయినదే అయితే, ఆర్థిక పరిస్థితిని పునర్నిర్మించడానికి సానుకూలపడేదే అయితే, ఎవరెంతగా సహకరించకపోయినా ప్రజల అండదండలు తప్పకుండా లభిస్తాయి. విజయంతీ అనేదానికి నిలకడ ఎప్పుడూ వుంటుంది!

మడామ్ గాంధి స్వంత తాతగారు పండిట్ మోతీలాల్ నెహ్రూ.వారు సి.ఆర్.దాస్‌తో కలిసి పూజ్య గాంధీగారి నుండి విడిపోయి స్వరాజ్య పార్టీని స్థాపించారు! స్వాతంత్ర్యానికి పూర్వం జయప్రకాశ్ నారాయణ్ ఆయన తోటి వాళ్లు కలిసి కాంగ్రెసుకు దూరంగా సోషలిస్టు పార్టీని నిర్మించారు! తర్వాత ఆచార్య కృపలానీగారు ప్రజాసోషలిస్టు పార్టీ నినాదంతో చీలిపోయారు! కాంగ్రెసునుండి విడిపోవడమనేది క్రొత్త కథేమీ కాదు. శ్రీ మొరార్జీ దేశాయ్ విజయంతీ అందరికీ తెలిసిందే. ఆయన కాంగ్రెసును విడిచిపెట్టడానికి ఎప్పుడూ ప్రయత్నించలేదు! ప్రజాస్వామ్యాన్ని తలకాయల మీద లెక్కించి వందుపిల్ల మడమ్ గాంధి అధికారానికి వచ్చారు. వచ్చేనెలల్లో అధికార వ్యవహారాలు ఎలా వుంటాయో, అధికారాన్ని నిర్వహించే వాటెవరో తెలిసిపోతుంది. పతనమైపోయిన భారతదేశ ఆర్థిక పరిస్థితిని పునఃప్రతిష్ఠించటానికి శ్రీమొరార్జీ దేశాయ్ తయారు చేసిన పథకం ఎంతవరకు సర్వజనామోదంగా వుంటుందో కొద్ది రోజుల్లోనే తెల్లమవుతుంది. ●

రామ్ శాస్త్రి

(11వ పేజీ తరువాయి)

"ప్రధానన్యాయమూర్తి వారికి సహస్ర వందనాలు!"

"దక్కన్ దేశ రత్నం రామ్‌శాస్త్రికీ జయ్!"

అన్న నినాదాలు మిన్నుముట్టాయి. ఎందరో పేదప్రజలు పూలమాలలతో, సుగంధద్రవ్యాలతో ముందుకు వచ్చి అవి రామ్‌శాస్త్రి కూర్చున్న అంబారీలోకి విసరటం మొదలుపెట్టారు. ధనవంతులు శ్వేతగజం మీద బంగారు, వెండి నాణాలు చల్లారు. క్షణక్షణానికి అక్కడి జనసమూహం విస్తరం అవుతూ వచ్చింది. ఊరేగింపు వీధి కొనని సమీపించింది. అక్కడ, మూలంగా ఒక అమ్మాయి, కొన్ని పూలు పట్టుకుని నుంచుని ఉంది. ముఖానికి బొట్టులేదు. వయసు, తక్కువే అయినా వైధవ్యం సంభవించింది. కట్టుకున్న చీర చాలా మురికగా ఉంది. ఆమె కోమలమయిన శరీరం దానిని భరించగలదా అన్నట్లు ఉంది. అంబారీలోని రామ్ శాస్త్రి కనిపించగానే ఆమె ముఖంలోని నిరీక్షణాభావం అదృశ్యం యింది. అపారమయిన భక్తి భావం గోచరించింది. కళ్ల నీరు నిండాయి. తొట్రుపాటుతో ముందరికి జరిగింది. రామ్‌శాస్త్రిగారి పాదాలకి ఆ పుష్పాలు సమర్పించాలని ఆ యువతి ఉద్దేశం. కాని, ఆ జనసమ్మర్దంలో అది ఆమెకి వీలుకాలేదు. నిరాశతో అక్కడే నిలిచిపోయింది.

అదే సమయంలో ఒక విచిత్ర సంఘటన అక్కడి జనాన్నంతా ఆశ్చర్యచకితుల్ని చేసింది.

రామ్‌శాస్త్రి ముందుకి వంగి మావటివాడితో ఏదో చెప్పాడు. అతను వెంటనే ఏనుగకి ఏదో ఆజ్ఞ వేశాడు. మావటివాని ఆజ్ఞ వినగానే ఏనుగు ఆగిపోయింది. ఆగి, మోకరిల్లింది. అంతటితో వూరేగింపు అంతా ఆగిపోయింది. వెనుకటి కోలాహలం అంతా ఆగిపోయి ఆ ప్రదేశాన్ని ఒక పెద్ద నిశ్శబ్దం ఆవరించింది. అందరి కళ్లూ రామ్‌శాస్త్రి మీదనే ఉన్నాయి. అతను అంబారీ దిగి వేరుగాపూలు చేత పట్టుకుని నుంచుని ఉన్న అమ్మాయి వైపు వెళ్లాడు. జనం సంభ్రమాశ్చర్యాలతో అతనికి దారి కలిగించారు.

"తల్లీ శ్యామా! నువ్విక్కడున్నావమ్మా!" అంటూ రామ్‌శాస్త్రి వాత్సల్యంతో ఆమె చేతులని తన చేతులలోకి తీసుకున్నాడు.

"నిన్నిక్కడ చూస్తూ ఉంటే నాకెంత ఆనందంగా ఉందో తెలుసా! ఈ పూలు నా కోసమేనా చెల్లితల్లి! ఈ పుష్పాల విలువ నీకు తెలీదు..! ఈ అశేష జనసమూహం నా మీద జల్లిన పుష్పవృష్టి కన్నా ధనం కన్నా ఈ గొప్పవూరేగింపు కన్నా ఈ శ్వేతగజం కన్నా ఫిరంగులు పేల్చి చేస్తున్న సన్మానం కన్నా ఎక్కువ విలువ కలవి నీ చేతి ఈ పుష్పాలు! వాటి సువాసనలతో నీ ఆత్మసౌందర్యాన్ని ముల్లోకాలకీ చాటుతున్నాయి!

"ఈ లోకం ఏ అర్హతాలేని నా వంటి వాడిని సన్మానిస్తుంది. శ్లాఘిస్తుంది. పేదరికం వల్ల అజ్ఞాతంగా ఉండిపోయే నీ వంటి దైవసమానుల నెవరినీ గమనించదు. మీ సేవ వల్లనే కదా నా స్వల్పకృషి ఫలించేది! అమ్మా, నేడు ఈ సమయంలో నువ్విక్కడ ఉండటం వల్ల మేమందరమూ ధన్యులమయ్యాము! పరమాత్ముడిని నేను కోరేదల్లా ఒకటే. ఈ భరతఖండంలో చంపాజీ వంటి వీరులూ శ్యామా వంటి వీరవనితలు ఇంకా ఎందరో జన్మించాలి! మనదేశం సకల ప్రపంచానికీ ఆదర్శప్రాయం కావాలి. ధర్మానికి నిలయం కావాలి!"

(అయిపోయింది) ●



నిన్నటి పౌరులు = నేటి మంత్రులు!
Jayadev
విద్యాశాఖ మంత్రి
అ ఆ
పెద్దల విద్యాభ్యాస కార్యక్రమం
దేశీయాంగ శాఖ మంత్రి
ఆహార శాఖ మంత్రి
రవాణా శాఖ మంత్రి
ఆర్థిక శాఖ మంత్రి
బుల్ బుల్ మల్ జైన్
PAWN BROKER
విదేశవ్యవహారశాఖమంత్రి
ఆరోగ్య శాఖ మంత్రి
BED NO 11

సినిమా బాలట్ 1966 ఫలితాలు

ఉత్తమ దర్శకుడు—	శ్రీ వి. మధుసూదనరావు
ఉత్తమ నటుడు—	శ్రీ ఎన్. టి. రామారావు
ఉత్తమ నటి—	శ్రీమతి సావిత్రిగణేష్
ఉత్తమ సహాయనటుడు—	శ్రీ కె. జగ్గయ్య
ఉత్తమ సహాయ నటి—	కుమారి గీతాంజలి
ఉత్తమ హాస్యనటుడు—	శ్రీ పద్మనాభం
ఉత్తమ సంగీత దర్శకుడు—	శ్రీ ఎస్. రాజేశ్వర రావు

ఉత్తమ చిత్రం

★

లేత మనసులు



యన్. టి. రామారావు

"మనదేశం" శ్రీ యన్.టి. రామారావు నటించిన మొదటిచిత్రం. విజయావారి పాతాళభైరవి, పెళ్ళిచేసిచూడు, మిస్సమ్మ చిత్రాలు రామారావుగారికి విశేషమయిన పేరు ప్రఖ్యాతులు గడించి పెట్టినవి. ఇంత వరకు సుమారు నూట అరవై చిత్రాలలో నటించారు. ఆంధ్రసచిత్రవారపత్రిక 1965 లో నిర్వహించిన బాలట్‌లో కూడ ఉత్తమ నటుడిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఉమ్మడికుటుంబం, కృష్ణావతారం, చిక్కడు దొరకడు, మున్నగు చిత్రాలలో నటిస్తున్నారు.



సావిత్రి

'సంసారం' చిత్రంతో సావిత్రి సినిమా రంగప్రవేశం జరిగింది. దేవదాసు చిత్రం కీర్తిప్రతిష్టలుఆర్జించిపెట్టిన చిత్రం. ఇంత వరకు నటించిన చిత్రాల సంఖ్య సుమారు 150 ఆంధ్రసచిత్ర వారపత్రిక 1964 లోను, 1965లోనూనిర్వహించినబాలట్స్‌లో కూడాఉత్తమనటిగాఎన్నికయ్యారు ప్రస్తుతం "ఉమ్మడికుటుంబం" చిత్రంలో నటిస్తున్నారు.



పద్మనాభం

'మాయాలోకం' పద్మనాభం నటించిన మొదటిచిత్రం. పాతాళభైరవి చిత్రం ఎంతో పేరు తెచ్చిపెట్టింది. ఇంతవరకు నటించిన చిత్రాలు సుమారు నూటనలభై ఉంటవి. ఆంధ్రసచిత్రవారపత్రిక 1964 లోనూ, 1965లోను నిర్వహించిన బాలట్స్‌లోకూడ ఉత్తమ హాస్యనటుడిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం పదిహేను చిత్రాల్లో నటిస్తున్నారు.



వి. మధుసూదనరావు

శ్రీ మధుసూధనరావు తొలిసారిగా "సతీ తులసి" చిత్రానికి దర్శకత్వం వహించారు ఆరాధన, రక్తసంబంధం చిత్రాలు చక్కటి పేరు ప్రతిష్టలను చేకూర్చి పెట్టినవి ఇంతవరకు సుమారు 15 చిత్రాలకు దర్శకత్వం నెరపారు. ప్రస్తుతం వీనస్ పద్మినీ కంబైన్స్ వారి చిత్రానికి దర్శకుడిగా పని చేస్తున్నారు.

ఎప్పటివలెనే ఈ సంవత్సరంకూడా 'సినిమాబాలట్' నిర్వహించాము. పాఠకులు సహకరించి ఇది విజయవంతంగా జరిగేట్లు చేశారు. వారందరికీ మా కృతజ్ఞతలు! '1966 బాలట్'— 1966 లో విడుదలఅయిన చిత్రాల ఆధారంగా నెలకొల్పిన బాలట్.

ఈ ఏడాది ఫలితాలకీ పోయినసంవత్సరం ఫలితాలకీ రెండిటిలోనే భేదం ఉన్నట్లు పాఠకులు గమనించవచ్చు! (ఉత్తమ చిత్రానికి సంబంధించిన ఎన్నికలు మినహాయిస్తే) గతసంవత్సరం ఉత్తమ దర్శకుడుగా శ్రీ ఆదుర్తి సుబ్బారావు, ఉత్తమసంగీత దర్శకుడుగా శ్రీ కె. వి. మహాదేవన్ ఎన్నిక అయ్యారు. ఈ సంవత్సరం ఎన్నికలలో ద్వితీయ, తృతీయ స్థానాలు పొందినవారు:-

ఉత్తమ దర్శకులు శ్రీయుతులు ఎన్. టి. రామారావు, ఆదుర్తి సుబ్బారావు: ఉత్తమ నటులు శ్రీయుతులు: అక్కినేని నాగేశ్వరరావు, హరనాథ్; ఉత్తమ నటీమణులు; శ్రీమతులు జమున, కృష్ణకుమారి; ఉత్తమ సహాయనటులు: శ్రీయుతులు గుమ్మడి వెంకటేశ్వరరావు ఎస్. వి. రంగారావు; ఉత్తమసహాయ నటీమణులు: శ్రీమతులు ఎల్. విజయలక్ష్మి, జమున, ఉత్తమహాస్య నటులు: శ్రీయుతులు రేలంగి వెంకట్రామయ్య, చలం, ఉత్తమ సంగీతదర్శకులు శ్రీయుతులు కె వి. మహాదేవన్, ఎం ఎస్ విశ్వనాథన్.

ఉత్తమ చిత్రాలు: మనసేమందిరం, శ్రీకృష్ణ పాండవీయం.



జగ్గయ్య

"ప్రియురాలు" శ్రీజగ్గయ్య నటించిన మొదటి చిత్రం ముద్దుబిడ్డ, అత్తా ఒకింటి కోడలే, పదండి ముందుకు చిత్రాలు జగ్గయ్య ప్రతిభావంతుడయిన నటుడని నిరూపించినవి ఇంతవరకు సుమారు ఎనభై అయిదు చిత్రాలలో నటించరు. ప్రస్తుతం అర్ధరాత్రి, ప్రాణమిత్రులు చిత్రాలలో నటిస్తున్నారు. ఇటీవల పార్లమెంటు సభ్యునిగా ఎన్నికయ్యారు.




గీతాంజలి

"సీతారామ కళ్యాణం" చిత్రం ద్వారా ఆంధ్రులకు సుపరిచితమైన తార గీతాంజలి. ఇల్లాలు, డాక్టర్ చక్రవర్తి మంచిపేరు తీసుకువచ్చిన చిత్రాలు. ఇంతవరకు సుమారు యాభై చిత్రాలలో నటించింది. ప్రస్తుతం పదిచిత్రాల్లో చక్కని భూమికలు పోషిస్తున్నది ఆంధ్రసచిత్రవారపత్రిక 1965 లో నిర్వహించిన బాలెట్‌లోకూడా ఉత్తమ సహాయనటిగా ఎన్నికయింది.



యస్. రాజేశ్వరరావు

శ్రీరాజేశ్వరరావు మొట్టమొదట సంగీతం యిచ్చిన చిత్రం "జయప్రద" గూడవల్లి రామబ్రహ్మంగారి "ఇల్లాలు" చిత్రం రాజేశ్వరరావుగారికి విశేషమయిన పేరు తెచ్చి పెట్టింది ఇంతవరకు సుమారు 90 చిత్రాలకు సంగీతం సమకూర్చారు. ప్రస్తుతం సంగీతంసమకూర్చుతున్న చిత్రాలలో పూలరంగడు, గృహలక్ష్మి, వి ఆర్. ఫిలిమ్స్ చిత్రం ముఖ్యమయినవి ●



'గృహలక్ష్మి'లో నాగేశ్వరరావు, పద్మశ్రీ భానుమతి

చిత్రలహరి

ప్రశాంతంగా ప్రవహించే గోదావరి నది, కొబ్బరి తోపులు, పచ్చని పొలాలు, పచ్చిక బయళ్లతో సౌందర్యవంతంగా భాసిస్తూ ఉంటుంది కోనసీమ అలాంటి కోనసీమలో "పులిదిండి" ఒక గ్రామం ఈ గ్రామాన్ని కథాస్థలంగా ఎంచుకుని తమ "సాక్షి" చిత్రాన్ని అక్కడ తీయ నిశ్చయించుకున్నది నందనా ఫిలిమ్స్ బృందం గడచిన ఫిబ్రవరి మూడవవారం మొదటి భాగంలో యీ బృందం "పులిదిండి"కి ప్రయాణం కట్టింది. కళాకారులు, సాంకేతిక నిపుణులు అందరూ కలుపుకుని మొత్తం వంద మంది ఉన్నారీ బృందంలో అంతా ఒక కుటుంబంలా కలిసి మెలిసి పెళ్లికి తరలి వెళ్లినట్టు వెళ్లారు ఏ బృందానికయినా సారథ్యం అంటూ ఉండాలి. సారథ్యం లేకపోతే సక్రమంగా నడక సాగదు. దర్శకుడు బాపు, రచయిత ముళ్లపూడి వెంకటరమణ, నిర్మాత సురేష్‌కుమార్‌లు ముగ్గురు యిందులో సభ్యులుగానే గాక, యీ బృందానికి సారథులై నిలిచి తమ తమ బాధ్యతల నిర్వహణలో కృతకృత్యులయ్యే కృషిని కొనసాగించారు.

ఇన్‌డోర్ షూటింగ్ అనేది లేకుండా పూర్తి అవుట్‌డోర్ పులిదిండిలో, అతి తక్కువ వ్యవధిలో— అంటే సరిగ్గా 20 రోజుల్లో యీ "సాక్షి" చిత్రం నిర్మాణం పూర్తి అయింది. ఇది తెలుగు చలన చిత్ర చరిత్రలోనే అపూర్వమయిన విషయమూ, అద్భుతమైన సాహస ప్రయోగమూ కూడా. ఒక చిత్రాన్ని యింత స్వల్ప వ్యవధిలో, పూర్తి అవుట్‌డోర్‌లో నిర్మించగలగటం ఒక్క తెలుగు చలన చిత్ర చరిత్రలోనే కాదు, దక్షిణ భారతదేశ చలన చిత్రలోనే లేదు (నాకు తెలిసి) యింతవరకూ. అంతేకాదు, పులిదిండిలో ఒక్కచోటే యీ చిత్ర నిర్మాణం జరగలేదు. ఆ వూరు




"భువనసుందరి కథ"లో వాణిశ్రీ

లోనే పది ముఖ్యమయిన వివిధ ప్రదేశాల్లో జరిగింది...... శ్రీ సారథీ స్టూడియోస్ హైదరాబాద్ కెమెరాయూనిట్ యీ చిత్రానికి పని చేసింది.

గోకులాష్టమి సంబరం జరిపించారు. చిత్రంలోకి కావలసి వచ్చి ఈ సంబరంలో ఉపయోగించటానికి ఉప్పుల మేళాన్ని ప్రత్యేకంగా తణుకు నుంచి రప్పించారు. అనేక మంది జనం యీ సంబరంలో పాల్గొన్నారు. ఈ చిత్రంలో జీవమున్న తారలతో పాటు, జీవంలేని రెండు తారలు కూడా ముఖ్య పాత్రల్లో ఉన్నవి జీవంలేని రెండింటిలోనూ ఒకటి ఎడ్లబండి. మరొకటి 'లారీ' ఈ రెండూ చిత్రం పొడవునా కనిపిస్తవి. కృష్ణ, విజయనిర్మల, జగ్గారావు,



"ప్రాణమిత్రులు'లో నాగయ్య. కాంచన


అఖిలాంధ్ర ప్రేక్షకమహాశయుల
ఆదరాభిమానాలను చూరగొన్న
అపూర్వ చలన చిత్రం...
విశ్వశాంతి
వారి
నిర్మాత U. విశ్వేశ్వరరావు, B.Sc.
దర్శకత్వం C.S. రావు, B.A.(Litt) సంగీతం K.V. మహదేవన్
డిస్ట్రిబ్యూటర్లు :- ఆంధ్ర : జోతి పిక్చర్స్; నైజాం : వాణి ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్; సీడెడ్ : జయలక్ష్మి పిక్చర్స్; బెంగుళూరు : నవరస్ మూవీస్; నెల్లూరు జిల్లా : మాధవి పిక్చర్స్ (జోతి రిలీజ్)
గుంటూరు జిల్లా : విశ్వశాంతి డిస్ట్రిబ్యూటర్స్.
JOTHI PUBLICITIES

చిత్రలహరి

విజయలలిత, రాజబాబు, రామన్నపంతులు ఎం. వి. చలపతిరావు, మాస్టర్ వెంకటేశ్వర్లు, రోహిణి, డాక్టర్ శివరామకృష్ణయ్య, బొడ్డపాటి తారాగణంలో ముఖ్యశక్తి ఆనందమోహన్, ఆర్. రంగారావు, కనకదుర్గ, ప్రసిద్ధ స్టిల్ ఫోటోగ్రాఫర్ భూషణ్ లను నాలుగు యితర ముఖ్యభూమికలలో "సాక్షి" చిత్రం పరిచయం చేస్తున్నది.

ఈ చిత్రంలో నటించిన తారలందరికీ ఒకే వ్యక్తి మేకప్ చేశారు. ఆయన పేరు




మాధవరావు. ఇలా ఆయన పని చెయ్యడం ఇదే మొదటిసారి. ఈ చిత్ర నిర్మాణం మధ్యలో వో రోజున చుక్క పుట్టిన రోజు వచ్చింది. చుక్క అంటే చక్కని చుక్క విజయ నిర్మల. తన పుట్టిన రోజును ఆమె పులిదిండిలోనే జరుపుకున్నది. జరుపుకున్న దనటంకంటే అంతా కలిసి జరిపించారంటే బాగుంటుంది. అది తమందరి పుట్టిన దినంగానే భావించి, రాజమండ్రి మనిషిని పంపి కేక్స్ అవీ తెప్పించి అందంగా చుక్క పుట్టిన రోజును జరిపింది నందనా ఫిలిమ్స్ బృందం.

పులిదిండిలో ఆ ఇరవై రోజులూ వారు అంతా కలిసి మెలిసి పనిచేసి 'సాక్షి' చిత్ర నిర్మాణాన్ని పూర్తి చేసుకుని మార్చి రెండవ భాగానికి మద్రాసు చేరుకున్నారు. సాంకేతిక నిపుణుల వివరాలివి: కథ, మాటలు: ముళ్లపూడి వెంకట రమణ, పాటలు: ఆరుద్ర,

జీవన్ టోన్

గవర్నమెంటు
రిజిష్టర్డు నెం. 218726



పత్రికలలో ప్రకటనచేసిన ఔషధాలను సేవించి, ఫలితాలను పొందని వారు అనేకులున్నారు. కాని జీవన్‌టోన్‌ను కొనుక్కుని దానిని ఉపయోగించి ప్రయోజనం పొందండి. జీవన్‌టోన్ కేవలం వనస్పతి కొవ్వు నుంచి తయారు చేయబడినది. జంతువుల కొవ్వు చేరుటవల్లనే ఈ అనుకోనటువంటి బలిష్టతకు కారణం అని కొందరు అనుకోవటం పొరపాటు.

జీవన్‌టోన్ గుణములు:

ఎంత మంచి ఆహారము తిన్నా ఎముకల పోగువలె, బలహీనంగా ఉండే వారు కొంతమంది ఉన్నారు. అట్టి వారికి జీవన్‌టోన్ మంచి బలాన్ని, లావును, బరువును ఇస్తుంది. ఆకలి లేనివారికి మంచి జీర్ణశక్తి నిస్తుంది. ఇది బలహీనత, కాళ్లు చేతులు తేలిపోవుట, తల తిరుగుడు, రక్తహీనతలను పోగొట్టి, పరిపూర్ణమైన దేహారోగ్యాన్ని, పుష్టిని ఇస్తుంది. శరీరం ఎరుపు ఛాయ పొందటానికి జీవన్‌టోన్‌తో టొమాటోలు తీసుకోనండి. ఆరోగ్యవంతులకు కూడ జీవన్‌టోన్ మంచిది.

జీవన్‌టోన్ తీసుకొన్నప్పుడు మీరు కొంత శరీరవ్యాయామం చెయ్యటం అవసరం. లేకపోతే మీ శరీరం అనవసరంగా లావెక్కుతుంది. కావలసిన బరువు, బలిష్ఠత చేరిన వెంటనే జీవన్‌టోన్ సేవించడం నిలపడం మంచిది. స్థూలకాయులు జీవన్‌టోన్ తీసుకొనుట మంచిది కాదు. అట్టివారు జీవన్‌టోన్ తీసుకుంటే మేము బాధ్యులం కాము. స్త్రీలు బహిష్టు కాలంలో తీసుకోనగూడదు. ఇతర వివరాలు మందుతో పంపబడతాయి.

వెల: 454 గ్రాములు. రూ. 10/- (పోస్టు చార్జీలు అదనం)


స్కిన్ లిమ్స్

యౌవ్వన సౌందర్యం కలిగియుండటం వరప్రసాదం. స్కిన్‌లిమ్స్ మీ చర్మాన్ని, మొటిమలు, స్ఫోటకపు మచ్చలు, వివర్ణత, కోతలు, శోభినుంచి కాపాడుతుంది. స్కిన్‌లిమ్స్ ముఖమండలి మడ్డి తొలగించిన తరువాత వాడవలయును. మీరు ఏ స్నోనుగాని, పౌడరును గాని వాడవచ్చును. స్కిన్‌లిమ్స్ ఒక కోర్సు రు. 12/-

JOTHI HOSPITAL


Phone No. 440206

POST BOX No. 1413. 32, VENKATANARAYANA ROAD, MADRAS-17.









చిత్రలహరి

దాశరధి, సంగీతం: కె. వి. మహాదేవన్, కెమెరా: పి. యస్. సెల్వరాజా, సహకార దర్శకుడు: కబీర్‌దాస్, కూర్పు: కె. సత్యం, దర్శకుడు: బాపు, నిర్మాత: సురేష్‌కుమార్, నవయుగ ఫిలిమ్స్‌వారు ఆంధ్రలో యీ చిత్రానికి పంపిణీదారులు.

పురిదిండిలో శ్రీ కనుమూరి వెంకట రామరాజుగారు తమ కెంతో తోడ్పాటు నిచ్చారని— యీ చిత్ర దర్శకుడు, ప్రఖ్యాత చిత్రకారుడు శ్రీ బాపు చెప్పారు. షూటింగ్ చూడటానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి జనం తండోపతండాలుగా వచే



'వసంతసేన'లో నాగేశ్వరరావు

వారుట. వారంతా షూటింగ్ సక్రమంగా కొనసాగటానికి సహకరించారని కూడా శ్రీ బాపు అన్నారు.

"మేము అక్కడవున్న యిరవై రోజులూ మధురమయిన దినాలు. అంతా ఒకటిగా కలసిపోయాం. అంతటి ఆత్మీయత, అన్యోన్యత మా మధ్య ఏర్పడింది. షూటింగ్ పూర్తి అయి మద్రాసు వచ్చాక, విడిపోయే ముందు వివరించలేని బాధను అనుభవించాం. ఒక కుటుంబంలోవాళ్లు విడిపోయి అంతా తలోదారి అయితే ఎలా వుంటుందో అలా అనిపించింది" అన్నారు — వేను కలిసిన కళాకారులూ, పాంకేతిక్ష

విపులంగా.

* * *

మార్చి 18 నుంచి 22 వరకూ డి. వి. యస్ పిక్చర్స్‌వారు — మధురకు సమీపాన గల వైగయ్‌డామ్ వద్ద నాయకీనాయకులు కాంచన, రామ్మోహన్‌లపై ఆత్రేయ రాసిన ఒక యుగళగీతాన్ని చిత్రీకరించారు. సుశీల, ఘంటసాల పాడారు దీనితో "ప్రయివేటు మాస్టారు" చిత్రం పది కొంటు రీళ్ళు పూర్తి అయింది. కృష్ణ, సుకన్య, గుమ్మడి, రేలంగి, నాగయ్య, రావి కొండలరావు, పుష్పకుమారి, జయశ్రీ యితర ముఖ్యపాత్రధారులు. కథ,మాటలు: ముళ్ళపూడి వెంకటరమణ, సంగీతం: కె వి మహదేవన్, కళ: తోట, కెమెరా కె యస్. రామకృష్ణరావు, దర్శకుడు: కె విశ్వనాథ్, నిర్మాతలు: డి.బి నారాయణ, టి. వి యస్. శాస్త్రి.

* * *

"హలో హలో అన్నది మనసు, చలో అన్నది సొగసు" అనే పాటను సుశీల, ఘంటసాల పాడగా గతనెల 23 నుంచి 25 వరకూ సురేష్‌కంబైన్స్‌వారి సాంఘికానికి గాను కృష్ణ, ఎల్ విజయలక్ష్మిలపైన ఊటీలోని దొడబెట్ట శిఖరంమీద చిత్రీకరించారు. ఇంకా నామకరణం చేయని యీ చిత్రం యింతవరకు మూడురీళ్ళు తయారయింది. యన్ టి. రామారావు, కృష్ణకుమారి, అంజలీదేవి, పద్మనాభం, గీతాంజలి, ప్రభాకరరెడ్డి, రమాప్రభ తారాగణంలో ఉన్నారు. సంభాషణలు: జూనియర్ సముద్రాల, సంగీతం: ఘంటసాల, కెమెరా: పి నాగేశ్వరరావు, దర్శకుడు: కె యస్. ప్రకాశరావు. నిర్మాత. డి రామానాయుడు.

* * *

టైగర్ ప్రొడక్షన్స్‌వారి మూడవ చిత్రానికి మొదటి షూటింగ్ షెడ్యూల్లో నాలుగు రోజులపాటు పని జరిగింది. ఈ షెడ్యూల్లో కృష్ణ, సంధ్యారాణి, ఉదయలక్ష్మి, కొత్త నటీనటులు శశిరేఖ, రాఘవయ్య పాల్గొన్నారు రచన. ఆరుద్ర సంగీతం: టి. చలపతిరావు, కెమెరా వి. యస్. ఆర్. స్వామి, దర్శకుడు వి రామచంద్రరావు, నిర్మాతలు నెల్లూరి కాంతారావు పహిల్వాన్, యస్. హెచ్ హుసేన్. కె ఆర్. విజయ కథానాయకిగా నటించే [illegible]



"నిండుమనసు"లో ఎన్. టి రామారావు

చలం, టి జి కమలాదేవి యితర ముఖ్య పాత్రధరులు.

శేఖర్ ఫిలిమ్స్‌వారి "గొల్లభామ" చిత్రం పి. పుల్లయ్యగారి దర్శకత్వాన శారదా స్టూడియోలో శీఘ్రగతిన కొనసాగుతున్నది. యన్. టి రామారావు, దేవిక, ఎల్. విజయలక్ష్మి, ముక్కామల, రేలంగి, గిరిజ, విజయనిర్మల, విజయశ్రీ, శైలశ్రీ మున్నగువారు నటిస్తున్నారు. సంభాషణలు సముద్రాల జూనియర్, సంగీతం టి. వి. రాజు, కళ కుదరవల్లి నాగేశ్వరరావు, నిర్మాతలు కె. సోమశేఖర్, రాధాకృష్ణ.

* * *

విరత్ ప్రొడక్షన్స్‌వారు ఏప్రిల్‌లో ఒక జానపద చిత్రాన్ని ప్రారంభించనున్నారు. శ్రీ విఠలాచార్య దగ్గర చిరకాలంగా దర్శకత్వంలో శిక్షణ పొందుతూ వచ్చిన ఆయన కుమారుడు బి. వి. శ్రీనివాస్ యీ చిత్రానికి దర్శకుడు జి. విశ్వనాథం సూపర్‌విషన్. ప్రస్తుతం స్క్రిప్టు పరుగు జరుగుతున్నది రచన జి. కృష్ణమూర్తి బి.ఏ. సంగీతం: విజయా కృష్ణమూర్తి. —మోహన్‌కుమార్ ●



[illegible]

పుస్తకాలు

అత్తగారి కథలు-2

రచన పద్మశ్రీ భానుమతీరామకృష్ణ. క్రౌన్ 1/8 సైజు పేజీలు. వెల: రు. 2—50. ప్రచురణ ఎమ్. శేషాచలం అండ్ కంపెనీ, బందరు— సికింద్రాబాదు— మదరాసు.

'అత్తలేని కోడలుత్తమురాలు, కోడ ల్లేని అత్త గుణవంతురాలు'—ఈవిధంగా అత్తాకోడళ్ల మధ్యని పొత్తును గురించి మన సాహిత్యం అనాదినించీ ప్రాతికూల్యం రుజువు చేస్తూంది. కుటుంబంలో ఎప్పుడూ పెత్తనం చేసే అత్తను ఒక నియంత లాంటి అధికారిగా మన పెరుగుదుం.

ఇప్పుడీ కథల్లో వచ్చే అత్త కొత్తరకం! గడుగ్గాయి కాదు, కోడల్ని రాచి రంపాన పెట్టదు. ఈకాలపు కోడళ్లకి అను కూలంగా మలచబడిన ఒక అపురూపపు వ్యక్తి. అలాగని—అంటే ముట్టకుండా వుండే తామరాకు మీద నీటిబొట్టు కాదు. ఇంటి పెద్దదిక్కూ అవిడే, పెత్తనమూ ఆవిడదే.

ఈ అత్తగారికి 'మూడ్స్' ఎక్కువ. ఆ మూడ్సుకి ఎవరూ అడ్డు రానంత సేపూ 'జోరీ' పలుకులు ప్రసంగం సాగు తుంది. ఉండుండి ఒకటీ అరా ఇంగ్లీషు మాటలు కూడా విసురుతూ వుంటుంది. ఈ కాలపువాళ్ల చేష్టలు చూసి పడీపడీ నవ్వుతుంది.

పాత ఆచారాలంటేను, సంప్రదాయా లంటేను అత్త కెంతో మక్కువ. ఇప్పటి కుర్రకారు కివి చాదస్తంగా అగుపిస్తాయి. అయినా ఆవిడ మట్టుకి చలించదు. మాసి పోయిన అంకెలతో, సగం విరిగిన ముళ్లతో శిథిలమై నీరసంగా ఉన్నా— వెనకటి వారు పెట్టిన గోడ గడియారం చూస్తే ఆమెకు ప్రాణం!

వాళ్ల దగ్గరుండే అఖండ జాతకాల్లో అవిడ దొకటి అని జోత్యిష్కులు అంటే, అత్తగారి కెంతో సంబరం. అందులో చెప్పినవి ఋషుల వాక్కులనీ, ఆ ప్రకారం జరిగే తీరతాయనీ ఆవిడ పుట్టె నమ్మకం. పెళ్లి సంబంధాలు చూడటం, శుభకార్యాలు తన చేతిమీదుగా జరిపించటం, ఉద్యోగా లిప్పించటం—ఇవన్నీ ఈ అత్తగారి హాబీలు.

పోతే—అత్తచాటున మసిలే ఈ కోడలు అత్తగారిని రంగం మీదికి వదిలి, ఆమె వెంబడే ఒక కథా సరిత్సాగరమే సృష్టించ గల గొప్ప రచయిత్రి.

లోగడ మునిమాణిక్యం 'కాంతం' మైత్రితో అంతులేని కథాసందోహాన్ని మనకి అందించాడు. ఇప్పుడు పద్మశ్రీమతి భాను మతి అత్తగారి ఆరాధనతో మన సారస్వ తానికి మరొక కొత్త వెలుగు నిచ్చింది.

ఈ అత్తగారు తెలుగుకోడళ్లకు ఒక ఉపోద్ఘాతం. తెలుగు అత్తలకు ఒక ఆదర్శ వ్యక్తి. ఈమె ఎంత సత్తెకాలపుది!— కాకుంటే, తన మీద ఇన్నిన్ని కథలు రాసే కోడల్ని చూస్తూ ఏ అత ఊరుకుం టుంది?

—శివకుమారి.

ఫిలిండైరీ

మూన్‌లైట్ పబ్లికేషన్స్, నెల్లూరు వారు ప్రచురించిన 1967 ఫిలిండైరీ మా కార్యాలయం చేరింది. ఇందులో తెలుగు, హిందీ నటీనటుల చిరునామాలు న్నాయి. 62 పేజీలు గల ఈ పుస్తకం వెల 75 పైసలు. ప్రతులకు మూన్ లైట్ పబ్లికేషన్స్, భాష్యకార్ల వీధి, పెద్దబజారు, నెల్లూరుకి వ్రాయాలి.

జ్యోత్స్న

నిజామాబాద్ జిల్లా దోమకొండ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రథమ సంచిక. పాఠశాల విద్యార్థులచే వెలువడిన పుస్తకమే అయినా, ప్రజ్ఞకు మించిన ప్రతిభ ఇందులో కనబడుతుంది.

—సీకరాజు

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S.Sambhu Prasad.



రమాప్రభ (మేకప్)